www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం

26- 7 - 2024

సంపుటి : 20 సంచిక : 316

పేజీలు : 12 + 24

వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## సుప్రీం ఆదేశాలతో నీట్ తుది ఫలితాల వెల్లడి

- 61 నుంచి 17కు తగ్గిన టాప్ ర్యాంకర్ల సంఖ్య
- వెబ్‌సైట్‌లో ఫలితాలను విడుదలచేసిన ఎన్‌టిఏ



**న్యూఢిల్లీ:**నీట్ యూజీ 2024 పరీక్ష వివాదం వేళ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఫిజిక్స్ విభాగంలోని ఓ ప్రశ్నకు ఒకటే సమాధానం ఉంటుందని నిపుణుల కమిటీ తేల్చడంతో దాని ఆధారంగా ఫలితాలను సవరించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో పరీక్ష తుది ఫలితాలను ఎన్‌టీఏ గురువారం విడుదల చేసింది. ఇందులో 4.2లక్షల మంది అభ్యర్థులు 5 మార్కులను కోల్పోయారు. 2

# తెలంగాణ బడ్జెట్

## అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

### రూ. 2,91,159 కోట్లతో తెలంగాణ 2024-25 వార్షిక బడ్జెట్

- గత ప్రభుత్వ విధ్వంసం నుంచి విజయతీరాలకు
- ఆర్థిక లోటు నుంచి కోలుకునే దిశగా అడుగులు
- వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ కేటాయింపులు
- ఆర్థిక లోటు అంచనా రూ.49,255.41 కోట్లు
- ప్రాథమిక లోటు అంచనా రూ.31,525.63 కోట్లు
- రెవెన్యూ మిగులు అంచనా రూ.297.42 కోట్లు
- వ్యవసాయానికి రూ.72,659 కోట్లు
- ఉద్యానశాఖకు రూ.737కోట్లు
- పశుసంవర్ధశాఖకు రూ.1,980కోట్లు
- రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ. 723కోట్లు
- గృహజ్యోతికి రూ.2,418కోట్లు
- ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3836కోట్లు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.29,816 కోట్లు
- రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు రూ.1,525 కోట్లు
- స్త్రీ, శిశు సంక్షేమానికి రూ. 2,736 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.33,124కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,056కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.3,003కోట్లు
- బీసీ సంక్షేమం రూ.9,200 కోట్లు
- వైద్య, ఆరోగ్యం రూ. 11,468 కోట్లు
- ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు
- అడవులు, పర్యావరణం రూ.1,064 కోట్లు
- పరిశ్రమల శాఖకు రూ. 2,762 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- నీటిపారుదల రంగానికి రూ.22,301 కోట్లు
- విద్యకు రూ.21,292 కోట్లు
- హోంశాఖకు రూ.9,564కోట్లు
- రోడ్లు, భవనాల శాఖకు రూ.5,790 కోట్లు

### విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

- మరింత ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి
- పలు మార్గాల్లో మెట్రో విస్తరణకు నిధులు
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో మార్పు



విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చారిత్రాత్మక నగరం హైదరాబాద్‌ను మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను గురువారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.




**హైదరాబాద్, (నినాదర్):** అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగు పెట్టించేలా..వ్యవసాయాన్ని గాడిలో పెట్టించేలా...అనేక రంగాలను భ్రష్టు పట్టించి, అప్పులు చేసిన తెలంగాణను తలెత్తుకునేలా చేసేలా...కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి వార్షిక బడ్జెట్‌ను గురువారం అసెంబ్లీకి సమర్పించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాల్లో దివాళా తీయించిన క్రమంలో మళ్లీ పట్టాలకు ఎక్కించేలా ప్రభుత్వం పూనుకుందని చెబుతూ ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మండలిలో మంత్రి శ్రీదర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఎన్నికలు ముగిసి, కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరవాత.. కేటాయింపులు ఏవీ లేకపోయిన సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆరుగ్యారెంటీల అమలు, ఇచ్చిన హామీలు పూర్తి చేయడం, అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రకటిస్తూ..డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో పూర్తి స్థాయి పద్దును ➤ 2వ పేజిలో..

### కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్ట

# విధానం లేదు

- బడ్జెట్‌లో అన్నిరంగాలను విస్మరించారు
- వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై అస్పష్టత
- మీడియా పాయింట్ వద్ద కెసిఆర్ విమర్శలు
- ఓటమి తరవాత తొలిసారి అసెంబ్లీకి హాజరు



**హైదరాబాద్:** తెలంగాణ బడ్జెట్‌లో వ్యవసాయ, పారిశ్రామిక, ఐటీ పాలసీలపై నిర్దిష్టమైన విధానం లేదని భారాస అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన తొలిసారి అసెంబ్లీకి హాజరయ్యారు. కెసిఆర్ ఎప్పుడు వస్తారా అని ఎదురుచూస్తున్న వారి ఉత్కంఠకు తెరదించుతూ సమావేశాలకు వచ్చారు. బడ్జెట్ ప్రసంగం తరవాత అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. భారాస హయాంలో మేం రెండు పంటలకు రైతుబంధు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని ఎగ్గొడతామని చెబుతోంది. మేం రైతులకిచ్చిన డబ్బును దుర్వినియోగం చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఇది పూర్తిగా రైతు శత్రు ప్రభుత్వమని తెలుస్తోంది. ధాన్యం కొనుగోలు చేయలేదు. విద్యుత్, నీటి సరఫరా, గొర్రెల పంపిణీ లేదు. రైతు భరోసా గురించి ప్రస్తావనే లేదు. ➤ 2వ పేజిలో..

### బడ్జెట్‌పై కెసిఆర్ వ్యాఖ్యలపై

# కాంగ్రెస్ భగ్గు

- బిజెపి ఆదేశాలతో అసెంబ్లీకి వచ్చారని మండిపాటు
- కేంద్రబడ్జెట్‌పై స్పందించకుండా..ఇక్కడ విమర్శలా
- అసెంబ్లీలో చర్చకు ఎందుకు రాలేదని నిలదీసిన సీతక్క



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత, విపక్ష నేత కేసీఆర్ చేసిన కామెంట్స్‌కు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడిన మంత్రులు, ఎమ్మెల్యేలు.. కేసీఆర్ వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్‌పై స్పందించని కేసీఆర్.. రాష్ట్ర బ్జడెట్ మీద మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. తెలంగాణకు ద్రోహం చేసన కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేస్తే కేసీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడని కేసీఆర్.. రాష్ట్ర బడ్జెట్‌ను విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని సీతక్క అన్నారు. బీజేపీతో ఒప్పందంలో భాగంగానే అసెంబ్లీకి వచ్చిన మొదటి రోజే రాష్ట్ర ప్రభుత్వాన్ని కేసీఆర్ టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. ➤ 2వ పేజిలో..






# గిరిజన గుండెగా శీత్లాపండుగ

### బామ్లానాయక్ తండాలో ఘనంగా నిర్వహణ - హాజరయిన నినాదం సిఇఓ మోహన్



**పెద్దపల్లి రూరల్, జూలై 25(నినాదం):** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండాలో గురువారం గిరిజనుల శీత్లాపండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామ తాజా మాజీ సర్పంచి రాజూనాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నవరాత్రోత్సవానికి నినాదం దినపత్రిక సిఇఓ మోహన్ పూసాల ముఖ్యాతిథిగా హాజరై వేడుకలో భాగస్వాములయ్యారు. అనంతరం అతిథులు మోహన్, బసంత్ నగర్ ఎస్సై స్వామిలకు సర్పంచి రాజూనాయక్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వరి నారుగల బొకేను అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం, బామ్లానాయక్, రాజూ నాయక్ మొదలగు రెండు గ్రామాల ప్రజలు వారి బంధుమిత్రులతో ➤ 2వ పేజిలో..



# తెలంగాణ బడ్జెట్ : అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి

ప్రవేశపెట్టారు. రూ.2,91,159కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొస్తున్నట్లు మంత్రి తెలిపారు. దీనిలో మూలధన వ్యయం రూ.33,487 కోట్లుగా చెప్పారు. పన్ను ఆదాయం 1,38,181.26 కోట్లు, పన్నేతర ఆదాయం రూ.35,208.44 కోట్లు, కేంద్ర పన్నుల్లో వాటా 26,216.28 కోట్లు, కేంద్రం గ్రాంట్లు 21,636.15 కోట్లుగా పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.57,112 కోట్ల అప్పులు తీసుకోవాలని ప్రతిపాదించారు. నిజాం షుగర్స్‌ను తిరిగి ప్రారంభిస్తామని భట్టి విక్ర మార్క తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ బడ్జెట్‌లో వ్యవ సాయ రంగానికే సింహభాగం ప్రకటించారు. రూ.72,659 కోట్లు కేటాయించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇది రైతుల తలరాతలు మార్చే చరిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశ చరిత్ర లో వ్యవసాయరంగానికి ఇది ఒక మైలురాయి అని తన ప్రసం గంలో పేర్కొన్నారు. రైతు భరోసా సహా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతామని, బడ్జెట్‌అంటే.. కేవలం అంకెల సమాహారం కాదు. విలువలు, ఆశల వ్యక్తీకరణ కూడా అంటూ ప్రకటించారు. జిల్లాల మధ్య ఆదాయ అంతరాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. అసమానతలు లేని సమసమాజ స్థాపన దిశగా అడుగులు వేస్తు న్నాం. ఈ ఏడాదిలోనే రైతు కూలీలకు రూ.12వేలు అందించే బృహత్తర కార్యక్రమం చేపడతాం అని అన్నారు. పీఎం ఫసల్ బీమా యోజనలో చేరాలని నిర్ణయించాం. రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కల్పిస్తాం. వరి రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించాం. ఆయిల్‌పామ్ రైతులకు అవసరమైన సాయం అందిస్తాం. 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో ఆ పంట సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 77,857 ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరగ్గా.. 23,131 ఎకరాలకు అనుమతులిచ్చాం' అని భట్టి విక్రమార్క చెప్పారు.

### విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

హైదరాబాద్ నగర అభివృద్ధికి భారీగా రూ.10వేల కోట్లు కేటాయిం చారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టు రూ.1,525 కోట్లు, పాతబస్తీ మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు, మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,385 కోట్లు, హైడ్రా సంస్థకు రూ.200 కోట్లు కేటా యించారు. హైదరాబాద్‌లో ఉద్యోగ, ఉపాధి పొందుతున్నవారికి కార్యాలయాలకు దగ్గరగా, శాటిలైట్ టౌన్‌షిప్ నిర్మాణాన్ని నగరం చుట్టూ ప్రోత్సహిస్తాం. ఈ టౌన్‌షిప్ లలో సరసమైన ధరల్లో పేద, మధ్యతరగతి వారికి అనుకూలమైన నివాసగృహాల నిర్మాణాలను అందించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం మూడు ట్రాఫిక్ కారిడార్లలో మెట్రో సౌకర్యం ఉంది. వివిధ వర్గాల అవసరాలను తీర్చడంతో పాటు నగరంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ప్రభుత్వం 78.4 కి.మీ. పొడవున్న 5 అదనపు కారిడార్లను రూ.24,042 కోట్లతో అభివృద్ధి పరుస్తుంది. ఇందులోభాగంగా మెట్రో రైలును పాతనగరానికి పొడిగించి దానిని శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామన్నారు. ప్రస్తు తమున్న కారిడార్లను నాగోలు నుంచి ఎల్.బి.నగర్ వరకు విస్తరి స్తాం. నాగోలు, ఎల్.బి నగర్, చంద్రాయణగుట్ట స్టేషన్లను ఇంటర్ ఛేంజ్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తాం. మియాపూర్ నుంచి పటాన్ చెరువుకు, ఎల్.బి.నగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు సౌకర్యాన్ని పొడిగించాలని కూడా ప్రణాళిక సిద్ధం చేశాం. హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు గల ప్రాంతాలను కోర్ అర్బన్ రీజియన్‌గా గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళి కలు రూపొందిస్తాం. ఔటర్ రింగు రోడ్డును నగర సరిహద్దుగా పరిగణిస్తాం. ఓఆర్ఆర్ పరిధిలో విపత్తుల నిర్వహణకు ఒక ఏకీకృత సంస్థ ఏర్పాటు. జీహెచ్ఎంసీ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయి. పట్టణ విపత్తులను నివారించడానికి, వాటిని ఎదుర్కొనడానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రీయ సంస్థలతో సమన్వయం. ఈ వ్యవహారాలను పర్యవేక్షించే బాధ్యత హైదరాబాద్ విపత్తు నివారణ, ఆస్తుల పరి రక్షణ సంస్థ చేస్తుంది. ఈ సంస్థలో ఆస్తుల పరిరక్షణకు, విపత్తుల నిర్వహణకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీ. పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం. నదీ తీర ప్రాం తంలో కొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు, పాత హెరిటేజ్ ప్రాంతాలకు కొత్త సొబగులు అద్దుతామని అన్నారు. మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టులో రిక్రియేషన్ జోన్‌లు, పాదచారుల జోన్‌లు, పీపుల్స్ ప్లాజాలు, చిల్డ్రన్స్ థీమ్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్‌ల అభివృద్ధి. లండన్ నగరంలో ఉన్న థేమ్స్ నదీ పరివాహక అభివృద్ధి తరహాలో మూవీ అభివృద్ధి. హైదరాబాద్ నగరాభివృద్ధి, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూ.1,500 కోట్లు ప్రతిపాదన చేశారు. హైదరాబాద్ నగర ప్రాధాన్యం దృష్ట్యా నగరాభివృద్ధికి మరింత పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. సేవలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించేందుకు హెచ్ఎండిఏ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు కేటాయించారు. మౌలిక వసతుల కల్పనకు రూ.500 కోట్లు. మెట్రో వాటర్ వర్క్స్‌కి రూ.3,385 కోట్లు ప్రతిపాదన. హైడ్రాకి రూ.200 కోట్లు, ఎయిర్‌పోర్టు వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డు కోసం రూ.200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకి రూ.500 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకి రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ కోసం రూ.50 కోట్లు కేటాయించారు. రీజనల్ రింగ్ రోడ్‌తో అభివృద్ధి మరింత వేగవంతం. ఉత్తర ప్రాంతంలోని 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి- తూప్రాన్ - గజ్వేల్ - చౌటుప్పల్ రోడ్డును, దక్షిణ ప్రాంతంలోని 189 కి.మీ.ల పొడవున్న చౌటుప్పల్ -షాద్ నగర్-సంగారెడ్డి రోడ్డును, జాతీయరహదారులుగా ప్రకటించడానికి వీలుగా అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదన. రీజనల్ రింగు రోడ్డు హైదరాబాద్ నగర ఉత్తర-దక్షిణ ప్రాంతాలనూ, తూర్పు-పశ్చిమ ప్రాంతాలనూ కలుపుతూ జాతీయరహదారి నెట్‌వర్క్‌తో అనుసంధానం చేస్తామని అన్నారు. ఎక్స్‌ప్రెస్‌వే ప్రమాణాలను దృష్టిలోఉంచుకొని దీని నిర్మాణానికి తగినంత భూమిని సేకరించే ప్రయత్నం. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా తొలుత నాలుగు లేన్లతో నిర్మించి దానిని ఎనిమిది లేన్ల సామర్థ్యానికి విస్తరణ. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆర్.ఆర్.ఆర్ ఉత్తర ప్రాంత అభివృద్ధికి రూ.13,522 కోట్లు. దక్షిణ ప్రాంతాభివృద్ధికి రూ.12,980 కోట్లు ఖర్చు. దీనికోసం బడ్జెట్‌లో ప్రస్తుతం రూ.1525 కోట్ల ప్రతిపాదన చేశారు.

## గిరిజన గుండెగా శీత్లాపండుగ



కలిసి సాంప్రదాయక నృత్యప్రదర్శణల్ని ఆవిష్కరించారు. కాగా ఇరుగ్రా మాల ప్రజలతో ప్రాంగణం అత్యంత కోలాహళంగా మారింది. గిరిజ నులు వారి ఆనవాయితీ ప్రకారం ప్రతీ ఏడూ వర్షాకాలంలో ఈ పండు గను జరుపుకుంటారు. ఈ పొలాల పండగలో భాగంగా ముందుగా వరి విత్తనాలను తొట్లలో అలుకుతారు.ఆపై అవివాహిత యువతులు ఎంతో నిష్టతో రోజుకు మూడుసార్లు తొమ్మిదిరోజుల పాటు సదరు కుండీల్లో నీరుపోస్తారు. ఆపై మొలకెత్తిన ఆ నారు కుండీలతో చిన్నా, పెద్దా, ఇంటి ల్లిపాది మూకుమ్మడిగా శీత్లా పండుగ జరుపుకుంటారు. వేడుకలో పాత్రి కేయులు రాంబాబు, రవికుమార్, మధూకర్, కరుణాకర్ తదితర తండా వాసులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌పై కెసిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ భగ్గు

బీజేపీ మెప్పు కోసమే కేసీఆర్ విమర్శలు చేస్తున్నార న్నా రు. 6 నెలల తరువాత అసెంబ్లీ సమావేశాలకు రావ డమే ఇందుకు నిదర్శనం అన్నారు. అదికూడా బిజెపి ఆదేశిస్తేనే అసెంబ్లీకి వచ్చారని అన్నారు. 'ఎన్నడూ లేని విధంగా ఈ రోజు కేసీఆర్ మీడియా పాయింట్‌కి వచ్చా రని అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. తొందర్లోనే కోర్టు బోన్‌లోకి వస్తారు. కేసీఆర్ ఊహల్లో బతికారు. ఇంకా నేనే రాజు అనుకుంటున్నారు. మీరు పెట్టిన బడ్జెట్ ఎవరికి ఉపయోగ పడలేదు. నీళ్ళ, నిధు లు, నియామకాల కోసమే తెలంగాణ తెచ్చు కుంది. కానీ గత ప్రభుత్వం నీళ్ళు ఇవ్వలేదు.. నిధులూ ఇవ్వలేదు.. ఇంక నియామకాల ఊసే అస్సలు లేదు. అప్పులు చేసి తెలంగాణ ప్రజల జీవితాలపై వేశారు.' అని ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఫైర్ అయ్యారు. వాస్తవానికి బ్జడెట్ దగ్గర ఉం దని నారాయణఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి అన్నా రు. అందుకే ప్రతిపక్షానికి మింగుడు పడటం లేదు. కాళే శ్వరం ప్రాజెక్టు గంగలో కలిపారు. లక్ష రూపాయల రుణ మాఫీ ఇప్పటికే చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కింది. ఇప్పటికి పెండింగ్ బిల్లులు రావడం లేదని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి అంకెల రూపంలో బడ్జెట్ పెట్టకుం డా.. అన్ని శాఖలకు కేటాయిం పులు చేపట్టారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ అన్నారు. వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టడం జరి గింది. ఒక్కో రంగానికి ఎన్ని డబ్బులు కేటాయిస్తున్నం అనేది విపులంగా వివరించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు జరగాలని కేటాయింపులు చేయడం జరిగింది. గత బడ్జెట్ లో కన్నా వైద్య విద్య కోసం ఎక్కువ కేటా యింపులు చేశారు. రూ. 9 వేల కోట్లు పైచిలుకు బడ్జెట్ పెట్టి.. వైద్య విద్యకు పూర్వ వైభ వం తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తుంది. బడ్జెట్‌ను తులనాడే విధంగా కేసీఆర్ మాట్లాడారు. గత బడ్జెట్ పేప ర్లకు పరిమితం అయ్యింది. కేసీఆర్ ఇంకా ఊహల్లో ఉం డకుండా.. బడ్జెట్ ను ఆహ్వానించాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు అన్నారు. జాబ్ క్యాలెం డర్ కూడా పెట్టడం జరి గింది. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు తగల వేశారు. కానీ, ఇప్పుడు అన్ని రంగాలకు, సంక్షేమానికి బడ్జెట్లో నిధులు పెట్టారని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్ట విధానం లేదు



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, వృత్తి కార్మికులను వంచించింది. రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలపై నీళ్లు చల్లింది. ఇది పేదల, రైతు బడ్జెట్ కాదని అన్నారు. ప్రభుత్వానికి ఒక విదానమంటూ లేదన్నారు. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదన్నారు. రైతు భరోసాలో అనేక ఆంక్షలు పెడుతున్నట్టు చెప్పారు. ప్రజల గొంతు కోసింది ఈ ప్రభుత్వం. దళితబంధు పథకం ప్రస్తావనే లేదు. దళితులంటే ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇదేనా? గొర్రెల పెంపకం పథకానికి తూట్లు పొడిచారు. ఒత్తి పలకడం తప్ప భట్టి కొత్తగా చెప్పిందేమీ లేదు. రైతులను పొగిడినట్టే పొగిడి నిండా ముంచారు. బడ్జెట్ ఒట్టి డొల్ల. అన్ని వర్గాలను మోసం చేసింది. కథ చెప్పారు తప్ప.. బడ్జెట్ పెట్టినట్టు అనిపించలేదు. పేదల కోసం ఒక్క పాలసీ అయినా ప్రకటించారా? బడ్జెట్‌లో ఒక పద్దు.. పద్ధతి లేదు. బడ్జెట్‌పై ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం అన్నారు. యాదవులు, మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇచ్చాం. ఈ ప్రభుత్వానికి పాలసీ లేదని అర్థమైంది. ఐటీ, పారిశ్రామిక పాలసీ ఏది? ఏ ఒక్క కొత్త సంక్షేమ పథకం ప్రకటించలేదు' అని కేసీఆర్ విమర్శించారు. ఈ బడ్జెట్‌ప్రజల ఆశలపై నీళ్లు చల్లింద న్నారు.. రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారని విమర్శిం చారు. తాము ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. మత్స్యకారులకు భరోసా లేదని గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా మూసివేసినట్లు కనిపిస్తోందని అన్నారు. దళిత బంధు ప్రస్తావన లేదని తెలిపారు. ఒక్క కొత్త పథకం ప్రవేశపెట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో వ్యవసాయ, పరిశ్రమల సంగతి ఏంటని ప్రశ్నించారు. రైతుల ను వృత్తికార్మికులను ప్రభుత్వం వంచించిందని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. ఆయారంగాల అభివృద్ధికి ఏం చర్యలు తీసుకుంటు న్నారో విధివిధానాలు లేవన్నారు. ఉన్న పథకాలను మూసివేస్తున్నట్లు కనిపిస్తుందన్నారు. ఓడిన తర్వాత.. ప్రతిపక్ష నేత హోదాలో బ్జడెట్ సమావేశానికి హాజరైన కేసీఆర్.. మీడియా కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడి.. తాను చెప్పాలనుకున్నది చెప్పి వెళ్లిపోయారు.

## గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

### డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు - హోంశాఖకు బడ్జెట్ లో రూ.9,564 కోట్లు కేటాయింపు

హైదరాబాద్: రాజధాని హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పేట్రేగిపోతున్న గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇటీవల సినీ పరిశ్రమకు కూడా కీలక సూచనలు సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా బడ్జెట్ లోనూ దీన్ని ప్రధానంగా ప్రస్తావించారు. యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల కట్టడి, శాంతి భద్రతల కోసం హోం శాఖకు బడ్జెట్ లో రూ.9,564 కోట్లు కేటాయించింది. మాదక ద్రవ్యాల వినియోగం చాలా ప్రమాదకరం. యువత దీని బారినపడితే దేశ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను ఈ మహమ్మారి బారి నుంచి కాపాడేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నాం. డ్రగ్స్ రవాణా, వినియోగం చేస్తూ పట్టుబడితే వారిని ఉపేక్షించొద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. తెలంగాణ మాదకద్రవ్య నిరోధక సంస్థకు తగిన సౌకర్యాలు కల్పించి దాన్ని బలోపేతం చేశాం. విద్యాసంస్థల్లో వీటి కట్టడికి యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి.. 4,137 మంది విద్యార్థులను యాంటీ డ్రగ్ సోల్జర్స్‌గా నియమించాం. మాదక ద్రవ్యాల వల్ల జరిగే హానిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖుల సహకారం తీసుకుంటున్నాం. వీటికి సంబంధించిన కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నాం అని ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. మరోవైపు నానాటికీ పెరుగుతున్న సైబర్ నేరాలపైనా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ విషయాన్ని కూడా మంత్రి భట్టి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో అవసరం. అభద్రతా వాతావరణంలో పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపించవు. ఈ మధ్య వైట్ కాలర్, సైబర్ నేరాలు పోలీసు వ్యవస్థకు సవాల్‌గా మారుతున్నాయి. ఇలాంటి నేరాలను



అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ విభాగానికి అవసరమైన వాహనాలు అందించాం. ఆధునిక నేర పరిశోధనలో పోలీసులకు శిక్షణ ఇస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో సైబర్ క్రైమ్ ఫిర్యాదులను నమోదు చేసే అవకాశం కల్పించాం. ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు చేసేలా వెబ్‌సైట్, టోల్‌ఫ్రీ నంబరుపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. కేంద్రం తీసుకొచ్చిన కొత్త నేర చట్టాలపై పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించేలా శిక్షణా తరగతులు నిర్వహించాం అని మంత్రి భట్టి వివరించారు.

## విభజన హామీలు నెరవేర్చండి

### ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి లేఖ

**న్యూఢిల్లీ:** విభజన హామీలను నెరవేర్చాలని ప్రధాని మోదీకి తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు గురువారం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగింది. విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం.. ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, తెలంగాణలోని మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా, ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదాపై బడ్జెట్ లో ప్రస్తావనే లేదన్నారు. తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాలో తొమ్మిది జిల్లాల్లో వెనకబడని ప్రాంతాలు చాలా ఉన్నాయి.. వాటి అభివృద్ధికి నిధుల విషయంలో తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఈ లేఖలో తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ కు నిధులు కేటాయించారు. అదే తెలంగాణకు తీరని అన్యాయం చేశారని కాంగ్రెస్ ఎంపీలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు నిధులు ఇవ్వడంలో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. కానీ తెలంగాణకు నిధులు ఇవ్వకపోవడం చాలా అన్యాయం అన్నారు.

తెలంగాణలో ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని, విభజన హామీలను నెరవేర్చాలని బడ్జెట్ కు ముందు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చాలా సార్లు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిశారు. అయినప్పటికీ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నిధులను కూడా కేటాయించలేదని కాంగ్రెస్ ఎంపీలు లేఖలో తెలిపారు. ప్రధాని మోదీ స్పందించి విభజన హామీలను నెరవేర్చాలని.. తెలంగాణకు నిధులు కేటాయించాలని లేఖలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు తెలిపారు.

## సుప్రీం ఆదేశాలతో నీట్ తుది ఫలితాల వెల్లడి

దీంతో టాప్ ర్యాంక్ సాధించిన వారి సంఖ్య కూడా 61 నుంచి 17కు తగ్గిం ది. సవరించిన ఫలితాలను విద్యా ర్థులు ఎన్‌టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫిజిక్స్ విభాగంలోని అటామిక్ థియరీకి సంబంధించిన 29వ ప్రశ్నకు రెండు సమాధానాలు ఉన్నాయని, వాటిలో దేన్ని ఎంపిక చేసినా... మార్కులి చ్చారని ఆరోపిస్తూ ఓ అభ్యర్థి సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం.. ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక అందిం చాలని ఐఐటీ-దిల్లీని ఆదేశించింది. ఈ క్రమంలోనే సంబంధిత ప్రశ్నకు ఒక సమాధానమే ఉందని, రెండు లేవని... ఆప్షన్ 4 ఒక్కటే సమాధానమని నిపుణు ల కమిటీ కోర్టుకు విన్నవించింది. దాం తో ఆప్షన్ 4ను ఎంచుకున్న అభ్యర్థులకే మార్కులు ఇవ్వాలంటూ ధర్మాసనం పరీక్ష నిర్వాహకులను ఆదేశించింది. ఫలితంగా మరోసారి రివైజ్డ్ ర్యాంకులను విడుదల చేయడం అనివార్యంగా మా రింది. తాజాగా ఎన్‌టీఏ తుది ఫలితా లను వెల్లడించగా.. సుమారు 4.2లక్షల మంది అభ్య ర్థులు 5 మార్కులు కోల్పో యారు. దీంతో మెరిట్ లిస్ట్ మారింది. అంతేకాదు.. 720కి 720 స్కోరు సాధించిన 61 మందిలో ఈ ప్రశ్నకు మార్కులు పొందిన వారు 44 మంది ఉన్నారు.వారి స్కోరు కూడా మారడంతో టాప్ ర్యాంకర్ల జాబితా 17కు తగ్గింది.

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.

బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616.1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగెదము. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేదీ/ డిమాండ్ నోటీసు తేదీ | తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1) రమేష్ ట్రాన్స్‌ఫోర్ట్, రమేష్ ట్రాన్స్‌ఫోర్ట్, ఇం.నెం. 8-3-250/బి/ఎ, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500045, తెలంగాణ, 2) కాముని‌కంతాల రమేష్ యాదవ్, ఇం.నెం. 8-3-250/బి/ఎ, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045, తెలంగాణ, 3) కాముని‌కంతాల సువర్ణ, ఇం.నెం. 8-3-250/బి/ఎ, యూసూఫ్‌గూడ, హైదరాబాద్-500045, తెలంగాణ, | రుణ ఖాతా నెం. 3846103 | ఎన్‌పిఎ తేదీ: 03.07.2024 డిమాండ్ నోటీసు తేదీ: 13.07.2024 | తేదీ: 10.07.2024 నాటికి రూ. 21,30,824.71 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1:** హైదరాబాద్-500045, యూసుఫ్‌గూడ వద్ద 187.54 చ॥గ॥లు లేదా 157.53 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఇం.నెం. 8-3-250/బి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** వీర రాజేందర్ ఆస్తి, **దక్షిణం:** షేక్ మదార్ యొక్క గృహము, **తూర్పు:** స్వామి కలాల్ ఆస్తి, పడమర: లేన్.

తేది: 26.07.2024, ప్రదేశం: హైదరాబాద్. సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.

బ్రాంచ్: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నం. 1-8-616.1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించింది మరియు రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసు పంపగా రుణగ్రహీత/లకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన రావల్సిన రుణబకాయి మొత్తమును మరియు లెక్కించిన వడ్డీతో తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో బకాయిలు మరియు వడ్డీ & వ్యయాలతో విడిపించుకొనుటకు దిగువ తెలిపిన సెక్యూరిటీని అమలు చేయటం ద్వారా చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద హక్కును వినియోగించుకొనుట ద్వారా కంపెనీ మీ పై ముందుకుసాగును. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు ఈ నోటీసు అందజేయడమైనదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

| క్ర. సం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేదీ & డిమాండ్ నోటీసు తేదీ | తేదీ నాటికి రావల్సిన బకాయి మొత్తం రూ.లలో |
|---|---|---|---|---|
| 1 | 1) భాగ్య లక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్, భాగ్యలక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్, 18-2-464 & 465, ఫలక్‌నుమా, జంగమ్మెట్, హైదరాబాద్- 500053, తెలంగాణ మరియు ఇం.నెం. 18-2-464 & 465, 150 చ.గ.లు, జంగమ్మెట్, ఫలక్‌నుమా, హైదరాబాద్-500053. 2) కావేటి బాల ప్రసాద్, ఇం.నెం. 18-2-248, జంగమ్మెట్, ఫలక్‌నుమా, ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర, హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్- 500053, 3) భాగ్య లక్ష్మీ కావటి, భాగ్యలక్ష్మీ ఫ్యాన్సీ స్టోర్, 18-2-464 & 465, ఫలక్‌నుమా, జంగమ్మెట్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్- 500053. | రుణ ఖాతా నెం. 23973872 & 36482020 | ఎన్‌పిఎ తేదీ: 03.07.2024 డిమాండ్ నోటీసు తేదీ: 13.07.2024 | తేదీ: 10.07.2024 నాటికి రూ. 83,98,021.55 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు తదుపరి వడ్డీ అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా |

**సెక్యూరిటీల షెడ్యూల్-1:** తెలంగాణ, హైదరాబాద్, ఫలక్‌నుమా, జంగమ్మెట్ వద్ద ఉన్న 125.04 చ.మీ.లకు సమానమైన లేదా 150.00 చ.గ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 18-2-464 మరియు 465 (పిటిఐఎన్ నెం. 1041818999) గల గృహం యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** అరియా సమాజ్ మందిర్, **తూర్పు:** సిసి రోడ్డు, **పడమర:** పొరుగువారి గృహము.

తేది: 26.07.2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-380009.

బ్రాంచ్ చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616.1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు

మీరు, దిగువ తెలిపిన రుణగ్రహీత/తనఖాదారు అయిన మీకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మీ పై కంపెనీ చట్టపరమైన చర్యలను ప్రారంభించినదని తెలియజేస్తూ సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మీకు నోటీసును రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపగా రుణగ్రహీతలైన మీకు అందజేయబడకుండా తిరిగివచ్చినవి. అందువలన మీరు నోటీసును తీసుకుని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా సదరు ఖాతా పై తెలిపిన చెల్లించవలసిన రుణ బకాయి మొత్తమును వర్తించు వడ్డీతో సహా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనచో కంపెనీకి రావలసిన వడ్డీ మరియు ఖర్చులతో సహా బకాయి మొత్తం రాబట్టుకొనుటకు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద తమకు గల పూర్తి హక్కులు వినియోగించుకొని క్రింద తెలిపిన సెక్యూరిటీలపై తగు విధముగా వ్యవహరించుటకు మీ పై ముందుకుసాగును. కంపెనీకి లభించు ఏదేని ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మీకు నోటీసు అందజేయడమైనదని ప్రత్యేకంగా తెలియజేయాలసిన అవసరం లేదు.

| క్ర. సం | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు పేరు | రుణ ఖాతా నెం. | ఎన్‌పిఎ తేదీ/ డిమాండ్ నోటీసు తేదీ | తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 1) సుధాకర్ టిఫిన్ సెంటర్, ఇం.నెం. 11-20-638/2-1, కాశిబుగ్గ, వరంగల్, హన్మకొండ-506001, తెలంగాణ మరియు ఇం.నెం. 46-6-594, ఎనుమాముల మార్కెట్, వరంగల్-506002, తెలంగాణ, 2) రాగుల రఘుకుమార్, ఇం.నెం. 11-20-638/2-1, కాశిబుగ్గ, వరంగల్, హన్మకొండ, తెలంగాణ-506001, 3) రాగుల రమ, ఇం.నెం. 11-20-638/2-1, కాశిబుగ్గ, వరంగల్, హన్మకొండ, తెలంగాణ-506001. | రుణ ఖాతా నెం. 9527991 & 15846629 | ఎన్‌పిఎ తేదీ: 03.07.2024 డిమాండ్ నోటీసు తేదీ: 13.07.2024 | తేదీ: 10.07.2024 నాటికి రూ. 30,54,401.1 మరియు ఒప్పంద రేటు ప్రకారం రుణం తీరే వరకు భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయం మరియు చార్జీలు మొ॥గు॥. |

**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-1:** 2010-11 సంవత్సరానికి జమబందీ ప్రకారం 187/310, 311, 208/353 నుండి 357, 188/312 నుండి 313. **సరిహద్దులు: ఉత్తరం:** చంద్రమౌళి యొక్క ఇం.నెం. 11-20-638/1 & ఇతరులు, **దక్షిణం:** ఆర్ రాజమౌళికి విక్రయించిన విక్రయదారు యొక్క ఖాళీ స్థలములో ఉన్న మిగిలిన ఇంటి భాగము, **తూర్పు:** 80.00 రోడ్డు, **పడమర:** ఎం. ప్రకాష్ ఖాళీ ప్రదేశం మరియు గృహము.
**సెక్యూరిటీల యొక్క షెడ్యూల్-2:** వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, మొగిలిచెర్ల రోడ్డు, కాశిబుగ్గ వద్ద 113.00 చ॥గ॥లు లేదా 94.47 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్‌లో నిర్మించబడిన ఆర్‌సిసి నివాస గృహం ఇం.నెం. 11-20-638/2-1 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** చంద్రమౌళి యొక్క ఇం.నెం. 11-20-638/1 & ఇతరులు, **దక్షిణం:** ఆర్ రాజమౌళికి విక్రయించిన విక్రయదారు యొక్క ఖాళీ స్థలములో ఉన్న మిగిలిన ఇంటి భాగము, **తూర్పు:** 80.00 రోడ్డు, **పడమర:** ఎం. ప్రకాష్ ఖాళీ ప్రదేశం మరియు గృహము.

తేది: 26.07.2024, ప్రదేశం: వరంగల్, సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్

**PUBLIC NOTICE**

It is hereby informed to the General Public that my client **Smt.Anusha Pacha,** D/o.Dr.Malyadri Pacha, R/o.Plot No.102, # 45-266/1, Raja Nagar, Moulali, Hyderabad-040, has purchased a Flat No.402, GKS REIDENCY, Plot No.6,Upparguda, Malkajgiri along with Parking Area in Flat No.402 bounded by duct area on North side and Parking No.503 on south side at Ground floor through Regd.Sale Deed Doct.no. 663/2022 from its owner G.Krishna Reddy, S/o.G.Narasimha, if any person/s purchase the Parking area of above said flat then it will be on their own risk and my client will not be held responsible.

**Ln.Dr. A.V.SWAMY**
**Advocate**
H.No.10-1-645, West Marredpally,
Secunderabad-500 026
Cell: 9391177765

**PUBLIC NOTICE**

It is hereby informed to the General Public that my clients **1) Sri B.Venugopal,** S/o.Late Raghunatham, R/o.H.No.7-91, Opp: Main Post Office, Patancheru Town and Mandal, Medak District, Telangana and **(2)** Sri B.Arjun, S/o.Late B.Raghunatham, R/o.H.No.9-150, NH-9, Near Bus Stand, Patancheru town and Mandal, Medak District, A.P., and **(3)** Sri B.Prabhakar, S/o.Late Raghunatham, R/o.H.no.7-91, Opp: Main Post Office, Patancheru Town and Mandal, Medak District, Telangana state., have executed a Notarised GENERAL POWER OF ATTORNEY dt; 12-04-2013 in favour of **K.SHANKER SEN REDDY** S/o.K.Sadasivareddy, R/o.H.No.1-190, Indira Gandhi Veedhi Road, near GHMC Circle-13 Office, Patancheru Town an Mandal, Medak District, A.P., to follow the legal proceedings. But **K.SHANKER SEN REDDY** failed to comply the conditions of GPA, hence the Notarised **GENERAL POWER OF ATTORNEY dt; 12-04-2013** stands cancelled.

**Ln.Dr. A.V.SWAMY**
**Advocate**
H.No.10-1-645, West Marredpally,
Secunderabad-500 026
Cell: 9391177765

**దివ్యశక్తి లిమిటెడ్**
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
దివ్యశక్తి కాంప్లెక్స్,
ఫ్లాట్ నెం.లు 301-304, 3వ అంతస్తు,
7-1-58, అమీర్‌పేట్,
హైదరాబాద్-500 016. ఇండియా
CIN No: L99999TG1991PLC012764

**నోటీసు**

"సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (LODR), రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం, కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం **05.08.2024న ఉదయం 10.30 గం॥లకు** హైదరాబాద్‌లో వీడియో కాన్ఫరెన్స్ (VC)/ఇతర ఆడియో విజువల్స్ (OVAM) ద్వారా నిర్వహించబడుతుందని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ సమావేశం **2024 జూన్, 30తో** ముగిసిన త్రైమాసికపు ఆడిట్ కాని **ఆర్థిక ఫలితాలను** ఆమోదం పొందుటకు మరియు రికార్డులోకి తీసుకోవడం కోసం జరుగుతుంది.

**దివ్యశక్తి లిమిటెడ్ తరపున**
ఎన్. హరి హర ప్రసాద్
మేనేజింగ్ డైరెక్టర్
DIN 00354715

ప్రదేశము: హైదరాబాద్
తేది: 25.07.2024

# ఉప్పొంగిన వాగులు స్తంభించిన రవాణా..





## జలదిగ్బంధంలో గ్రామాలు

**సిర్పూర్, జూలై 25(నినాదం న్యూస్):** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాల్లో వాగులు వంకలు పొంగిపొరుతున్నాయి. రాకపోకలు స్తంభించడంతో పాటు గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. చింతల మానేపల్లి మండలం దిందా వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆ గ్రామానికి చుట్టుపక్క గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. చింతల మానేపల్లి మండలంలోని బాబాసాగర్ నాయకపు గూడా సమీపంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆ గ్రామానికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు నిలిచిపోయాయి. అదేవిధంగా రుద్రపూర్ పాఠశాల ఆవరణలో వర్షపు నీరు చేరి చెరువును తలపిస్తుంది. ప్రభుత్వాలు మారుతున్న గత కొన్ని ఏళ్లుగా ఈ గ్రామాల్లో పరిస్థితి ఇప్పటికీ అధ్వానంగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ గ్రామాల వాగుల మీద వంతెనలు నిర్మిస్తే వర్షాకాలం వాగుల మీద రవాణా సులభం అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**ఉప్పొంగిన ప్రాణహిత**

తెలంగాణ మహారాష్ట్ర లకు మధ్య సరిహద్దుగా ప్రవహిస్తున్న ప్రాణహిత నది తుమ్మిడి హేటి వద్ద పొంగి ప్రవహిస్తుంది. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్రలోని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో నదిలో వరద ఉధృతి పెరిగింది. దీంతో సిర్పూర్ మధ్యల వాగు మేట వేయడంతో నది పరివాహక ప్రాంతంలోని పంట చేనులు నీట మునిగాయి. పారిగావ్, టోంకిని గ్రామాల పంట చేన్లు నీటిలో మునిగాయి. అదేవిధంగా నది పరివాహ ప్రాంతంలో గల వీరవెల్లి, సాండ్గాం, వీర్ధండి, తాటి పెల్లి గుండయి పేట, తుమ్మిడి హేటి, రనవెల్లి గ్రామాల పత్తి, కంది పంట చేనులు నీటిలో మునిగాయి. రోజురోజుకు వరద ఉధృతి పెరుగుతుండడంతో సరిహద్దు గ్రామాలలో పోలీసులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు ఎస్ఐ మధుకర్ తెలిపారు.

# ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

**ఒక లక్ష 20వేలు విరాళం అందించిన బండి సంజయ్...**



**జమ్మికుంట జులై 25(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం లో గల శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయానికి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు ,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజీవ్ కుమార్ ఒక లక్ష 20 వేలు విరాళంగా అందజేశారు. మోతుక్కులాగూడెం లోని శ్రీ భక్త ఆంజనేయ దేవాలయానికి గ్రానైట్ కు చీరాల అందజేసినట్లు వారు తెలిపారు. మంత్రి తో మాట్లాడి విరాళం ఇవ్వడానికి సహకరించిన పొనగంటి రవికుమార్ కీ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, ఆకుల కిషన్, రావుల మహిపాల్,పొనగంటి రమేష్ ,పొనగంటి సంపత్, కడెం సురేష్,పొనగంటి తిరుపతి, పొనగంటి సతీష్, కాసర్ల సురేష్, సంద మహేందర్,శెట్టి ఉదయ భాస్కర్, ఆకుల పోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I SAIREDDY RAVINDAR REDDY S/O SAIREDDY SHIVA REDDY R/O Plat No. 11 & 12, Green Valley, Pastapur, Zahirabad, Sangareddy, Telangana – 502318, have changed the name of my minor daughter SAIREDDY HARSHITHA REDDY aged 15 years and she shall hereafter be known as SAIREDDY NITHYAREDDY.

## ప్రభుత్వ భూములు కాపాడాలని

# కమిషనర్‌కు వినతిపత్రం



**కోరుట్ల, జులై 25 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు పట్టణము లోని ప్రభుత్వ భూములని కోరుతు బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వాగ్దానం చేసిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేసి, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. పట్టణంలోని దేవదాయ, ప్రభుత్వ భూములను, మున్సిపల్ కి సంబంధించిన 10% భూములను, అలాగే కుమ్మరి కుంట, లక్ష్మణ్ కుంట, చిలుక చెరువు, తాళ్ళ చెరువు కబ్జాలకు గుర్తించి కబ్జ అయినా వాటిని గుర్తించి రికవరీ చేయాలని, మిగిలిన ఉన్న స్థలంలో బోర్డులు ఏర్పాటు చేసి కబ్జాలకు గురికాకుండా వాటి హద్దులు నిర్మించి వాటిని కాపాడాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నేర్వేర్చని పక్షంలో కోరుట్ల ఆర్డిఓ, తాహసిల్దార్, మున్సిపల్ ముట్టడి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మడవేని నరేష్, పెండెం గణేష్, రాచమడుగు శ్రీనివాసరావు, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలల సాయి చందు, ఓబీసీ మోర్చ ఉరుమడ్ల చరణ్, తునికీ భాస్కర్, ఆకుల రంజిత్, బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**టాటా క్యాపిటల్ లిమిటెడ్**
TATA
రిజిస్టర్డ్ ఆఫీస్: 11వ అంతస్తు, పెనిన్సులా బిజినెస్ పార్క్, లోయర్ పారెల్, ముంబయి-400013.

**స్వాధీనతా ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

కంపెనీల చట్టం, 2013లోని ఇతర వర్తించు నిబంధనలు మరియు సెక్షన్ 66తో చదువబడుతు సెక్షన్లు 230 నుండి 232 నిబంధనల క్రింద టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("TCL") బదిలీదారుగా మరియు టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("TCFSL") బదిలీ చేసినవారిగా మధ్య జరిగిన ఒప్పంద పథకం ప్రకారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ముంబయి ద్వారా తేది: 24 నవంబర్, 2023తో జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఇకముందు TCFSLగా రెఫర్ చేయబడును- బదిలీ చేసినవారు) ద్వారా టాటా క్యాపిటల్ లిమిటెడ్ (ఇకముందు TCLగా రెఫర్ చేయబడును- బదిలీ అయినవారు), (సదరు పథకము) మా రిజిస్టర్డ్ కార్యాలయం: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013 వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా రెఫర్ చేయబడును) క్రింద లోని సెక్షన్ 13(4) క్రింద తెలిపిన నోటీసును జారీచేయడమైనది.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **టాటా క్యాపిటల్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది: 15 మే, 2024**తో జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **1) మెస్సర్స్ వనమాలి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డైరెక్టర్ శ్రీమతి నాథని శివ నాగ జ్యోతి,** ఫ్లాట్ నెం 103, 1వ అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, పిన్- 500072, **2) శ్రీమతి నాథని శివ నాగ జ్యోతి, తండ్రి పుల్లారావు నాథని,** డోర్ నెం 3-5-83/80, ఫ్లాట్ నెం 103, 1వ అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, పిన్- 500072 **మరియు చిరునామా: మెస్సర్స్ వనమాలి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డైరెక్టర్ శ్రీమతి నాథని శివ నాగ జ్యోతి,** ఫ్లాట్ నెం 103, 1వ అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, పిన్- 500072, **3) మెస్సర్స్ ఆస్థాన అగ్రి జెనెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతినిధిగా డైరెక్టర్ శ్రీ వెంకటనారాయణ గోనుగుంట్ల,** 1వ అంతస్తు, ఫ్లాట్ నెం. 103, 1వ అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, పిన్- 500072 **మరియు 4) శ్రీ వెంకటనారాయణ గోనుగుంట్ల, తండ్రి వెంకటేశ్వర్లు గోనుగుంట్ల,** డోర్ నెం 3-5-83/80, ఫ్లాట్ నెం. 103, 1వ అంతస్తు, నారాయణాద్రి టవర్స్, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, పిన్- 500072 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 5,69,17,634.87/- (రూపాయలు ఐదు కోట్ల అరవై తొమ్మిది లక్షల పదిహేడు వేల ఆరు వందల ముప్పై నాలుగు మరియు పైసలు ఎనభై ఏడు మాత్రమే) (రుణ ఖాతా నెం. 87000020లో రూ.5,15,99,202.87 మరియు రుణ ఖాతా నెం. TCFLA0453000011944454 లో రూ.53,18,432)** మరియు వడ్డీ, భవిష్య వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మొ॥గు॥ వాటితో కలుపుకొని నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని **23 జూలై, 2024న స్వాధీనము చేసుకోవడమైనదని** ప్రత్యేకించి రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **టాటా క్యాపిటల్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **రూ. 5,30,23,805.87/- (రూపాయలు ఐదు కోట్ల ముప్పై లక్షల ఇరవై మూడు వేల ఎనిమిది వందల ఐదు మరియు పైసలు ఎనభై ఏడు మాత్రమే) (అనగా రుణ ఖాతా నెం. 87000020లో రూ.5,26,90,703.87 మరియు రుణ ఖాతా నెం. TCFLA0453000011944454 లో రూ.3,33,102)** + చెల్లింపు తేది వరకు దానిపై భవిష్య వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మొ॥ వాటి క్రింద వర్తించును.

(సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని సదుపాయముల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము)

**ఆస్తి షెడ్యూల్:**

**షెడ్యూల్-1:** హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద ఉన్న షేక్‌పేట్ గ్రామంలోని సర్వే నెం.లు 116లో మున్సిపల్ నెం. 6-3-249/5/1 (నూతన నెం.137) గల ఆవరణములోని కార్ పార్కింగ్ నెంబర్లు 9, 12, 13 & 14తో పాటు 1190 చ.గ.లలోని 124 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 3123 చ.అ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియా, ఎఎస్ఆర్ సెంటర్‌లోని 3వ అంతస్తులో మున్సిపల్ నెం.6-3-249/5/1/303 గల ఆఫీస్ స్పేస్/యూనిట్ నెం.303 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** స్టెయిర్‌కేస్, కారిడార్ మరియు లిఫ్ట్, **తూర్పు:** ఓపెన్ స్పేస్/యూనిట్ నెం.304, **పడమర:** ఖాళీ ప్రదేశం.

**షెడ్యూల్-2:** హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నెం.1 వద్ద ఉన్న షేక్‌పేట్ గ్రామంలోని సర్వే నెం.లు 116లో మున్సిపల్ నెం. 6-3-249/5/1 (నూతన నెం.137) గల ఆవరణములోని కార్ పార్కింగ్ నెంబర్లు 2, 3, 4 & 5తో పాటు 1190 చ.గ.లలోని 124 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 3123 చ.అ.ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియా, ఎఎస్ఆర్ సెంటర్‌లోని 3వ అంతస్తులో మున్సిపల్ నెం.6-3-249/5/1/304 గల ఆఫీస్ స్పేస్/యూనిట్ నెం.304 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** స్టెయిర్‌కేస్, కారిడార్ మరియు లిఫ్ట్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** ఆఫీస్ స్పేస్/యూనిట్ నెం.303.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 26.07.2024

సం/- శ్రీ పి.మాధవ్ (అధీకృత అధికారి)
టాటా క్యాపిటల్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.

సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 13.02.2015 | డిమాండ్ నోటీసు తేది: 26.03.2024 |
|---|---|---|
| | రుణము మొత్తం రూ. 50,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 38,11,365/- |

**1) రామ్ మోహన్ రావు ఎర్రవల్లి హిందూ అవిభాజ్య కుటుంబం @ అలియాస్ ఎర్రవల్లి రామ్ మోహన్ రావు, తండ్రి: వై కృష్ణ రావు @ అలియాస్ వై. కిషన్ రావు,** వయస్సు: 68 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, **చిరునామా-1:** నివాసం: ఇం.నెం. 12-2-831/17/5, 31 ఎంఐజిహెచ్ కాలనీ, వార్డు నెం. 12, సర్కిల్-5, మెహిదీపట్నం, హైదరాబాద్-500028, **చిరునామా-2:** నివాసం: ఇం.నెం. 12-2-871/17/5, 31 ఎంఐజిహెచ్ కాలనీ, మెహిదీపట్నం, హైదరాబాద్-500028, బి/ఓ: "అండల్ సిఎస్" యజమాని, ఇం.నెం. 31 ఎంఐజిహెచ్ కాలనీ, మెహిదీపట్నం, హైదరాబాద్. 9949251747.

**2) ఎర్రవల్లి అనురాధ, భర్త: ఎర్రవల్లి రామ్ మోహన్ రావు,** వయస్సు: 61 సం॥లు, వృత్తి: గృహిణి, **చిరునామా-1:** నివాసం: ఇం.నెం. 12-2-831/17/5, 31 ఎంఐజిహెచ్ కాలనీ, వార్డు-12, సర్కిల్-5, మెహిదీపట్నం, హైదరాబాద్-500028, **చిరునామా-2:** నివాసం: ఇం.నెం. 12-2-871/17/5, 31 ఎంఐజిహెచ్ కాలనీ, మెహిదీపట్నం, హైదరాబాద్-500028.

**3) శ్రీనివాస రావు వనం, తండ్రి: వి. వెంకటేశ్వర రావు,** వయస్సు: 60 సం॥లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇం.నెం. ప్లాట్ నెం. 32 ఎస్ భాగము, వెంకటరమణ కాలనీ, రోడ్డు నెం. 4, పద్మావతి కాలనీ, శ్రీ వెంకటేశ్వర స్కూల్ దగ్గర, వనస్థలీపురం, హైదరాబాద్-500070, ఒ/ఓ: "గౌర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్", "సీనియర్ ఆడిటర్"గా పనిచేస్తున్నారు, డైరెక్టరేట్ ఆఫ్ స్టేట్ ఆడిట్ ఎ.పి., హైదరాబాద్.

...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు.

**MDPTMTF01310004-స్థిరాస్తి వివరణ-షెడ్యూల్-"ఎ":** రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ మేడ్చల్ క్రింద, మేడ్చల్ మం॥, మేడ్చల్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెం. 96 (బ్లాకు మరియు వార్డు కవర్ చేయబడలేదు)లోని 229 చ॥గ॥లు లేదా 191.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 48 యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు వైపు: 40' వెడల్పు రోడ్డు, పడమర వైపు: ప్లాట్ నెం. 49, ఉత్తరం వైపు: పొరుగువారి భూమి, దక్షిణం వైపు: ప్లాట్ నెం. 47.

**MDPTMTF01310004-స్థిరాస్తి వివరణ-షెడ్యూల్-"బి":** రంగారెడ్డి జిల్లా, ఎస్ఆర్ఓ మేడ్చల్ క్రింద, మేడ్చల్ మం॥, మేడ్చల్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెం. 96 (బ్లాకు మరియు వార్డు కవర్ చేయబడలేదు)లోని 198 చ॥గ॥లు లేదా 165.52 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 48ఎ యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు వైపు: 40' వెడల్పు రోడ్డు, పడమర వైపు: ప్లాట్ నెం. 49, ఉత్తరం వైపు: పొరుగువారి భూమి, దక్షిణం వైపు: ప్లాట్ నెం. 48.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 18.07.2024,**
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**10వ తరగతి మెమో పోయినది**

నేను అనగా రమావత్ రాకేష్.తండ్రి రమావత్ భాస్కర్. నివాసం. సామ్యతండా , మిర్యాలగూడ మండలం,నల్గొండ జిల్లాకు చెందిన నాయొక్క 10వ తరగతి మెమో CC 494403 గల ఫైల్ బ్యాగ్ మా ఇంటి నుండి మిర్యాలగూడకు ఆటోపై వెళుతుండగా తేది. 09-07-2024 నాడు పోయినవి. దొరికినవారు cell.77299 37088కి తెలియజేయగలరు.

**10వ తరగతి మెమో పోయినది**

నేను అనగా మంగ నాగరాజు.తండ్రి. మంగ లక్ష్మినారాయణ నివాసం యాద్గారు పల్లి.గ్రామం మిర్యాలగూడ మండలం,నల్గొండ జిల్లాకు చెందిన నాయొక్క 10వ తరగతి మెమో ఫైల్ బ్యాగ్ మాఇంటి నుండి మిర్యాలగూడ కు మోటార్ బైక్‌పై వస్తుండగా తేది. 10-07-2024 నాడు పోయినవి. దొరికినవారు cell. 63049 11350కి తెలియజేయగలరు.

FORM NO.14 [See Regulation 33(2)]

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)**
3rd Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/335/2021 26-10-2023

STATE BANK OF INDIA
Versus
M/S R.S.R. JEWELLERS PVT. LTD.,

To

**(CD 1) M/s R.S.R. Jewellers Pvt. Ltd.,** (A Company Incorporated under the Companies Act,1956) Rep. by its Managing Director, Sri R. Sudeer, D.No. 1-2-8/11, J. K. Sastry Building, Road No.1, Domalguda, Hyderabad.

**(CD 2) Sri R. Sudeer, S/o. Late Venkata Ratnam,** Aged about 37 years, Occ : Managing Director of M/s. R.S.R. Jewellers Pvt. Ltd., R/o. H.No. 16-2-751/A/55, Padmasri Towers, Karan Bagh Saidabad, Hyderabad, Adilabad, Telangana.

**(CD 3) Smt. T. V. Naga Jayasree, W/o. Sri. T. Srinivasa Rao,** Aged about 33years, Occ: Director of M/s. R.S.R. Jewellers Pvt. Ltd., R/o. H. No. 16-2-751/A/55, Padmasri Towers, Karan Bagh Saidabad, Hyderabad, Telangana.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)** in **OA/361/2013** an amount of **Rs. 5,99,39,668.00 (Rupees Five Crore Ninety Nine Lakhs Thirty Nine Thousands Six hundred Sixty Eight Only)** along with pendentellite and future interest @ **17.95 %** Simple Interest Yearly w.e.f. **22/04/2013** till realization and costs of **Rs. 3,02,000/- (Rupees Three Lakh Two Thousand Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

**4.** You are hereby ordered to appear before the undersigned on **11/09/2024 at 10:30 a.m.** for further proceedings.

**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **26/10/2023.**

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.

సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 10.04.2022 | డిమాండ్ నోటీసు తేది: 26.03.2024 |
|---|---|---|
| | రుణము మొత్తం రూ. 25,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 23,84,718/- |

**1) ఐ-ఐకాన్ అకాడమి, ప్రతినిధిగా ప్రొప్రైటర్స్: సూరపనేని ఇందిరా దేవి మరియు సూరపనేని రాధాకృష్ణ మూర్తి, చిరునామా-1:** నివాసం: ఇం.నెం. 5-4-1679, ఎస్ ఎస్ ఆర్ కె రెసిడెన్సీ, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 18, రోడ్ నెం. 2, సుష్మ సాయి నగర్ కాలనీ, వనస్థలీపురం, హైదరాబాద్-500070, **చిరునామా-2:** 5-5-33, ఫ్లాట్ నెం. 402, మారుతీ జువెల్, సుష్మ థియేటర్ దగ్గర, వనస్థలీపురం, హైదరాబాద్. 7036192222.

**2) సూరపనేని ఇందిరా దేవి, భర్త: సూరపనేని రాధా కృష్ణ మూర్తి, తండ్రి: వి సి ఆర్ అక్కినేని,** వయస్సు: 65 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం. 202, అన్నపూర్ణ ఆర్కేడ్, రోడ్డు నెం. 2, సుష్మ సాయి నగర్, సుష్మ థియేటర్ దగ్గర, హయత్‌నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, బి/ఓ: "మెస్సర్స్ ఐకాన్ అకాడమీ" యజమాని, **చిరునామా-1:** నివాసము: ఇం.నెం. 5-4-1679, ఎస్ ఎస్ ఆర్ కె రెసిడెన్సీ, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 18, రోడ్డు నెం. 2, సుష్మ సాయి నగర్ కాలనీ, వనస్థలీపురం, హైదరాబాద్-500070, **చిరునామా-2:** 5-5-33, ఫ్లాట్ నెం. 402, మారుతీ జువెల్, సుష్మ థియేటర్ దగ్గర, వనస్థలీపురం, హైదరాబాద్. 7730087111.

**3) సూరపనేని రాధా కృష్ణ మూర్తి, తండ్రి: ఎస్ వి సుబ్బా రావ్,** వయస్సు: 65 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. ఫ్లాట్ నెం. 202, అన్నపూర్ణ ఆర్కేడ్, రోడ్డు నెం. 2, సుష్మ సాయి నగర్, సుష్మ థియేటర్ దగ్గర, హయత్‌నగర్, వనస్థలీపురం, హైదరాబాద్-500070, బి/ఓ: "మెస్సర్స్ ఐ-ఐకాన్ అకాడమీ" యజమాని, **చిరునామా-1:** నివాసము: ఇం.నెం. 5-4-1679, ఎస్ ఎస్ ఆర్ కె రెసిడెన్సీ, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం. 18, రోడ్డు నెం. 2, సుష్మ సాయి నగర్ కాలనీ, వనస్థలీపురం, హైదరాబాద్-500070, **చిరునామా-2:** 5-5-33, ఫ్లాట్ నెం. 402, మారుతీ జువెల్, సుష్మ థియేటర్ దగ్గర, వనస్థలీపురం, హైదరాబాద్. 9553250554.

**4) ఈదర నాగ పవన్, తండ్రి: శోభనాద్రి చౌదరి ఈదర,** వయస్సు: 42 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. సి-304, ముప్ప ఐశ్వర్య, నార్సింగి, సాయి బాబా టెంపుల్ దగ్గర, నార్సింగి కె.వి. రంగారెడ్డి-500089. 9848688388.

...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు.

**BSRBGTF2010070002-స్థిరాస్తి వివరణ-షెడ్యూల్-"ఎ":** కృష్ణ జిల్లా, సబ్‌జిల్లా కనుమోలె, బాబులపాడు మం॥, కాకులపాడు గ్రా॥ పంచాయతీ మరియు గ్రా॥ వద్ద సర్వే నెం. 122/1లోని సైట్ కొలతలు ఉత్తర భాగములో తూర్పు నుండి పడమర వైపు 44 అడుగులు, దక్షిణం వైపు తూర్పు నుండి పడమర వరకు 45 అడుగులు, రెండు వైపుల ఉత్తరం నుండి దక్షిణం వరకు 69 అడుగులు మొత్తం 341 చ॥గ॥లు లేదా 286.44 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఎసిసి 1వ అంతస్తులతో కలిపి అన్ని డోర్లు, డోర్ల ఫ్రేములు, కిటికీలు, ఉపకరణాలు, ఎలక్ట్రికల్ సర్వీసెస్ కనెక్షన్ నెంలు. 115 & 528లతో మొ॥గు॥ కలుపుకొని ఇంటి నెం. 3-51 యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు వైపు: షేక్ బాజీ @ హుస్సేన్ యొక్క సైటు, పడమర వైపు: పంచాయతీ బజారు, ఉత్తరం వైపు: పంచాయతీ బజారు, దక్షిణం వైపు: బసవరాజు కృష్ణ మూర్తి రావు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 18.07.2024,**
ప్రదేశం: రంగారెడ్డి జిల్లా.

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు.

సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 08.09.2023 | డిమాండ్ నోటీసు తేది: 23.01.2024 |
|---|---|---|
| | రుణము మొత్తం రూ. 30,00,000/- | రావలసిన బకాయి మొత్తం రూ. 13,88,068/- |

**1) ఎద్రీస్ రాహిల్, తండ్రి: మహమ్మద్ ఘౌస్,** వయస్సు: 50 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, **చిరునామా-1:** నివాసం: ఇం.నెం. 10-4-35/1/బి, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, హ్యాపినెస్ట్ రెసిడెన్సీ, అంబేద్కర్ విగ్రహం ప్రక్కన, మాసబ్‌ట్యాంక్, హుమాయున్‌నగర్, ఆసీఫ్‌నగర్, హైదరాబాద్-500028, **చిరునామా-2:** ఇం.నెం. 1132, ఎసి గార్డ్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500028, బి/ఓ: "హ్యాపి టుమారో ఇన్‌ఫ్రా" యజమాని, నెం. 10-5-4/4, ఫ్లాట్ నెం. 102, హిల్‌టన్ కోర్ట్‌యార్డ్ కాంప్లెక్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500028, 9949957303, 9248035889.

**2) సపూర షవర్, భర్త: ఎద్రీస్ రాహిల్,** వయస్సు: 40 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 10-4-35/1/బి, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, హ్యాపినెస్ట్ రెసిడెన్సీ, అంబేద్కర్ విగ్రహం ప్రక్కన, మాసబ్‌ట్యాంక్, హుమాయున్‌నగర్, ఆసీఫ్‌నగర్, హైదరాబాద్-500028, 7207874659.

**3) మహమ్మద్ మసియుద్దీన్, తండ్రి: లేట్ మహమ్మద్ రఫీయుద్దీన్,** వయస్సు: 50 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 17-2-1137/ఎ/బి (లేదా) 17-2-1137/5/ఎ/బి, 1వ అంతస్తు, రైన్‌బజార్, యాకుత్‌పుర, చార్మినార్, హైదరాబాద్-500023, బి/ఓ: "బెస్ట్ చాయిస్ క్యాటరర్స్" యజమాని, చిరునామా: పైన తెలిపిన నివాస చిరునామా. 9849497750.

...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధవారసులు.

**MDPTMTF2101260002-స్థిరాస్తి వివరణ-షెడ్యూల్-"ఎ":** ఉపజిల్లా గోల్కొండ పరిధిలో హైదరాబాద్, మాసబ్‌ట్యాంక్ వద్ద మొత్తం 623.74 చ॥గ॥ల (311.87 చ॥గ॥లు + 311.74 చ॥గ॥లు) విస్తీర్ణము కలిగిన స్థలంలో గల నివాస గృహములు మున్సిపల్ ఇం.నెంలు. 10-5-4/4/సి/1, 10-5-4/4, 10-5-4/4/ఎ, 10-5-4/4/బి మరియు 10-5-4/4/సి గలవి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు వైపు: 30' వెడల్పు రోడ్డు, పడమర వైపు: కె.కె. హైట్స్, ఉత్తరం వైపు: పొరుగువారి భూమి, దక్షిణం: లేట్ శ్రీమతి జబున్నీసా బేగం గృహం, ఇం.నెం. 10-5-4/2.

**MDPTMTF2101260002-స్థిరాస్తి వివరణ-షెడ్యూల్-"బి":** తెలంగాణ, హైదరాబాద్, మాసబ్‌ట్యాంక్ వద్ద మొత్తం 623.74 చ॥గ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన "హిల్‌టన్స్ కోర్ట్ యార్డ్" భవన సముదాయ ప్రాంగణము నందు మున్సిపల్ ఇం.నెంలు. 10-5-4/4/సి/1, 10-5-4/4, 10-5-4/4/ఎ, 10-5-4/4/బి మరియు 10-5-4/4/సి నందు గల మున్సిపల్ ఇం.నెం. 10-5-4/4/102 (పిటిఐ నెం. 1071021707) కలిగిన 1050 చ॥అ॥ల కామన్ ఏరియాలు మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ కలిగిన ఉండి మొత్తం 623.74 చ॥గ॥ల నుండి 23 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాగా కలిగిన 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 102 యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు వైపు: లిఫ్ట్, స్టెయిర్‌కేస్, 6' కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 103, పడమర వైపు: ఖాళీ ప్రదేశం, ఉత్తరం వైపు: ఖాళీ ప్రదేశం, దక్షిణం వైపు: ఫ్లాట్ నెం. 101.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది: 18.07.2024,**
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# సంపాదకీయం

## బిజెపి కుత్సిత రాజకీయాలు !

రాజకీయాల్లో బుకాయింపులు, బెదరింపులు..ఎదురుదాడులు సర్వసాధారణమయ్యాయి. ఈ మధ్య ఇవి మరీ ఎక్కువయ్యాయి. బడ్జెట్ నిర్లక్ష్యంపై తెలంగాణ అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ సందర్భంగా అనేక విషయాలు గమనించవచ్చు. ప్రధానంగా బిజెపి ఈ విషయంలో తన దురుసుతనాన్ని ప్రదర్శించింది. అసెంబ్లీలో బిజెపి పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభలో నిర్మలా సీతారామన్‌లు చేసిన వ్యాఖ్యలు చూస్తే ఇలాంటి నేతలను ఎన్నుకున్నందుకు సిగ్గుపడాలి. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయా లేదా అన్నది ప్రధాన అంశం. ఈ విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఖుల్లంఖుల్లాగా తేలింది.. బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణకు కేటాయింపులు జరిగిన దాఖలాలు లేవు. ఈ విషయంపై మాట్లాడుకోవడంలో తప్పు లేదు. అసెబ్లీలో చర్చించుకోవడంలోనూ తప్పులేదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. కాంగ్రెస్, బిజెపిలకు మధ్యనో లేదా, బిఆర్ఎస్ కాంగ్రెస్‌కు మధ్య వ్యవహారమో కాదు. ఇది నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఈ విషయంలో పార్టీల నేతలతంతా జావాబుదారీగా ఉండాల్సిందే. బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మొదటి నుంచి తెలంగాణ పట్ల కక్ష చూపిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కుర్చీని కాపాడుకునే విధంగా ఈ బడ్జెట్ ఉంని, బీహార్, ఎపిలను మాత్రమే ప్రధాని పట్టించు కున్నారని, ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదని సిఎం రేవంత్ విమర్శించారు. ఇండియా కూటమి నేతలు కూడా ఇదే విషయమై ఆందోళన చేశారు. రాష్ట్ర ఏర్పాటును అవమానించిన ప్రధాని మోడీ మొదటి నుంచి రాష్ట్రంపై కక్ష చూపిస్తున్నారని సిఎం రేవతం మండిపడడంలో తప్పులేదు. రాష్ట్ర మంత్రులతో కలిసి ఇప్పటికే 18 సార్లు కేంద్రాన్ని కలిసి విజ్ఞప్తి చేసినా, రాష్ట్రానికి న్యాయం చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. 41లక్షల కోట్ల బడ్జెట్‌ను కేవలం ఎన్డీఏ మిత్ర పక్ష రాష్ట్రాలకే దోచిపెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేయడంలో తప్పులేదు. అయితే దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చాలా అపహాస్యంగా ఉన్నాయి. ఢిల్లీకి వచ్చింది మాకోసం కాదు..కాంగ్రెస్ పెద్దలను కలవడానికే అని ఎద్దేవా చేయడం ఆయన సంకుచిత రాజకీయాలను బయటపెట్టింది. నిజానికి కేటాయింపులు జరిగాయని ఇప్పటికీ కేంద్రమంత్రి చెప్పలేక పోతున్నారు. జరిగితే ఎక్కడ ఎంతమొత్తం పెట్టారో చెప్పాలి. కానీ అలా చెప్పకుండా ఎదురుదాడికి దిగారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక కేంద్రంపై విమర్శలు చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడంలో తమ ప్రభుత్వ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బురదజల్లే డ్రామాలు ఆడుతోందని ఆరోపించారు. కేసీఆర్ ఎలాగైతే వ్యవహరించారో అదే తరహాలో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బాటలోనే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తుండటం తెలంగాణ ప్రజల దురదృష్టమని తనదైన రాజకీయ విశ్లేషణ ఇచ్చుకున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు తెలంగాణ ప్రజలందరినీ అవమానిం చేలా ఉందని కూడా మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు లేవు సరికదా పాత పింఛన్లు కూడా ఇవ్వడం లేదని ఓ నిట్టూర్పు విడిచారు. ఎన్ని హామీలిచ్చారు..? ఏం చేశారో చెప్పమంటే చేతకాదు కానీ బడ్జెట్ పేరు చెప్పి అసెంబ్లీలో తీర్మానం పెడతారా? అని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా కిషన్ రెడ్డి తన అక్కసునంతా ఇలా వెళ్లగక్కారు. అసలు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారా లేదా అన్నదానికి మాత్రం సమాధానం చెప్పలేకపోయారు. బయ్యారం ఉక్కు విషయంలో అక్కడ లభించే ఐరన్ ఓర్ నాణ్యత అంత బాగాలేదని నిపుణులు చెప్పారని మెల్లగా సెలవిచ్చారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో దేశ భవిష్యత్తుకు సంబంధించిన అనేక రకాల కార్యక్రమాలను పొందుపర్చారని అన్నారు. నిజంగా రోగమొకటి అయితే మందు మరోటి అన్నట్లుగా కిషన్ రెడ్డి సమాధానం ఉంది. ఇలాంటి సమాధానాలతో ప్రజలను మభ్యపెట్ట లేమని కేంద్రమంత్రి గుర్తించివుంటే బాగుండేది. ఇక అసెంబ్లీలో పార్టీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అయితే తీర్మానం తప్పని, వాకౌట్ చేశారు. అసెంబ్లీలో చర్చ పెట్టి తీర్మానాలు చేయడం తప్పని అన్నారు. పార్టీ ఆదేశాలతో ఆయన కూడా నిజాలు మాట్లాడలేక పోయారు. కేటాయింపులపై నిర్మలా సీతారామన్ కూడా తన అక్కసు వెళ్లగక్కారు. బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాల పేర్లు ఎలా ప్రస్తావిస్తామన్న కొత్త వాదనను ప్రకటిం చారు. బడ్జెట్ అనేది అంకెల కూర్పు లేదా కేంద్ర ప్రభుత్వ శాఖల వారీ కేటాయింపుల వ్యవహారం మాత్రమే కాదు. అది కేంద్ర ప్రభుత్వ వ్యవహారశైలికి, భవిష్యత్ దార్శనికతకు సంకేతం. ఆ రకంగా రాబోయే ఐదేళ్లు తెలంగాణ పట్ల మోదీ ప్రభుత్వ తీరు ఎలా ఉంటుందనడానికి ఈ బడ్జెట్ ద్వారా స్పష్టం అయ్యింది. బడ్జెట్ అనంతరం జరిగిన చర్చల్లో బీజేపీ నాయకుల వాదన అత్యంత పేలవంగా ఉంది. ఈ బడ్జెట్ రాష్ట్రాల వారీ కేటాయింపులు కాదు, శాఖల వారి కేటాయింపులు అని సమర్థించుకోవడం దాటవేత వ్యవహారంగా చూడాలి. తెలంగాణ గురించి అడిగితే డొంక తిరుగుడు సమాధానం చెప్పడం దారుణం కాక మరోటి కాదు.విభజన చట్టం గురించి ప్రస్తావిస్తూ ఏపీ గురించి మాట్లాడిన కేంద్ర ఆర్థికమంత్రి తెలంగాణ వెనుకబడిన ప్రాంతాల గురించి ఎందుకు మాట్లాడలేదంటే సమాధానం రాదు. బిహార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు ఎందుకిచ్చారో..ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో దేశమంతటికీ అర్థమైంది. నితీష్‌కుమార్, చంద్రబాబు నాయుడు దయాదాక్షిణ్యాల మీద మోడీ పదవి, పరువు నిలబడి ఉంది. ఆ విషయం బీజేపీ నాయకత్వానికి బాగా తెలుసు. అందుకే ఈ అదనపు వడ్డింపులు అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. బీజేపీ గత వైఖరికీ నేటి పరిస్థితికీ ఉన్న తేడాను స్పష్టం చేసింది.తనకు తిరుగులేదని చాటుకున్న మోడీ ఇప్పుడు పిల్లిలాగా అణగిమణగి ఉండాల్సిందేనన్న విషయం బడ్జెట్ నిరూపించింది. ఈ విషయంలో నిజాలు అంగీకరించకుండా బిజెపి నేతలు ఇంకెంతో కాలం ఎదురుదాడికి దిగలేరు. దిగితే ప్రజలు ఎక్కడో ఒకచోట కర్రుకాల్చి వాతపెడతారని గుర్తించాలి. నిధులు కేటాయింపు అన్నది పార్టీల వ్యవహారం కాదు. అభివృద్ధి అన్నది ప్రజలకు సంబంధించినదిగా చూడాలి.

## తర తరాలకు స్ఫూర్తి దాయకం... కార్గిల్ విజయం

జూలై 26 ప్రతి భారతీయుడు తరతరాలు గర్వంగా గుర్తు చేసుకునే రోజు. 1999 మే – జూలై మధ్య జరిగిన కార్గిల్ యుద్ధ నేపథ్యంలో భారత దేశ భూభాగాన్ని ఆక్రమించు కోవాలనుకున్న దాయాది దేశం పాకిస్తాన్ పై ధైర్య సాహసాలకు, వీరత్వానికి, దేశభక్తికి, పోరాట స్ఫూర్తికి చిరునామా అయిన మన దేశ సైన్యం సాధించిన అసామాన్య, అఖండ విజయాన్ని సువర్ణాక్ష రాలతో లిఖించిన రోజు. కార్గిల్ విజయ దినోత్సవం ప్రతి ఏటా జూలై 26న దేశ వ్యాప్తంగా జరుప బడుతుంది. 1999, జూలై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నారు. కార్గిల్ మీదే దాడికి దిగడానికి ముఖ్య కారణం, చుట్టూ ఉన్న ముఖ్యమైన సైనిక స్థావరాలను స్వాధీన పర్చుకోవడం ద్వారా ఆ ప్రాంతం పై పట్టు సాధించడం. అంతేకాక ఎత్తైన ప్రదేశాన్ని ఆక్రమించు కోవడం. భారత్–పాకిస్తాన్ విభజన జరగక ముందు కార్గిల్ ప్రాంతం లద్దాక్ ప్రాంతం లోని బల్టిస్తాన్ జిల్లాలో భాగంగా ఉండేది. మొదటి కాశ్మీర్ యుద్ధం (1947ు 48) తర్వాత నియంత్రణ రేఖ బల్టిస్తాన్ జిల్లా గుండా ఏర్పడింది. దీంతో కార్గిల్ ప్రాంతం భారత దేశం లోని జమ్మూ–కాశ్మీర్ లో భాగమైంది. 1971లో యుద్ధంలో పాకిస్తాన్ ఓడిపోయిన తర్వాత ఇరు దేశాలు సిమ్లా ఒప్పందాన్ని కుదుర్చు కున్నాయి. ఆ ఒప్పందం ప్రకారం ఈ సరిహద్దుని అంగీకరించడంతో పాటు ఇక్కడ ఎటువంటి కాల్పులకు దిగకూడదు. 1999 ఫిబ్రవరిలో భారత్ పాకిస్థాన్ మధ్య శాంతియుత లాహెర్ ఒప్పందం జరిగింది. తద్వారా జమ్మూకాశ్మీర్ విషయంలో రెండు దేశాలూ దౌత్యపరంగా, శాంతి యుతంగా పరిష్కారం చూపుకోవాలని అనుకున్నాయి. కానీ పాకిస్థాన్ సైన్యం కుట్రలు పన్ని... ఉగ్రవాద మూకల్ని భారత భూభాగంలోకి పంపాయికానీ, కాశ్మీర్ ను ఆక్రమించు కోవాలన్ని కుట్రతో పాకిస్తాన్ సైన్యం ఆపరేషన్ బదర్ అనే పేరిట ఉగ్రవాదులను భారత సరిహద్దుల్లోకి పంపించింది. అప్పటి భారత ప్రభుత్వం యుద్ధం చేయకుండ ఉండేందుకు ప్రయత్నించింది. అయినా, పాకిస్తాన్ తన నిర్ణయం మార్చుకోక పోవడంతో యుద్ధానికి వెళ్ళక తప్పలేదు. 1999, మే 3న కార్గిల్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం ప్రారంభ మయింది. దీనిని భారత సైన్యం ఆపరేషన్ విజయ్ అనే కోడ్ నేమ్ ను పెట్టుకుంది. గడ్డకట్టే చలిలో... పర్వతాల్లో... ఏమాత్రం సహకరించని వాతావరణంలో... దాదాపు 60 రోజులపాటూ రెండు దేశాల మధ్యా యుద్ధం జరిగింది. అంతటి చలిలో, మంచు పర్వతాల్లో దాదాపు 60 రోజుల పాటూ జరిగిన యుద్ధంలో ఇరు దేశాల సైనికులు చాలామంది చనిపోయారు. కాశ్మీర్, లఢక్ మధ్య లింక్ తెగ్గొట్టి... సియాచిన్ హిమ పర్వతాల నుంచీ భారత్ సైన్యాన్ని పంపేయాలన్నది పాక్ కుట్ర. 527 మంది భారత సైనికులు అమరు లయ్యారు. చివరికి జూలై 26న భారత భూభాగం లోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి, భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించింది. అందువల్ల ప్రతిఏటా జూలై 26 కార్గిల్ విజయ దినోత్సవం జరుపబడుతుంది. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే జూలై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలో, మరికొన్ని – సరిహద్దుల వద్ద జరిగింది. ఈ యుద్ధానికి కారణం పాకిస్తాన్ సైనికులు, కాశ్మీరీ తీవ్రవాదులు నియంత్రణ రేఖ దాటి భారత దేశం లోకి చొరబడడం. యుద్ధ ప్రారంభ దశలో పాకిస్తాన్ ఇది కాశ్మీరీ తిరుగుబాటు దారులు చేస్తున్న యుద్ధంగా పేర్కొన్నప్పటికీ యుద్ధంలో మరణించిన వారి దగ్గర లభించిన ఆధారాలను బట్టి, తర్వాత పాకిస్తాన్ ప్రధానమంత్రి, సైన్యాధిపతులు చేసిన వ్యాఖ్యలను బట్టీ ఇందులో పాకిస్తాన్ సైనిక దళాల హస్తం ఉందని రుజువయ్యింది. నియంత్రణ రేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాల ను భారత సైన్యం, భారతీయ వాయు సేన సహకారంతో తిరిగి స్వాధీన పరుచుకుంది.



అంతర్జాతీయంగా వస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక పాకిస్తాన్ సైన్యం వెను తిరిగింది. ఎత్తైన పర్వత ప్రాంతాల మీద జరిగిన యుద్ధాలకి ఇది తాజా ఉదాహరణ. ఇంత ఎత్తులో యుద్ధం జరగడం వల్ల ఇరు పక్షాలకి ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. అణుబాంబులు కలిగియున్న దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో ఇది రెండోది (మొదటిది చైనా – సోవియట్ ల మధ్య 1969 లో జరిగింది. దేశ రాజధాని న్యూ ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో దేశ ప్రధాని పాల్గొని అమర జవానులకు నివాళులు అర్పిస్తారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## గోరా జీవిత సర్వస్వం హేతు వాదానికే అంకితం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతు వు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూలసూ త్రాలతో హేతువాదం ఆవిర్భవించింది. గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతువాదం రెండు భిన్న ధ్రువా లు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగా లంటే, అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే. గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నతకుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళాశాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్ర హం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశస్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా అలహా బాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానే కాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మ కాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ డానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వం పై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివా హాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు. ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భో చితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు అస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి. గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ,1974లో హాలండ్ లోని అంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 -07 -1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మరణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం – ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం – ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్థవంతంగా నడిపారు. ఆమె కూడా 19 -03 -2008 న నాస్తికకేంద్రం, విజయవాడలోనే మరణించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## రాష్ట్ర ప్రయోజనాలకోసం ఉమ్మడి పోరాటం

**రాజకీయాలకు అతీతంగా కలసి నడవాల్సిందే - తెలంగాణ అభివృద్ధి ఎజెండగా ముందుకు సాగాలి**

హైదరాబాద్: తెలంగాణ ప్రజా ప్రయోజనాల కోసం అంతా కలసికట్టుగా పోరాడుదా మని అసెంబ్లీలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు జ్ఞానోదయం కావాలి. తమిళనాడు లాగా ప్రయోజనాల విషయంలో కలసికట్టుగా పోరాడాలి. రాజకీయ విబేదాలను పక్కన పెట్టి పోరాడాలి. ఇప్పటికైనా తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి. రాజకీయాల కతీతంగా, జీ హుజూర్ రాజకీయాలు పక్కన పెట్టి, రాష్ట్ర అవసరాల కోసం స్వార్థంతో పట్టుదలగా కృషి చేయాలి. అప్పుడే రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. నిధుల కేటాయింపులు జరుగుతాయి. ఈ బడ్జెట్ తెలంగాణను విస్మరించిందన్న విసయాన్ని ముందుగా అన్ని పార్టీలో రాజకీయాలకు అతీతంగా అంగీకరిం చాల్సిందే. తెలంగాణకు సంబంధించి ప్రత్యేక కేటాయింపుల విషయంలో పూర్తిగా నిరాశ కల్పించింద నడంలోసందేహం లేదు. ఏపీకి అదనంగా నిధులు ఇచ్చినందుకు అభ్యంతరం లేదు. ఎపిని ఆదుకోవాల్సిందే. అదే సందర్భంలో తెలంగాణను కూడా ఆదుకోవాల్సిందే. విలీన మండలాలపైనా ఎలాంటి ప్రతిపాదనా ప్రకటించలేదు. బడ్జెట్ సందర్భంగా ఏపీకి చెందిన కేందరమంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ఎంపీలు వాళ్ళ రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులు చంద్రబాబునాయుడు సమర్థతో తెచ్చారని చెప్పుకుంటు న్నారు. తెలంగాణ ప్రజలు కూడా ఈ రాష్ట్రానికి సంబంధించి కేంద్రమంత్రులు, అధికార పార్టీ ఎంపీలు మాట్లాడాలని కోరుకోగలగాలి. మేమంతా సమర్థంగా సమిష్టిగా పోరాడి నిధులు తెచ్చుకోగలిగామని చెప్పుకోవాలి. బండి సంజయ్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు. కేటాయింపుల్లో అన్యాయం గురించి ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ తరహాలో బిజెపి కూడా తమ విధానం ప్రకటించాలి. తెలంగాణ వారిగా మనమంతా ప్రశ్నించాల్సిందే. పెదవి విప్పక పోతే నష్టం జరుగుతూనే ఉంటుంది. రాష్ట్ర ప్రయోజనాలను, ప్రత్యేకించి రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు దాటినందున హామీలపై పోరాడాల్సిందే. కేంద్రమంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఉండి కూడా, ఈసారి తెలంగాణ నుంచి బీజేపీకి ఎన్నడూ లేనంత ఆదరణ దొరికినా కూడా కేంద్రమంత్రులు, ఎంపిలు మాట్లాడకపోవడం తెలంగాణ



ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ఎనిమిది మంది ఎంపీలను గెలిపించిన ప్రజలు గర్వపడేలా ఎంపీలు ప్రత్యేకంగా తమ రాష్ట్రానికి ఏమైనా సాధించారో చెప్పడలగాలి. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పన్నుల్లో వాటా రావడం వేరు. కేంద్ర ప్రాయోజిత పథకాలు ఎవరున్నా లేకున్నా వస్తాయి. కానీ కేటాయింపుల్లో మాత్రం పోరాడాల్సిందే. కేంద్ర వ్యవహారశైలి, తెలంగాణ పట్ల వారి వైఖరి ఈ ఒక్క బడ్జెట్‌తో స్పస్టం అయ్యింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంతో సఖ్యత నెరపలేదని అంటున్న వారు.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సఖ్యతగా ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో కిషన్ రెడ్డి లాంటి వారు చెప్పాలి. సిఎం, మంత్రులు కలసికట్టుగా పలువరు వినతిపత్రాలు సమర్పించినా లాభం లేకుండా పోయింది. అందుకే ఇప్పుడు కేంద్రంపై పోరాటంలో రాజకీయాలు అతీతంగా కలిసి రావాలని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు సరైనదిగానే భావించాలి. రేవంత్‌రెడ్డి ఇప్పుడు దక్షిణాది ప్రస్తావన తెచ్చి, మిగతా రాష్ట్రాలకు జరుగుతున్న విసయాన్ని దేశం దృష్టికి తెచ్చారు. ఇవన్నీ ఇలావుంటే ఘనంగగా చెప్పుకుంటున్న బడ్జెట్ ద్వారా ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. వికసిత భారత్‌లో ప్రతిరోజూ ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించే ప్రయత్నాలపై మాట్లాడలేదు. మొత్తంగా రాష్ట్ర ప్రయోజాల విషయంలో అంతా ఒక్కటే అన్న నినాదం రావాలి. కాలసి పోరాడాలి. అప్పుడే మన ప్రయోజనాలు నెరవేరుతాయి.

## కొత్త టర్న్ తీసుకోబోతున్న జగన్ రాజకీయం

**ఇండియాకూటమిలో చేరిక దిశగా అడుగులు - అనివార్యంగా కాంగ్రెస్ వెంట నడవక తప్పనిస్థితి - ఢిల్లీ ధర్నాతో ఇండియా కూటమికి మరింత చేరువ**

**అమరావతి:** వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో చేపట్టిన ధర్నా రాజకీయంగా కొత్త టర్న్ తీసుకుంటుందనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ కూటమికి జగన్ దగ్గరవుతున్నారనడానికి ఢిల్లీ ధర్నా రుజువు చేయబోతున్నారు. ఇప్పుడున్న పరిస్థితిఉల్లో బిజెపి లేదా కాంగ్రెస్ కూటామిల్లో ఏదో ఒకదాంట్లో ఉండని పరిస్థితి ఏర్పడింది. బిజెపి కూటమిలో చంద్రబాబు చేరారు కనుక జగన్ కాంగ్రెస్ కూటమిలో అనివార్యంగా చేరాల్సిందే. రాజకీయంగా మనుగడ సాగించాలంటే ఇది తప్పదు. ధర్నాకు ఇండీ కూటమి నేతలంతా ఏకపక్షంగా మద్దతు పలికారు. షర్మిల ఫీల్ అవుతుందనో మరో కారణమో కానీ కాంగ్రెస్ నుంచి మాత్రం ఎవరూ రాలేదు. కానీ కూటమి నుంచి నేతలంతా వచ్చారంటే.. వ్యూహాత్మకమేనని అనుకోవచ్చు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ముందు మరో దారి లేదు. ఆయన ఖచ్చితంగా ఇండీ కూటమి దారిలో వెళ్లాలి. బీజేపీకి మద్దతుగా ఇక ఎంత మాత్రం ఉండే అవకాశం లేదు. ఎందుకంటే .. కష్టాల్లో ఇంతగా మద్దతుగా ఉన్న ఇండీ కూటమిని కాదని బీజేపీ దగ్గరకు వస్తే అటు బీజేపీ అనుమానిస్తుంది.. ఇటు కాంగ్రెస్ కూటమి ఆగ్రహిస్తుంది. అందుకే జగన్ అన్నీ ఆలోచించుకునే ఇండీ కూటమి నేతల్ని ధర్నాకు మద్దతుగా ఉండాలని ఆహ్వానించినట్లుగా భావిస్తున్నారు. ఇండియా కూటమిలో చేరాలని జగన్మోహన్ రెడ్డిని సంఘీభావం తెలియ చేయడానికి వచ్చిన పార్టీల నేతలంతా ఆహ్వానించారు. దీనిపై జగన్ స్పందన ఏమిటన్నదానిపై స్పష్టత లేదు కానీ ఆయన గతంలోలా బీజేపీకి మద్దతు పలికే అవకాశం లేదు. 2014 నుంచి జగన్ బీజేపీకి మద్దతుగానే ఉన్నారు. 2014లో ఎన్డీఏ కూటమిలో టీడీపీ ఉన్నప్పటికీ ఆయన పరోక్షంగా బీజేపీతో సంబంధాలు కొనసాగించారు. ఈ కారణంగా బీజేపీ, టీడీపీ మధ్య అభిప్రాయభేదాలు వచ్చి .. చంద్రబాబు కూటమి నుంచి బయటకు వచ్చారు. చంద్రబాబు బీజేపీకి పరోక్షంగా పూర్తి స్థాయిలో మద్దతుగా ఉండగలరు కానీ బీజేపీతో పొత్తులు పెట్టుకోలేరు. ఎందుకంటే ఆయన ఓటు బ్యాంక్ పూర్తిగా దళిత, ముస్లింలు, బీజేపీతో పరోక్షంగా స్నేహాన్ని మరో ప్రత్యామ్నాయం లేకపోవడం వల్ల వారు సమర్థించి ఓట్లు వేసి ఉండవచ్చు కానీ నేరుగా పొత్తులు పెట్టుకుంటే మాత్రం ఓటు వేయరు. అందుకే నేరుగా ఎన్డీఏ కూటమిలో చేరేందుకు ఆయన వెనుకాడారు. ఇప్పుడు ఇండీ కూటమికి దగ్గరవుతుతున్నారు. ఇండీ కూటమి ఆయనకు ఓటు బ్యాంక్ పరంగా సేఫ్. కానీ బీజేపీని కాదంటే జరగబోయే పరిణామాల్ని ఎదుర్కోవడం కష్టమని ఇంత కాలం ఆయన ఆ పార్టీ పట్ల భయభక్తులతో ఉన్నారని అనుకోవచ్చు. కానీ ఢిల్లీ ధర్నా తర్వాత ఆయన అనివార్యంగా ఇండియా కూటమితో నడవక తప్పదు. కేంద్ర ప్రభుత్వానికి అంశాల వారీగా మద్దతిస్తామని గతంలో జగన్ ప్రకటించారు. అయితే ఇక ముందు ఎలాంటి అంశమైనా వైసీపీ తరపున ఆయన వ్యతిరేకించాల్సిందే. లేకపోతే బీజేపీతో సంబంధాలు కొనసాగుతున్నాయని ఇండి కూటమి నేతలు అనుకుంటారు. కేంద్రంలో బీజేపీపై పోరాటంలో ఇండీ కూటమికి జగన్ మద్దతు ప్రకటించకపోతే.. ఆయనకు ఇక ఏ విషయంలోనూ ఆ వైపు నుంచి సపోర్టు రాదు. ఇప్పుడు మద్దతు ప్రకటించినందుకు వారు చింతించే అవకాశం ఉంది. ఎన్డీఏ కూటమి వైపు నుంచి ఆయన ఎలాగూ సపోర్టు రాదు. కూటమిలో టీడీపీ, జనసేన ఉంటాయి. అయితే బీజేపీతో ఆయన పరోక్ష సంబంధాలను కొనసాగించవచ్చు. కానీ దాని వల్ల ఆయనకు ఎంత లాభం జరుగుతుందో అంచనా వేయడం కష్టమే. అంటే.. ఢిల్లీ ధర్నాలో తనకు సంఘీభావం తెలిపిన ఇండీ కూటమిని కాదని.. ఆయన బీజేపీకే మద్దతుగా ఉంటానని వెళ్తే.. రెంటికి చెడ్డ రేవడి అవుతారు. ఢిల్లీలో ధర్నా చేయాలని జాతీయ పార్టీల మద్దతు కోరాలని జగన్ ఎందుకు అనుకున్నారో కానీ.. ఇప్పుడు ఆయన ఇరుక్కుపోయారని వైసీపీ నేతలు భావిస్తున్నారు. ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండీ కూటమి నేతల్ని పిలిచి ధర్నా చేశారు.

## వర్షాలతో సీజనల్ వ్యాధుల భయం : జిల్లాల్లో మలేరియా,డెంగ్యూల ప్రభావం

**– అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక**

యేటా వానా కాలంలో వ్యాధుల ముప్పు పెరిగి పేదల జీవితాలు దుర్భరమవుతున్నాయి. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడువాపు, ఫైలేరియా, అతిసారం, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు గ్రామీణులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే చోట దోమలు వృద్ధి చెందే అవకాశమున్నందున పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య శాఖ ఏటా హెచ్చరిస్తూనే ఉంది. ఇందుకు సంబంధించి ఇటీవల అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులతో పాటు, నియంత్రణ చర్యలను కూడా ఏకకాలంలో కొనసాగించాలని వైద్య ఆరోగ్యశాఖల అధికారులకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీటిసంబదిత, కీటక సంబందిత వ్యాధులు ప్రబలుతున్నందున్న జాగ్రత్తగా ఉండాలనిఆయా శాఖలను ఆదేశించారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సామాజిక, భౌగోళిక వైరుధ్యాల కారణంగా యేటా వానాకాలంలో అంటు వ్యాధులతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా ప్రబలడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. మలేరియా మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ గుర్తించింది. సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో..ఈ నేపథ్యంలోనియంత్రణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో బాధితులు మరణించినట్లు అధికారికంగా రికార్డు కాకపోయినా ఏజెన్సీలో ఎలాంటి డయాగ్నసిస్ చేయని కేసులే అధికంగా ఉన్నాయంటున్నారు. కాగా వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించామని చెబుతున్నా మారుమూల గ్రామాల్లో రహదారులు సరిగ్గా లేని కారణంగా సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి శాంపిల్స్‌ను సేకరించే పరిస్థితులు అంతంత మాత్రమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో చాలా మంది జ్వరాల బారిన పడిన రోగులు అందుబాలులో ఉండే ఆర్ఎంపీలు, సాంప్రదాయ నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఏజెన్సీలో మలేరియా వంటి వ్యాధుల నియంత్రణ కోసం ఆదివాసీ గ్రామాల్లో వేల దోమ తెరలను పంపిణీ చేశారు. మారుమూల అటవీ గ్రామాల్లో ప్రతి సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి ఉత్పన్నమవుతోంది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలకు సిబ్బంది కనీసం కాలినడకన కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. దాటుకుంటూ అక్కడి చేరుకోవడం వైద్య సిబ్బందికి కత్తిమీద సాములా మారింది.



## మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే దేశాభివృద్ధి

- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

- కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఇందిరా రెడ్డి ఎన్నిక

**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం న్యూస్)**
మహిళలు స్వశక్తితో అభివృద్ధి సాధించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన ఇందిరా రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన ఇందిరా రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు పద్మా గౌడ్, కార్యదర్శి సత్యవాణి, సంయుక్త కార్యదర్శి కుర్షిదా, కోశాధికారి శ్యామల, డైరెక్టర్లు అనిత, ఎం.పద్మ, ఆసియా, లావణ్య, కల్పన, లలిత, మంగ, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి సత్యం బదిలీ

**మహేశ్వరం, జూలై 25 (నినాదం న్యూస్)**





కడ్తాల్ మండల మైసిగండి గ్రామపంచాయతీలో 10 సంవత్సరాలు కార్యదర్శిగా సేవలు అందించిన సత్యంను, బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఎంపీపీ కమ్లి మోత్య నాయక్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సభావట్ రాందాస్ నాయక్, కేతావత్ రెడ్డి నాయక్, చందన్ నాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సత్యం ప్రజలకు చేసిన సేవలు, రైతుల పట్ల చూపిన ప్రేమ అనురాగాలను చూపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభావత్ సోం ప్ల సక్రిబాయి, మాజీ వార్డ్ సభ్యులు పత్యా నాయక్, కుమార్ గ్రామ పెద్దలు యువకులు శీను, చందులాల్, కళ్యాణ్, మహేష్, చరణ్, అభిమానులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి తల్లిదండ్రుల బాధ్యత అవసరం : హైమావతి

- బచ్పన్ ప్లే స్కూల్‌లో ఘనంగా ప్రీ ప్రైమరీ తల్లిదండ్రుల క్రీడో ఓరియంటేషన్ డే



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం న్యూస్)**
ప్రాథమిక స్థాయి నుండి పాఠశాలలకు వచ్చే చిన్నారుల తల్లిదండ్రులు వారి ఉన్నతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో అవసరమని హైమావతి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బచ్పన్ ప్లే స్కూల్ లో గురువారం పాఠశాల ఛైర్మన్ టి.వి.ఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో, ప్రీ ప్రైమరీ విద్యార్థుల తల్లిదండ్రుల క్రీడో ఓరియంటేషన్ డే (పరిచయాలు వివరాల) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైమవతి ముఖ్య అతథిగా హాజరై క్రీడో పబ్లిషింగ్ సమస్త ప్రింటింగ్ చేస్తున్న పుస్తకాలు ఆంగ్లం, గణితం, ఎన్విరాన్మెంటల్ సైన్స్, లాజికల్ రీజనింగ్ పాఠ్యాంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె అవగాహన గెలిపించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై ఇంటికి వచ్చిన తమ పిల్లలకు తల్లిదండ్రులుగా వారి బాధ్యతను గుర్తు ఎరిగి మరింత అవగాహన కలిగేలా వివరించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఛైర్మన్ టి .కోటిరెడ్డి మాట్లాడుతూ అకడమిక్ పాఠ్యాంశాలు, పాఠ్యాంశేతర కార్యకలాపాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు.

## వయోవృద్ధులకు ఆర్టీసీ బస్సుల్లో రాయితీ కల్పించాలి

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో వయవృద్ధులకు టికెట్‌పై రాయితీ కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో వయోవృద్ధులకు ఆర్టీసీ బస్సుల్లో కల్పిస్తున్న రాయితీ మాదిరిగానే తెలంగాణలో రాయితీ అమలయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా చూసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేశం, కోశాధికారి మురళి గౌడ్, ఉపాధ్యక్షులు లింగం గౌడ్ సభ్యులు నాగేష్, వీరారెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు

**మల్కాజిగిరి, జులై 25(నినాదం న్యూస్)**
ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఏఎస్ రావు నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కాలనీ న్యూతన కార్యవర్గ సభ్యులు కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి అవసరమైతే, సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలోని సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ నరసింహా, జె సుధాకర్, ట్రెజరర్ శ్రీనివాస్, పరమేష్ చారి, దాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు

**జిల్లా కలెక్టర్ శశాంక**

**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 25 (నినాదం న్యూస్) :**
సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు, వనమహోత్సవం, వీధి కుక్కలకు శస్త్ర చికిత్సలు, మున్సిపల్ పరిధిలో అసంపూర్తిగా మిగిలిన పనులపై మున్సిపల్ కమిషనర్‌లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలోని మున్సిపల్ పరిధిలో ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగకుండా, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలను గుర్తించాలన్నారు. అంతే కాకుండా వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఫ్లోరింగ్, ఫ్లోరైడ్ శాతాన్ని పెంచాలన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు ఏదైనా మున్సిపల్ పరిధిలో గుర్తించినట్లైతే ఆయా అధికారులు ఆ ప్రాంతాలను సందర్శించి వ్యాధులు రావడానికి గల కారణాలను తెలుకొని వైద్యాధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలు, కమ్యూనిటీ హాల్ లలో, రెసిడెన్షియల్ హాస్టల్ లలో, కాలనీలల్లో నీటి నిల్వలు లేకుండా, దోమల బెడద లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్రమం తప్పకుండా కాలనీలలో దోమల నివారణకు స్ప్రే చేయించాలన్నారు. ప్రతి మున్సిపల్ కమీషనర్ ఉదయాన్నే 7 గంటలకు ఫీల్డ్ విజిట్‌లో ఉండి,



శానిటరీ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. కాలనీలల్లో వీధి కుక్కల బెడద లేకుండా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వివిధ ఏజెన్సీలతో ఒప్పందం చేసుకుని మున్సిపల్ పరిధిలో సెంటర్లను ఏర్పాటు చేసి వీధికుక్కలకు శస్త్ర చికిత్సలు చేయించాలన్నారు. జిల్లాలో మహిళలు మహిళా శక్తి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావడానికి, మహిళలకు ఆసక్తికరమైన రంగాన్ని గుర్తించి 10 నుండి 12 లక్షల వరకు మహిళా సంఘాల ద్వారా గ్రూపుల వారిగా మహిళలను ఎంపిక చేయాలని సూచించారు. వనమహోత్సవంలో భాగంగా కాలనీలోని గేటెడ్ కమ్యూనిటి, వెల్ ఫేర్ అసోసియేషన్, కాలనీ వాసులను భాగస్వాములు చేసి, ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేపట్టాలని, అనువుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి మొక్కలు విరివిగా నాటి, మున్సిపల్ వారికి కేటాయించిన లక్ష్యాలను అధిగమించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా అటవీశాఖ అధికారులు, పిడి మెప్మా, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి శాఖలో ఈ-ఆఫీసు కార్యకలాపాలు చేపట్టాలి

ప్రతి శాఖలో ఈ ఆఫీసు ద్వారా కార్యకలాపాలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక ఈ-ఆఫీసు నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ ఫైళ్లన్ని ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్లన్ని పంపేందుకు ప్రతి ఒక్క శాఖ అలవాటు చేసుకోవాలని, అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఏర్పరుచుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఐడీలు క్రియేట్



కానీ ఎడల త్వరతగతిన ఏర్పాటు చేసుకోని కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానంలో అధికారులందరూ ట్రైనింగ్ తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,జులై 25 (నినాదం న్యూస్) :**
వర్షాకాలం నేపథ్యంలో ముంపు ముప్పుతో పాటు పరిసరాల పరిశుభ్రత విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అత్యంత పకడ్బందీగా పనులను చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. అతి ప్రధానంగా అంటు వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జోన్ పరిధిలోని మల్కం చెరువు, శిల్పారామం రోడ్డు, రోడ్ నంబర్ 45, కొత్తగూడ కూడలి, గచ్చిబౌలి, బయోడైవర్సిటీ ప్రాంతాలలో అధికారులతో కలిసి జెడ్‌సి ఉపేందర్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వరద నీరు నిలిచే ప్రాంతాలను, సెంట్రల్ మీడియాలో పచ్చదనం, నూతన మ్యాన్ హెూల్స్, పారిశుద్ధ్య చర్యలను ఆయన పరిశీలించారు. అనంతరం జడ్సీ మాట్లాడుతూ వరద నీరు అధికంగా నిలిచే ప్రాంతాలలో నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రెండు ప్రాంతాలలో అంతర్గత ట్యాంకుల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఐటీ ప్రాంతమైనందున సెంట్రల్ మీడియాలో పచ్చదనాన్ని మరింతగా పెంపొందించాలని, కొత్త రకం మొక్కలతో మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని జడ్సీ ఆదేశించారు. మురుగు నీరు నిలకుండా చర్యలు చేపట్టాలని, రోజు వారీ పారిశుద్ధ్య పనులు పూర్తయిన వెంటనే వ్యర్థాలు, చెత్తను తరలించాలని, రహదారుల పక్కన ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకూడదన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ఆయా విభాగాలు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్,



ప్రజారోగ్యానికి ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. సిబ్బంది పనితీరును అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షించాలని, విధులలో ఎటువంటి నిర్లక్ష్యం , అలసత్వం వహించకుండా చూడాలన్నారు. జోన్ పరిధిలోని ప్రధాన కూడళ్లని పరిశుభ్రతకు కేరాఫ్‌గా నిలవాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, విక్రం, ఈఈ శ్రీనివాస్, డీఈ శిరీష, వైద్యాధికారి డాక్టర్ నగేష్, డిప్యూటీ ఈఈలు, ఏఈలు ఉన్నారు.

# 345 మొబైల్ ఫోన్లు స్వాధీనం

**శేరిలింగంపల్లి,జులై 25 (నినాదం న్యూస్) :**
చోరీకి గురైన సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసిపిక్రైమ్స్ కె.నరసింహ పర్యవేక్షణలో ఐటి సెల్, సామాజిక బృందం సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఇఐఆర్) పోర్టల్‌ను ఉపయోగించి 30 రోజుల్లో 345 మొబైల్ పరికరాలను విజయవంతంగా రికవరీ చేసింది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ గురువారం యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ మాట్లాడుతూ నిత్యజీవితంలో మొబైల్ ఫోన్లు కీలకమని, ఎన్నో ముఖ్యమైన సమాచారం, జ్ఞాపకాలను కలిగి ఉంటారన్నారు. పోలీసులు రికవరీలో పట్టుదలతో ఉండాలని సూచించారు. దొంగిలించబడిన మొబైల్‌లు దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, పోగొట్టుకున్న మొబైల్‌ల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా CEIR పోర్టల్‌కి నివేదించాలని డీసీపీ సూచించారు. విజయవంతంగా మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న ఏసీపీ క్రైమ్స్ కళింగరావు, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్, ఐటీ సెల్



బృందాన్ని డీసీపీ క్రైమ్స్ అభినందించారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌లు అందుకున్నవారు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎన్‌సీఆర్పీ పోర్టల్‌లో కాని, 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# అన్ని వర్గాలకు సమన్యాయంగా తెలంగాణ బడ్జెట్

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం న్యూస్)**



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ అన్నీ వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉన్నదని, ప్రజా రంజక బడ్జెట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బడ్జెట్ లో హైదరాబాద్ నగర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించడం హర్షనీయమని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో పాటు, పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ విధ్వంస పాలన నుండి ఇప్పుడిపుడే తెలంగాణ కోలుకుంటుందని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి మరింత ఉపశమనం కలిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథాన ముందుకు సాగడానికి ఈ బడ్జెట్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించి, ప్రజారంజక బడ్జెట్ ని ప్రవేశ పెట్టిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### అన్ని వర్గాల ప్రజల ఆమోదయోగ్యమైన బడ్జెట్

- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలం బిఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ పాలన అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. పూర్తిస్థాయి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సందర్భంగా బడ్జెట్లో వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతన్నలకు పెద్దపీటం వేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. జై జవాన్, జై కిసాన్ అనే నినాదాన్ని గట్టిగా నమ్మే కాంగ్రెస్ పార్టీ మరొకసారి తమది రైతు పక్షపాత పార్టీ, రైతుల కోసం పనిచేసే పార్టీ అని తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రైతులకు పెద్దపీటం వేస్తూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా నిరూపించడం హర్షణీయమని సొంటి రెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందజేసి రైతును రాజును చేసేదాకా కాంగ్రెస్ పార్టీ నిద్రపోదని ఆయన వివరించారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

- నేడు జిల్లా వ్యాప్తంగా నిరసనలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25 నినాదం న్యూస్:**
రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని గత ప్రభుత్వ ఆనవాయితే కొనసాగింపుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్, యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు శూన్యమని, స్కిల్ యూనివర్సిటీ, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాలలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ఇంటిగ్రేటెడ్ గురుకులాలు వంటి వాటి గురించి ఊసే లేదని రేపు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు అక్బర్, కార్యదర్శి సతీష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే బడ్జెట్‌ను సవరించి విద్యా రంగానికి నిధులు పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, జిల్లా కార్యదర్శి వై సతీష్, జిల్లా కమిటీ సభ్యులు ముత్యం అరవింద్ పవన్ ప్రవీణ్ కుమార్ సిరియాల తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఏర్పాటు వేడుకల్లో కొలన్ హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 25 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరధిలోని మైసమ్మ నగర్‌లో జరిగిన బొడ్రాయి పండుగకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవానుగ్రహం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ చారీ, పిల్లి ఆంజనేయులు, వేణు గౌడ్, కళ్యాణ్, 132 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేడుకలకు హాజరవ్వాలని మేయర్ దంపతులకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఈనెల 28న జరగనున్న బోనాల పండుగ వేడుకలకు హాజరుకావాలని కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అందులో భాగంగా నిజాంపేట్,బాచుపల్లి సాయి నగర్, రాజీవ్ గృహకల్ప తదితర కాలనీ వాసులు,వివిధ సామాజిక వర్గ సభ్యులు, నాయకులు మేయర్ దంపతులను కలిసి ఈనెల 28న బోనాల నిర్వహణ,వాటి ఏర్పాట్ల గురించి చర్చించి,ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగదీష్ యాదవ్,నాగరాజ్ యాదవ్,భైండ్ల నగేశ్,ఇతర ముఖ్య సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## టెంపుల్ రమేష్ తల్లి అంత్యక్రియల్లో కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జులై 25 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారావు డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ వాస్తవ్యులు కొనతం టెంపుల్ రమేష్ తల్లి అంత్యక్రియ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ బిజెపి నేత రావుల శేషగిరి హాజరైనారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు రావుల శేషగిరి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మెదడు వ్యాపు నివారణకు జేఈ వ్యాక్సినేషన్

- ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వన్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతిని జులై 25 నినాదం న్యూస్ :**
జిల్లా పరిధిలోని 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెదడువాపు వ్యాధి నివారణకు జేఈ వాక్సినేషన్ ప్రారంభించడం జరిగిందని, వికారాబాద్ మండలం సిద్దులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పాల్వన్ కుమార్ తెలిపారు. నవాబ్ పేట్, బంట్వారం, మోమిన్ పెట్, పట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు, జిల్లాలో 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాక్సినేషన్ చేయబడుతుందని ఒక సంవత్సరం నుండి నాలుగు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో, ఐదు సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు పాఠశాలలో వాక్సినేషన్ వేయబడుతుం దన్నారు. వ్యాక్సినేషన్ కార్యక్రమం 25 తారీకు నుండి వచ్చేనెల 15 వరకు నిరంతరంగా కొనసాగుతుందని జిల్లాలోని 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాక్సినేషన్ వేయించడానికి వైద్య ఆరోగ్యశాఖ కృషి చేస్తుందన్నారు. కావున తల్లిదండ్రులు అందరూ వారి పిల్లలకు వ్యాక్సినేషన్ వేయించి, మెదడువాపు వ్యాధికి గురికాకుండా వైద్య ఆరోగ్యశాఖకు అందరు సహకరించాలని వారు తెలియజేశారు.

## పల్లె దవాఖానకు ఫ్రిడ్జ్ వితరణ

**కారేపల్లి,జులై 25 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి పల్లె దావాఖానకు దాతలు గురువారం ఫ్రిడ్జ్ వితరణ చేశారు. విశ్వనాథపల్లికి చెందిన వడ్డె వెంకయ్య, తులిశమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు, కూతుర్లు కలిసి రూ.12 వేల విలువైన ఫ్రిడ్జ్‌ను మండల వైద్యాధికారి డాక్టర్ బి సురేష్‌కు అందజేశారు. పల్లె దావాఖానకు ఫ్రిడ్జ్ లేకపోవటంతో మందుల నిల్వకు వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న దాతలు పల్లెదావఖాన కు ఫ్రిడ్జ్ ను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ.. గ్రామస్తులు సాయంతో ప్రజలకు మరింత వైద్య సేవలు అందించ టానికి వీలు ఉంటుందన్నారు. విశ్వనాథపల్లి గ్రామస్తుల సహకారం, దాతృత్వం మరవలేనిదన్నారు. వడ్డె వెంకయ్య, తులిశమ్మల జ్ఞాపకార్థం స్వచ్ఛంధ కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో భద్రయ్య, వైద్యురాలు డాక్టర్ మహేశ్వరి, ఏఎన్ఎం అంజలి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్ నాయక్, దాతలు వడ్డె చిన్న రామయ్య, వల్లభినేని ప్రభాకర్, దమ్మాలపాటి ప్రభాకర్, ముత్యాల వెంకటప్పారావు, నల్లమోతు వెంకటేశ్వర్లు, వడ్డె పద్మావతి, దమ్మాలపాటి సీతమ్మ, నల్లమోతు లక్ష్మి, ముత్యాల రాజమ్మ, వల్లభినేని హైమావతి, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దామెరతోగు ఎన్ కౌంటర్ ప్రభుత్వ హత్య

### - మావోయిస్టు కార్యదర్శి ఆజాద్ వెల్లడి

**మణుగూరు జూలై 25( నినాదం న్యూస్) :**
ములుగు భద్రాద్రి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో అడవుల్లో జరిగిన దామరతోగు ఎన్ కౌంటర్ రాష్ట్ర ప్రభుత్వ హత్యని సిపిఐ మావోయిస్టు పార్టీ కార్యదర్శి ఆజాద్ వెల్లడించారు. గురువారం విలేకరులకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన వెల్లడించారు. ఈ ఎన్కౌంటర్ కి ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని వెంటనే దాడులను ఆఫ్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై మావోయిస్టు పార్టీని నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంకుశ పోరాటాలు తో అడవులను జల్లెడ పడుతున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల కాలంలో బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న విప్లవకారులను హతమారుస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రాంతంలోని గుండాల మండలం దామరతోగు అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం 6 గంటలకు జరిగిన ఎన్కౌంటర్లో ములుగు జిల్లా బుద్ధారం గ్రామానికి చెందిన కామ్రేడ్ నల్లమారి అశోక్ అలియాస్ విజయేందర్(34) అమరుడు అయ్యాడు అని దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని. విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు కవులు కళాకారులు ఈ ఎన్కౌంటర్కి నిరసన తెలపాలని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను సత్కరించిన ఉర్దూ జర్నలిస్టులు

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 25(నినాదం న్యూస్)**



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను గురువారం ఉర్దూ జర్నలిస్టులు అయన కార్యాలయంలో కలుసుకొని, శుభాకాంక్షలు ప్రకటిస్తూ శాలువా కప్పి సత్కరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన ఒక వినతి పత్రాన్ని కలెక్టర్‌కు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా కొనసాగుతున్నప్పటికీ చాలా కాలం నుండి నిర్లక్ష్యానికి గురవుతూ వస్తున్న విషయాన్ని పేర్కొంటూ ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని ఉర్దూ జర్నలిస్టులు వినతి పత్రంలో పేర్కొన్నారు. రెండవ అధికార భాషగా తెలంగాణలో కొనసాగుతున్న ఉర్దూ భాషలో ప్రభుత్వ కార్యాలయాల బోర్డు మీదా రాయక పోవటాన్ని ప్రస్తావిస్తూ ఈ తప్పి దనాన్ని సరిచేయలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తెలుగు భాష మాధ్యమంలో వస్తున్న పత్రికలకు, చానళ్ళకు ఇస్తున్న విధంగా అక్రిడేషన్లను ఉర్దూ పేపర్లకు, చానళ్లకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉర్దూ మీడియాకు కేవలం ఒక్కొక్క అక్రిడేషన్ ఇచ్చి, అసమానత ప్రదర్శిస్తున్నారని వాపోయారు. తమ డిమాండ్లపై దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన ఉర్దూ జర్నలిస్టులలో యండి. జవ్వాద్ అహ్మద్ (ఎతే మాద్), మజహర్ (మున్సిఫ్), ఇమ్రాన్ (రహ మానే దక్కన్), సయ్యద్ సాబీర్ (సియాసత్), యండి. ఇంతి యాజ్ (సహారా) ఎస్కే. జాని పాష (రూలింగ్ టీవీ) తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం : జిఎం



**ఇల్లందు,జూలై25(నినాదం న్యూస్):**
పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యమని ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్ అన్నారు. గురువారం నాడు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఏరియాలో వృక్షరోపన్ అభియాన్-2024,వన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ర్జెకే5 ఉపరితల గనిలో నిర్వహించిన కార్యక్రమానికి ఏరియా జియం జాన్ ఆనంద్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధులుగా ఇల్లందు ఎఫ్‌డీఓ వెంకన్న, డిఎస్పీ చంద్రభాను, మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి విచ్చేసి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నల్ల నేలపై మొక్కలు నాటి బొగ్గు రంగం ప్రతి ఏటా తమ ఉత్పత్తి ఉత్పాదకతను పెంచుతుందని, మైనింగ్ యొక్క పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమీపంలో నివసించే ప్రజలకు సులభంగా జీవించడంతోపాటు మెరుగైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. గనులలో,ప్లాంటేషన్,అవెన్యూ ప్లాంటేషన్,వృక్ష జంతుజాలం పునరుద్ధరణ వంటి కార్యకలాపాల ద్వారా మైనింగ్ ప్రాంతాలలో పచ్చదనాన్ని మెరుగుపరచడం కొరకు బొగ్గు కంపెనీలు కీలక పాత్ర పోషిస్తునాయన్నారు. యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య,ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు,డిజియం(పర్సనల్) జి.వి మోహన్ రావు,పర్యావరణం ధనుంజయ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్,గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్,ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు పాల్గొనారు.

## 25వ రోజుకు చేరిన ఫలహార దీక్ష

**ఆళ్లపల్లి జూలై 25 నినాదం న్యూస్**



ఓల్డ్ పెన్షన్ స్కీం ,టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఎస్జిటిలకు ఓటు హక్కు కోసం 108 రోజులపాటు చేస్తున్న ఫలహార దీక్ష 25వ రోజులు విజయవంతంగా పూర్తి చేసుకొని నేడు 26వ రోజుకు చేరుతుందని ఎంపీపీఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా తెలిపారు. జూలై 1వ తేదీన ప్రారంభమైన ఈ దీక్ష జూలై 25వ తేదీకి 25 రోజులు పూర్తయిందని జూలై 26 తేదీ నుంచి ఆగస్టు 19వ తేదీ వరకు దీక్ష రెండో దశలోకి చేరుతుందని పాషా తెలిపారు. మొదటి 25 రోజులు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం ఫలాహారంతో ముగిసిందని, రెండవ 25 రోజులు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం ఫలాహారంతో ముగుస్తుందని వారు తెలిపారు. దీక్షకు అన్ని వర్గాల మద్దతు లభిస్తుందని 108 రోజులు పూర్తయ్యే లోపల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

## జాతరలో దుకాణాల వేలం పాట

### - దసరా పండుగ.. అమ్మవారికి ఆదాయం షురూ
### - కోట మైసమ్మ జాతరలో దుకాణాల వేలంపాటలు

**కారేపల్లి, జూలై 25 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మతల్లి దసరా పండుగ సందర్భంగా జాతరలో ఏర్పాటు చేయనున్న దుకాణాలకు గురువారం వేలం పాటలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమత ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేలం పాటలో మిఠాయి అమ్ముకునేందుకు నాగరాజు రూ.1,42,000,పుట్నాలు పేలాలు అమ్ముకొనుటకు వెంకన్న రూ. 41 వేలు, ఐస్ క్రీమ్ అమ్ముకునేందుకు లక్ష్మీ రూ. 30 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండకింది వేణుగోపాలచార్యులు, సిబ్బంది గణితి నారాయణ, మూడ్ మోహన్ చౌహన్, పర్స సాయి మాజీ సర్పంచ్ బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.



వేలం పాటలు నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది

# ఏజెన్సీలో తుపాకుల మోత



### ఉలిక్కిపడ్డ గిరిజన గ్రామాలు - దశాబ్ద కాలం తర్వాత ఎన్‌కౌంటర్

**మణుగూరు జూలై 25( నినాదం న్యూస్) :**
భద్రాద్రి ములుగు జిల్లాల సరిహద్దు నున్న ఏజెన్సీ ప్రాంతంలో గురువారం ఉదయం తుపాకులు మోతతో దద్దరిల్లిపోయింది. దామరతోగు దట్టమైన అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్‌తో ఒక్కసారిగా ఏజెన్సీ ప్రాంతాలన్నీ ఉలిక్కిపడ్డాయి. దశాబ్ద కాలం తరువాత పోలీసులకు మావోయిస్టు నక్సలైట్లకు మధ్య జరిగి ఎదురుకాల్పులతో మావోయిస్టు లేబరేషన్ గెరిల్లా సభ్యుడు నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ మృతితో మళ్లీ ఏజెన్సీ ప్రాంతం అంతా అలజడి మొదలైంది. ఒకప్పుడు మావోయిస్టులకు పురిటిగడ్డగా ఉన్న ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం మొత్తం రక్త మోడీ ఎప్పుడు చూసినా ఎక్కడ చూసినా నిత్యం ఎదురుకాల్పులు ఎన్ కౌంటర్లతో కాలం గడిపిన ఏజెన్సీ వాసులకు, విరామం దొరికింది. మరల దామర్‌తో దగ్గర జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నక్సలైట్ మృతి చెందడం ఏజెన్సీ వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. దశాబ్ద కాలం క్రితమే తమ పురిటిగడ్డను వదిలేసి మావోయిస్టులు ఇతర రాష్ట్రాల్లో స్థిరపడి అనేక ఉద్యమాలు చేసి ఉద్యమ నేతలు అంతా నేలకొరిగారు. మావోయిస్టు పార్టీకి ఒకప్పుడు ఉత్తర తెలంగాణ పెద్దన్న పాత్ర పోషించింది. ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా నడిపించిన ఘనత ఉత్తర తెలంగాణ మావోయిస్టు అగ్రనేతులే. ఉద్యమం సిద్ధాంతాలు దారి తప్పాయి పెద్దన్న పాత్ర పోషించే వారు లేరు. పాత తరం నాయకులంతా లొంగుబాట్లతో ఎన్‌కౌంటర్లతో పార్టీకే దూరమయ్యారు. ఇప్పుడు పార్టీ అంతా కొత్త రక్తం యువకులను రంగంలోకి దింపుతూ దశ దిశ లేని మార్గాలతో పయనిస్తూ భారీ ఎత్తులో మావోయిస్టు పార్టీ నష్టపోయింది. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు నేతలే పురిటి గడ్డగా ఉన్న ఉత్తర తెలంగాణపై అడుగు మోపిన తొలి అడుగులోనే పార్టీకి భారీ నష్టం జరిగిపోయింది. ఈ సంఘటనతో ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే నక్సల్స్ టార్గెట్ నేతలు అధికార పార్టీ నాయకులు సురక్షిత ప్రాంతాలైన పట్టణ ప్రాంతాలకు వెళ్ళుచున్నారు. మరల పాత రోజులు వచ్చాయని పోలీసులు తుపాకులు మోత బూట్ల శబ్దాలతో ఏజెన్సీ గ్రామాల్లో మొదలైంది. దశాబ్ద కాలంగా ప్రశాంత జీవితం గడుపుతూ పల్లె ప్రాంతాల్లో స్థిరపడిపోయిన టార్గెట్ నేతలంతా మరల ప్రమాదంలో పడినట్లు అయింది. చాప కింద నీరులా ఉత్తర తెలంగాణలో వ్యాప్తి చెందిన మావోయిస్టు పార్టీకి ఈ ఎన్‌కౌంటర్‌తో భారీ ఎదురు దెబ్బ తగిలింది. గెరిల్లా పోరాటం చేసేందుకు లిబరేషన్ ఆర్మీ దళాలకు చెందిన నక్సల్స్ తెలంగాణ గడ్డపై మొదటిసారిగా కాలు మోపిన మావోయిస్టు పార్టీకి భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఈ ఎన్‌కౌంటర్‌తో మళ్లీ మావోయిస్టు పార్టీ ప్రమాదంలో పడిపోయింది. ఏజెన్సీలో ఉన్న సానుభూతిపరులంతా జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మాజీలంతా ప్రజాజీవనంలో కలిసి తిరుగుతూ రాజకీయ పోరాట ఉద్యమాల్లో ఉంటున్నారు. మావోయిస్టు పార్టీకి సహకరించేవారు లేకపోవడంతో గుత్తి కోయ ఆదివాసి గిరిజన గూడెలను అనుసంధానం చేస్తూ చేసే మావోయిస్టు గెరిల్లా ఆర్మీ పోరాటం కి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది.

**వారోత్సవాలకు ముందే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ**

ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు జరిగే సిపిఐ మావోయిస్టు ఆవిర్భావ వారోత్సవాలకు ముందే ఉత్తర తెలంగాణ ప్రాంతమైన భద్రాద్రి ములుగు జిల్లా సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్‌తో మావోయిస్టు పార్టీకి పురిటిలోనే ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది. మావోయిస్టు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ గెరిల్లాకు చెందిన ఉద్యమాన్ని నడిపేందుకు చేసిన వ్యూహం బెడిసి కొట్టింది. కొత్తతరం నేతలతో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అడుగుపెట్టిన మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను పెంచడంతో గిరిజన గుడాలన్నీ ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని గూడాలన్నీ భయంతో వణికి పోతున్నాయి. మావోయిస్టు పార్టీకి ఉద్యమ తీరు ప్రశ్నార్థకంగా మారింది. పాత సానుభూతిపరులను దగ్గర చేసుకునేందుకు చేసిన ప్రయత్నం కూడా విఫలమైనట్లు తెలుస్తోంది.

## సింగరేణిలో వన మహోత్సవం



**మణుగూరు జూలై 25( నినాదం న్యూస్) :**
మణుగూరు సింగరేణి కాలరీస్‌లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సింగరేణి అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు గురువారం భారీగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామ చందర్ మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు అని తెలిపారు. మణుగూరు పరిసర ప్రాంతాలైన వృక్ష రోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సింగరేణి ఓసి టు ప్రాంతాల్లో భారీగా మొక్కలు నాటడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సకల జీవకోటి గతం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని హరిత వికాసంతో మానవ జీవితం ముడిపడి ఉంటుందని ఆయన అన్నారు. చెట్లు ఎన్ని రకాలుగా మేలు చేస్తాయి అంటే మనం నాటిన మొక్కలే అందించే అనేక రకాల సేవలు ఉన్నాయని అందులో కాలుష్య నివారణ విరివిగా వర్షపాతం పెంచడం గాలి కాలుష్యం వాటి బారిన పడకుండా చెట్లు రక్షిస్తాయి అని అన్నారు. చెట్లు పెంచడం వలన వర్షాలు అధికంగా పడి మానవ అవసరాల కోసం త్రాగునీరు సాగునీరు నీటి సమస్యను తీర్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్క మానవుడు సామాజిక బాధ్యతగా చేపట్టాలని అప్పుడే ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆయన అన్నారు. నేటి ప్రపంచంలో పారిశ్రామిక కరుణతో కాలుష్యం విరివిగా పెరిగిపోయి అనేక రోగాలకు బాధ్యులమైతున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. మొక్కలు పెంచడం వలన స్వచ్ఛమైన గాలి నీరు లభ్యమవుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మణుగూరు పట్టణంలోని 20 వేల మంది జనాభా ఉన్నారని దీని కనుగుణంగా సుమారు 5000 మొక్కలు పెంచాలని ఆయన ప్రజలకు కూడా విజ్ఞప్తి చేశారు. ఓసి ఫోర్ ప్రదేశంలో సుమారు 1000 మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



## విద్యార్థులు సాంకేతిక అంశాలపై ఆసక్తి పెంచుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ముజుమిల్ ఖాన్

**ఖమ్మం, జూలై 25, ( నినాదం న్యూస్):**
పాఠశాల స్థాయి విద్యార్థులలో వైజ్ఞానిక సాంకేతిక అంశాలపై ఆసక్తిని పెంచడం, విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు పెంపొందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇన్స్పైర్ మానక్" అవార్డులను అందజేస్తుందని, విద్యార్థుల ఆలోచనలకు ఇది ఒక వేదికగా వుంటుందని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఇన్స్పైర్ మానక్‌కు సంబంధించిన ప్రచార గోడ పత్రులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదివే 6 -10వ తరగతి విద్యార్థుల నుంచి తప్పనిసరిగా ఐదు నామినేషన్లు పంపించి, విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గణిత, సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25 సంవత్సరానికి గాను, "ఇన్స్పైర్ మానక్" అవార్డులకు జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, విద్యార్థులు తమ సృజనాత్మకమైన ప్రాజెక్టులను ఆన్లైన్లో నమోదుచేయడానికి గాను ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్ కచ్చితంగా ఏర్పాటుచేసి విద్యార్థుల ఆలోచన ఆధారంగా, వాటిలో ఐదు అత్యున్నతమైన ప్రాజెక్టు ఆలోచనలు ఎంపికచేసి సెప్టెంబర్ 15 తేదీ వరకు విద్యార్థుల ప్రాజెక్ట్ వివరాలను www.inspireawards-dst-gov.in వెబ్సైట్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ పాఠశాల లాగిన్ ద్వారా గడువు తేదీలోపు (15సెప్టెంబర్, 2024) నమోదు చేయాలని ఆయన తెలిపారు. అవార్డుకు ఎంపికైన ప్రతి విద్యార్థి ప్రదర్శనలో తమ ప్రాజెక్టు తయారికిగాను పదివేల రూపాయలు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా జాతీయస్థాయికి ఎంపిక అయినట్లయితే 20 వేల రూపాయల వరకు ప్రాజెక్టును మెరుగుపర్చుటకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ నిధులను కేటాయిస్తుందని కలెక్టర్ అన్నారు. ఇన్స్పైర్-మనాక్ అవార్డ్ ఆన్లైన్లో నమోదు చేసే విషయంలో సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్ ను 9440354528 చరవాణి ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సైన్స్ అధికారి జగదీశ్వర్, ఇన్స్పైర్-మనాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## నమ్మకమే బ్యాంకుల అభివృద్ధికి మూలం

### కెనరా బ్యాంకు జిఎం చంద్రశేఖర

**ఖమ్మం జూలై 25, (నినాదం న్యూస్):**
బ్యాంకింగ్ రంగంలో రాణించాలంటే కస్టమర్లకు సరైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర అన్నారు. గురువారం కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా మన బ్యాంకు పై నమ్మకంతో వచ్చిన ప్రతి కస్టమర్ మనకి దేవుడు లాంటి వారని, వారి మన్నలను మనం పొందిన నాడే బ్యాంకు పురోభివృద్ధికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నేడు సమాజంలో అనేక రకాల బ్యాంకులు వస్తున్నాయని కొన్ని నిలతొక్కుకుంటే మరికొన్ని కనుమరుగవుతున్న సంగతి మనం చూస్తున్నామన్నారు. ఖమ్మం మెయిన్ బ్రాంచ్ నందు ఉద్యోగులు, సిబ్బంది నిత్యం కస్టమర్లకు తగు సహాయ సహకారాలు అందించడం వలన మాత్రమే 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి అయ్యిందన్నారు. ఏజీఎం మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ఖమ్మం అత్యంత పెద్ద నగరం అని ఇక్కడ వ్యాపారులు కానీ కార్మికులు, కానీ రైతులు కానీ చాలా నమ్మకంతో బ్యాంకులకు వస్తా అన్నారు. తాను వారంలో ఒక రోజైనా ఈ బ్యాంకుకు వస్తానని ఇక్కడ సిబ్బంది ఖాతాదారులతో ఎంతో మెలకువగా ఉంటారని, ఖాతాదారులు సైతం ఈ బ్యాంకు తమ బ్యాంకు అనే విధంగా సిబ్బంది ప్రవర్తిస్తారు అన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది పనితీరు వారు ఖాతాదారుల తో పెట్టుకునే సంబంధాలు బ్యాంకుల అభివృద్ధికి నిచ్చెనల పనిచేస్తాయి అన్నారు. కార్యక్రమంకు ముందు కొన్ని దశాబ్దాలుగా బ్యాంకులో ఖాతాను ప్రారంభించి నేటి వరకు ఎన్ని బ్యాంకులు వచ్చినప్పటికీ ఇదే బ్యాంకులో కొనసాగుతూ ఉన్న అనేక మందికి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ సందర్భంగా సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. చీఫ్ మేనేజర్ పడదయ్య హీరేమత్, సీనియర్ మేనేజర్లు రమ్య రెడ్డి జి నాగేశ్వరరావు విజయ చంద్ ఆర్ వెంకటేష్ మేనేజర్లు ఎర్రయ్య, బి రాజు, రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.







## ఇల్లందులో ఆశాడ-శ్రావణ మాస బోనాల వేడుకలు

### - బోనమెత్తిన శివశక్తి సారయ్య
### - ఊరేగింపును ప్రారంభించిన మడత



**ఇల్లందు,జూలై25(నినాదం న్యూస్):**
పట్టణంలో గురువారం ఆశాడ-శ్రావణ మాస బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఊరేగింపులో స్వయంగా బోనమెత్తి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ బోనాల ఊరేగింపుని ప్రారంభించి శివశక్తులతో కలిసి అదిరిపోయే చిందులేశారు. పోతురాజుల విన్యాసాలు,శివసత్తుల పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా చెరువుకట్ట పెద్దమ తల్లి గుడికి వెళ్లి ప్రదక్షిణలు చేశారు.అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## సూర్యతండా పాఠశాలలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై 25 (నినాదం న్యూస్):**
తాతయ్య మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ చిన్నారులు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు గురువారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కారేపల్లి మండలం, సూర్య తండా యుపిఎస్ పాఠశాలలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు చందావత్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పుట్టినరోజు సంబరాలు జరిపారు. విద్యార్థులు అంతా సందడిగా కేక్ కట్ చేసి చాక్లెట్లు తినిపించుకున్నారు. పుట్టినరోజు వేడుకలతో పాఠశాల, గ్రామ వీధులు సందడిగా మారాయి. అనంతరం చందావత్ వినోద్ నాయక్ పాఠశాలలో చదివే పిల్లలకు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మావతి రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చందావత్ హరిదాస్, ఆంగోత్ రవి (ఠాగూర్), చందవత్ చందులాల్, చందావత్ రవి,మాలోత్ చింటూ, చాందవత్ రాహుల్, భానోత్ మంగీలాల్, యువకులు అభిమానులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ రైతులకు అందేలా చర్యలు చేపట్టాలి

### - వివి పాలెం సోసైటీలో రికార్డు తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, జూలై 25, ( నినాదం న్యూస్):**
ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికీ వాటి ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రఘునాధపాలెం, వి. వెంకటాయపాలెంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. రుణమాఫీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ రుణమాఫీ జరిగిన రైతులందరి రుణాలు త్వరితగతిన రెన్యూవల్ చేయాలని, రుణ మాఫీ ఫలాలు సంబంధిత రైతులకు అందేలా చూడాలని అన్నారు. 2018 సంవత్సరం కట్ ఆఫ్‌గా, 2023 వరకు అవుట్ స్టాండింగ్ లోన్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులతో ఇంటరాక్ట్ అవ్వాలని, ఎంతమందికి మొదటి విడతలో రుణమాఫీ అయింది, ఎంతమంది డబ్బులు తీసుకున్నది, రానివారికి కారణం వివరించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, రఘునాధపాలెం మండల వ్యవసాయ అధికారి భాస్కర రావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో మూడు ఇళ్లలో చోరీ



**జగిత్యాలజూలై 25(నినాదం న్యూస్) :** జగిత్యాల పట్టణంలోని 6 వార్డు గోవిందపల్లిలో బుధవారం మధ్య రాత్రి మూడిళ్లలో గుర్తు తెలియని దొంగలు చొరబడి నగలు నగదు ఎత్తుకుపోయారు.బాధితుల కథనం ప్రకారం మేడ పైన ఉన్న బెడ్రూంలో నిద్రించగా కిందనున్న హాల్లో ఉన్న బీరువాలో దాచిన దాదాపు 15 తులాల బంగారంతో పాటు నాలుగున్నర లక్షల రూపాయలు దొంగలు ఎత్తుకు వెళ్ళినట్లు ఎదురుగట్ల సతీశ్ తెలిపాడు. మరో ఇంటిలో యజమాని లేకపోవడంతో పాటు యజమానుని అక్కడ నగదు, నగలు అందుబాటులో ఉంచకపోవడంతో నగలు, నగదు ఏమి పోనప్పటికి నాలుగు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి, నాలుగు సీసీ కెమెరాలు, సిసి కెమెరా డివిడి, వైఫై రూటర్ ను ఎత్తుకుపోయారు. అదే కాలనీలో అద్దె ఇంటిలో ఉంటున్న మహిళా డాక్టర్ గదికి తాళం వేసినట్లు విధులకు వెల్లింది గమనించిన దొంగలు ఆమె హ్యాండ్ బ్యాగులో ఉన్న 2000 రూపాయల నగదును ఎత్తుకుపోయారు.బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అయితే జగిత్యాల పట్టణంలో గత కొద్దిరోజులుగా దొంగతనాలు జరుగుతున్న పోలీసుల నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

## చెక్ డ్యాంకు మరమ్మతులు చేసి నీటి వృధాను అరికట్టాలి

### -యూత్ కాంగ్రెస్ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్



**జమ్మికుంట, జూలై 25 (నినాదం న్యూస్):**
వీణవంక మండలంలోని లస్మక్క పల్లి చెక్ డాం కు వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృధా ను అరికట్టాలని కాంగ్రెస్ యూత్ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ కోరారు. వీణవంక రైతుల సంక్షేమం కోసం సాగు నీటిని వృధా చేయవద్దని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు కోట్ల పైచిలుకు నిధులతో వీణవంక వాగుపై లసుమ్మక్కపల్లి గ్రామం వద్ద చెక్ డ్యామ్ ను నిర్మించారని ఆయన తెలిపారు. చెక్ డాం కట్టకు గండిపడి గత సంవత్సర కాలంగా నీరు వృధాగా పోతుందని నీరు వృధాగా పోవడంతో పాటు వరదకు 5 ఎకరాల సాగు భూమి కొట్టుకుపోయిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చెక్ డాం కట్టిన కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టి సారించి మరమ్మతులకు చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలి అని ఆయన కోరారు.

## జనరంజక బడ్జెట్, అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత

### -కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్

**కరీంనగర్, జులై 25(నినాదం న్యూస్ ):**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురువారం సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ జనరంజకంగా ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్త్రీశిశు సంక్షేమం,ఎస్సి ,ఎస్టీ మైనారిటీలతో పాటు బిసిల సంక్షేమానికి పెద్ద పీట వేశారని వ్యవసాయరంగంతో పాటు గ్రామీణాభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గృహజ్యోతి గ్యాస్ సబ్సిడీకి నిధులు కేటాయించారని అన్ని వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఈ బడ్జెట్ నిదర్శనం అని నరేందర్ రెడ్డి అన్నారు.

## ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి

- పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అక్రమ ఇసుక రవాణా పేకాటపై ఉక్కు పాదం మోపాలి
- హుజురాబాద్ ఏసిపికి పలు సూచనలు చేసిన సిపి అభిషేక్ మోహంతి

**జమ్మికుంట, జూలై 25 (నినాదం న్యూస్):**



కరీంనగర్ కమీషనరేట్ పరిధి లోని హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని గురువారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు.ఏసీపీ కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్షించారు వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు . త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా డివిజన్ పరిధి పోలీస్ స్టేషన్ లోని అధికారుల ద్వారా ప్రజల్లో అవగాహనా పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.అక్రమ ఇసుక రవాణా , పి డి ఎస్ బియ్యం , పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం మొదలగు వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమం లో హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పాడిపంటలకు లోటు లేకుండా ప్రజల సుభిక్షంగా ఉండాలి : జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, జులై 25(నినాదం న్యూస్):**



ఆషాడ మాసం బోనాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని ఏసికొని గుట్ట ప్రాంతంలోని అమ్మవారికి సమర్పించిన బోనాల ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండాలని పాడి పంటలకు లోటు లేకుండా కోరుట్ల నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో జువ్వాడి కృష్ణారావు తో పాటు స్థానిక వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవీ ప్రభాకర్, ఎంభేరి నాగభూషణం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం

- కాళేశ్వరం ప్రాజెక్ట్ కారణంగానే దేశానికే తెలంగాణ ధాన్య భండాగారంగా మారింది.
- ఎండిపోతున్న ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ సహా అన్ని రిజర్వాయర్లను నింపాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకే మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చాం
- మాజీ మంత్రి కేటీఆర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఏంఎల్ఏ



కరీంనగర్, జులై 25(నినాదం న్యూస్ )
మేడిగడ్డ సందర్శనలో భాగంగా ఏంఎల్ఎల్ ఏ బృందం కరీంనగర్ లో ఈ రోజు ఎల్ఎండీని సందర్శించిన తర్వాత మీడియా తో కేటీఆర్ మాట్లాడుతూ,ఏటా వృథాగా పోతున్న వందల టీఎంసీల నీళ్లను ఒడిసి పట్టేందుకే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ చేపట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరం ప్రాజెక్ట్. అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ కారణంగానే దేశానికే తెలంగాణ ధాన్య భండాగారంగా మారింది.పంజాబ్, హర్యానా ను తలదన్ని నీటి సమృద్ధిని సాధించటంతో వ్యవసాయ విస్తరణ జరిగింది.మేడిగడ్డ లో జరిగిన చిన్న సంఘటనను భూతద్దంలో చూపి కాళేశ్వరంను విఫల ప్రాజెక్ట్ అని చూపే ప్రయత్నం చేశారు. ఎనిమిది నెలలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్షలాది మంది రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. సరిగ్గా గతేడాది ఇదే రోజు ఎల్ఎండీలో 12 టీఎంసీలకు పైగా నీళ్లు ఉండే. పంపింగ్ సరైన సమయంలో చేసి ఎల్ఎండీ పూర్తి కెపాసిటీని నింపి రైతులకు భరోసా ఇచ్చాం. ఈ ఏడాది 45 శాతం వర్షపాతం తక్కువ నమోదైంది. కానీ ఇప్పటి వరకు పంపింగ్ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు.మేడిగడ్డ వద్ద లక్షల క్యూసెక్కుల నీళ్ల కిందికి వృథా పోతుంటే ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకే నీటి పంపింగ్ పై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే మేము ఈ కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శనకు బయలుదేరాం. ఎండిపోతున్న ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ సహా అన్ని రిజర్వాయర్లను నింపాలని కోరుతున్నాం. రాజకీయపరమైన కక్షతో మీరు పంపింగ్ స్టార్ట్ చేయకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తర్వాత ఈ ప్రభుత్వం వర్షం తక్కువ పడిందంటూ, వర్షాలు లేవంటూ సాకులు చెప్పి రైతులకు, ప్రజలకు నష్టం చేసే ప్రయత్నం చేసే అవకాశం ఉంది.కన్నెపల్లి దగ్గర పంప్ ఆన్ చేస్తే మొత్తం రిజర్వాయర్లు నిండుతాయి. మొత్తం రిజర్వాయర్లలో 140 టీఎంసీ లకు గాను 35 టీఎంసీలు కూడా నిండి లేదు. మేడిగడ్డ నుంచి పెద్ద ఎత్తున నీటిని పంపింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది. మల్లన్న సాగర్ లో 50 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్ లో 15 టీఎంసీలు నింపితే ప్రజలకు మంచి నీటిని ఇబ్బందులు కూడా ఉండవు.కానీ ఇవ్వన్నీ పక్కన బెట్టి కేసీఆర్ బద్నాం చేసే కుట్ర చేస్తున్నారు. మేడిగడ్డ ఏదో కొట్టుకుపోతుందని, లక్షల కోట్లు నీటి పాలు అయ్యాయంటూ 8 నెలలుగా మీరు చేసిన ప్రచారం వట్టిదేనని తేలిపోయింది. ఎండుతున్న రిజర్వాయర్లు, మండుతున్న రైతుల గుండెల పరిస్థితిని ఈ శాసనసభ సమావేశాల్లోనే ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకే మా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చాం. నీటి పంపింగ్ ఎందుకు చేయటం లేదంటూ రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం. పది లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని మేడిగడ్డ ఠీవిగా నిలబడింది. రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల జీవితాలతో చెలగామటం ఆడవద్దని సీఎం కి విజ్ఞప్తి చేస్తున్నా.వాతావారణం అనుకూలిస్తే అన్ని బ్యారేజ్ లను సందర్శిస్తాం. ఎండుతున్న రిజర్వాయర్లు, రైతుల వెతలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు మీడియా కూడా ఈ అంశానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ ఏంఎల్ఏ లు, సునీత లక్ష్మరెడ్డి, సబితా ఇంద్ర రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, ఏంఎల్ఏ గంగుల కమలాకర్, మల్లారెడ్డి,ఏంఎల్ సి రమణ, బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు కార్పొరేటర్స్, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- నాణ్యమైన విద్యను అందించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల జూలై 25(నినాదం న్యూస్):** విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్, బి,సత్య ప్రసాద్ అన్నారు.ఈ సందర్భగా 8,9, 10,తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , బైలజీ, భౌతిక శాస్త్రం. విద్యార్థులకు గణితం, సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలని ఆదేశించారు. ఇప్పటి నుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను అడిగి పాటలు సరిగ్గా చెబుతున్నారు లేదా అని తెలుసుకున్నారు. ఈసారి ఇంటర్మీడియట్ విద్యార్థులు జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరగాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. శుభ్రమైన తాగునీరు కూడా అందించాలని తెలిపారు.పాటశాల ఆవరణలోని , పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోనీ, చేయాలని తెలిపారు.పాఠశాలలోని ఉపాధ్యాయురాల, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక, సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ మధు సుదన్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంపై పోరాడండి

**జమ్మికుంట, జూలై 25 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన గురువారం జమ్మికుంటలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరంగా పోరాడని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.మరో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే కార్యచరణ రూపొందించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. పట్టణంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై పట్టణ కమిటీ సమిష్టిగా ఉద్యమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే మున్సిపల్ ఎన్నికల నాటికి పట్టణంలో పార్టీని బలోపేతం చేసి మున్సిపాలిటీని కైవాసం చేసుకునే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేస్తున్నటువంటి పట్టణ కమిటీని సంపత్ రావు అభినందించారు. ఈ కార్యవర్గ సమావేశంలో అనేక సమస్యలపైన చర్చించిన అనంతరం ప్రజా సమస్యలపైన ప్రజల పక్షాన ఉద్యమించాలని తీర్మానం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరా చారి, ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, కోరే రవీందర్, ఠాగూర్ రాజేష్, పల్లపు రవి, దొంతుల రాజకుమార్, కొలకని రాజు, మోతే స్వామి, తూడి రవిచందర్ రెడ్డి, ఇటుకాల స్వరూప ఎదులాపురం అశోక్, కొమ్ము అశోక్, పత్తి జనార్ధన్ రెడ్డి, గండికోట సమ్మయ్య, మోడెం రాజు, ఠాగూర్ రాకేష్, బల్సుకూరి రాజేష్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రాము, గర్రెపల్లి నిరూపారాణి, ఎండి రజియా, ఇల్లందుల శ్రీనివాస్, ఏ రామస్వామి, బూత్ అధ్యక్షులు బూతు ప్రధాన కార్యదర్శు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికే దిక్సూచి తెలంగాణ బడ్జెట్

**కరీంనగర్, జులై 25(నినాదం న్యూస్ ):**



రెండు లక్షల 91,159 కోట్లతో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జనరంజకమైన బడ్జెట్ ను రూపొందించి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని తెలిపారు. గురువారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో రాజేందర్ రావు దీనిపై స్పందించారు.రైతును రాజు చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి బడ్జెట్లో అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. బడ్జెట్లో సింహ భాగం వ్యవసాయ రంగానికి కేటాయించడం అభినందనీయమని తెలిపారు. వ్యవసాయ రంగానికి 72,659 కోట్లు కేటాయించడం రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ కు ఎంత ప్రేమ ఉందో తెలుస్తున్నదని చెప్పారు. అదేవిధంగా గృహ జ్యోతి పథకానికి 2418 కోట్లు కేటాయించారని తెలిపారు. గతంలో అప్పుల కుప్పగా మార్చిన బీ ఆర్ఎస్ సర్కార్ వైఖరి వల్ల ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం 42, 892 ఓట్లు అప్పులకు వడ్డీ కింద చెల్లించడం ఓట్లు అప్పులకు వడ్డీ కింద చెల్లించిందని చెప్పారు. 2023 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో ఆరు లక్షల 71 వేల అప్పులు గత పాలకులు చేశారని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు 29 816 కోట్లు, హైదరాబాద్ సిటీ అభివృద్ధికి పదివేల కోట్లు, బీసీ సంక్షేమానికి 9200 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి 3003 కోట్లు, గ్యాస్ సబ్సిడీ స్కీంకు ?723 కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించడం అభినందనీయమని రాజేందర్ రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ సర్కారు పేదల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించడం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. దేశానికే బడ్జెట్ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇందు కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులకు రాజేందర్ రావ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉద్యమంలా వనమహోత్సవాన్ని చేపట్టాలి

**కరీంనగర్, జులై 25(నినాదం న్యూస్ ):**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.గురువారం కరీంనగర్ జెడ్పీ క్వార్టర్ల సముదాయంలోని సమావేశ మందిరంలో వన మహోత్సవ కార్యక్రమంపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన లక్ష్యము.. నాటిన మొక్కల సంఖ్య... ఎప్పటి వరకు పూర్తి చేస్తారు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్డిఓ, అటవీ, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు వన మహోత్సవంలో విధించిన లక్ష్యాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ నుంచి ప్రతి రోజు ఉన్నతాధికారులు దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నారని, ఇది గమనించి అధికారులు ముందుకెళ్లాలని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. జెడ్పి క్వార్టర్ల సముదాయంలోని సమావేశ మందిరంలో జరిగిన పారిశుద్ధ కార్మికుల క్షేమం- గౌరవం అనే కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నామని, స్థానిక సంస్థల నిధుల నుంచి ఆరోగ్య బీమా చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఎఫ్ఓ బాలామణి, యూనిసెఫ్ స్టేట్ ప్రతినిధి ఫణిందర్ కుమార్, డిపిఓ రవీందర్, డిఆర్డి ఓ శ్రీధర్, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి ఎస్ ఎస్ ఎన్ వేణు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఉద్యాన వనాధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పలువురు అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మైనారిటీల ఆధ్వర్యంలో సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

### -జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్



**కరీంనగర్, జులై 25(నినాదం న్యూస్):**
రాష్ట్ర బడ్జెట్ లో మైనారిటీ, ఎస్సీ ,ఎస్టీ, లకు చెందిన వర్గాలతో పాటు ఇతరులకు అధిక నిధులు కేటాయించడం పట్ల జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు హాజరైన నియోజకవర్గ బాధ్యులు పురుమల్ల శ్రీనివాస్ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండిచేయి చూపించి రాష్ట్ర బడ్జెట్ పై నిరసన చేస్తారా ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు కేటాయించుతే నచ్చుత లేదా,ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, కరీంనగర్ నియోజకవర్గ బాధ్యులు, ఎండి తాజ్, డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయి చూపి సిగ్గులేకుండా రాష్ట్ర బడ్జెట్ పై బిజెపి నాయకులు నిరసన చేయడమేంటని అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం మూడు వేల కోట్లు కేటాయించినందుకు జిల్లా మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండడంతో జీర్ణించుకోలేక బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారని .కేంద్ర బడ్జెట్లో ఎందుకు తెలంగాణకు అన్యాయం చేశారో చెప్పడానికి మొఖంలేక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్ర బడ్జెట్ జనరంజకంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, శ్రావణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, సిరాజు హుస్సేన్, అక్బర్ అలీ, నేహాలు అహ్మద్, కమురుద్దీన్, సలీమ్ ఉద్దీన్, షబానా మహమ్మద్ అనీఫ్, ఎండి చాంద్, హాజీ, హర్షద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లాయిక్, ముస్తాకు అహమద్, మీరాజ్ హుస్సేన్, షహేన్షా ,ఖాజా ఖాన్, సర్వర్ చోటు, నదీమ్, ఆమీర్, అజ్మత్, సలీం మహమ్మద్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షేక్ మహమ్మద్, మాసూమ్ ఖాన్, అష్రాఫ్, ఆరిఫ్ ఖాన్, సర్వర్, ఖలీల్, అక్బర్ ,హసీనా, ఖలీద్, జ్యోతి రెడ్డి, మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, కుంభాల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించాలి

### -కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు



**జమ్మికుంట జూలై 25(నినాదం న్యూస్):**
రైతులు ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించాలని కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు అన్నారు. ఫ్యాక్ట్ సంస్థ వారు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని రైతు వేదికలో ప్రజలకు రైతులకు తమ ఉత్పత్తుల వివరాలు ఉపయోగం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వివిధ పంటల సాగు కలుపు యాజమాన్యం పురుగు తెగులు యాజమాన్యం గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. జమ్మికుంట మండల వ్యవసాయాధికారి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలైన రైతుబంధు, రైతు బీమా లబ్ధి పొందేందుకు తమ వివరాలు నమోదు చేసుకోవాలని రెగ్యులర్ గా అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఫ్యాక్ట్ జోనల్ మేనేజర్ రవీందర్ తమ ఉత్పత్తుల వివరాలు వాటి పనితీరు గురించి రైతులకు వివరించడం జరిగింది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మడిపల్లి గ్రామ రైతులకు దోమతెరలను ఉచితంగా పంపిణీ చేసి డాక్టర్ సంధ్య ద్వారా సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది. భారత సుస్థిర పతి యాజమాన్య పథకం పియు మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యం పెంపొందేలా పోషక యాజమాన్యం సమగ్ర సస్యరక్షణలో రసాయనేతర పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో పురుగు మందులు పిచికారి చేసినట్లయితే రక్షణ దుస్తులు ధరించాలని బయో ఫెర్టిలైజర్స్ ,నానో యూరియా వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు జమ్మికుంట వ్యవసాయ అధికారి గోవర్ధన్ రెడ్డి ,జమ్మికుంట రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్ డైరెక్టర్స్, సి.ఈ.ఓ సాగర్ బిసిఐ సిబ్బంది రఘు ,రమేష్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో వ్యవసాయానికే అధిక ప్రాధాన్యత

### -అన్ని వర్గాలకు సమన్యాయంగా బడ్జెట్ కేటాయింపు



**కోదాడ,జులై 25 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం శుభసూచికమని మరోసారి కాంగ్రెస్ రైతుల ప్రభుత్వంగా తన మార్క్ చూపించిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకుడు రాయపూడి వెంకటనారాయణ, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు రాయపూడి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు గురువారం వారు మాట్లాడుతూ... రుణమాఫీకి, రైతు భరోసా కు, సంక్షేమ శాఖలకు, సాగునీటి పారుదలకు ,విద్యుత్ శాఖకు ,వైద్య శాఖకు, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి బడ్జెట్లో సమన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయనున్నదని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పేదలకు చేయూతను అందించనుందని తెలిపారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**చింతపల్లి, జులై 25(నినాదం న్యూస్):**
నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల బిజెపి, బి జె వై ఎం.నేతలను స్థానిక పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ , గజ్జె అభినవ్ , కుందేళ్ళ శ్రీశైలం , ముగిలమోని మల్లేష్, మొగిలమోని రవి, పాలకూర్ల రాజు, గడ్డి మహేందర్, తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 25(నినాదం న్యూస్):**
సూర్యాపేట జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి బండి రవి అన్నారు .గురువారం వైద్యశాఖ సూపర్ ఇంటెండెంట్ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... గ్రామ గ్రామాన ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రగతిశీల యువజన సంఘం పట్టణ నాయకులు వీరబోయిన లింగయ్య, దండి ప్రవీణ్ ,భీమ్ రెడ్డి ,వినయ్, మహేష్, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## అడవిలో నుంచి దారి తప్పి పట్టణంలోకి వచ్చిన నెమలి

### -వీధి కుక్కల బారినబడి మృతి

**మిర్యాలగూడ, జులై 25(నినాదం న్యూస్):**



అడవుల్లో సంచరించే నెమలి దారితప్పి మిర్యాలగూడ పట్టణంలోకి ప్రవేశించగా బజార్ కుక్కల బారినబడి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం పట్టణంలో చోటుచేసు కుంది.. అటవీ శాఖ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున ఇస్లంపుర ప్రాంతంలో దారి తప్పి వచ్చిన నెమలి సంచరిస్తుండగా వీధి కుక్కలు వెంటబడి హతమార్చాయి.. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు వచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతి చెందిన నెమలిని అటవీ శాఖ అధికారులు కాల్వపల్లి గ్రామానికి తీసుకెళ్లి ఖననం చేశారు. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజావాణిలో 87 దరఖాస్తులు

### - మున్సిపల్ కమిషనర్ ఎండి యూసఫ్



**మిర్యాలగూడ , జులై 25(నినాదం న్యూస్ ):-**
మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 48 వార్డుల్లో గురువారం జరిగిన ప్రజావాణిలో సుమారు 87 ఫిర్యాదులు వచ్చాయని కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. పట్టణంలో పారిశుధ్యం, తాగు నీటి నల్లాల, గృహ నిర్మాణ అనుమతుల తదితర అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. ఒకొక్క వార్డులో ఫిర్యాదులు రాలేదని ఆయన తెలిపారు. ఈదులగూడ యుపిఎస్ లో నిర్వహించిన ప్రజావాణిలో కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డికి 2 దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ బొందు పార్వతి, సిహెచ్ రామానుజమ్మా, వార్డు ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ నవ్య, స్రవంతి పాల్గొన్నారు.

## అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించిన ఎంపీ సతీమణి ప్రియాంక ధర్మపురి

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం న్యూస్) :**



25వ 'కార్గిల్ విజయ్ దివస్' సందర్భంగా జమ్మూ అండ్ కాశ్మీర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సిఎంఆర్ సెంట్రల్ ఆడిటోరి యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రియాంక ధర్మపురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అమరవీరుల స్మృతిలో మొక్కలను నాటారు. అనంతరం కార్గిల్ అమర వీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ సీఎస్ ఎల్.వి సుబ్రహ్మణ్యం, ఎయిర్ కమాండర్ వివిఎమ్ రెడ్డి, బిజెపి తమిళనాడు అధ్యక్షులు అన్నామలై కుప్పుస్వామి, ప్రముఖ సినిమాటోగ్రఫర్ సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో కాంగ్రెస్ హామీలను విస్మరించింది : ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం న్యూస్) :**
కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఐదు డిక్లరేషన్లు, 420 హామీలనుండి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ చేసిన కుట్రలో భాగమే గురువారం ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ నిదర్శనమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నామ్ చేస్తూ నిన్న అసెంబ్లీలో పెట్టిన తీర్మానం వెనుక ఉన్న మతలబ్ ఏంటో తెలంగాణ ప్రజలకు తేటతెల్లం అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగానికి ఏమి ఇచ్చింది అని నిన్న అసెంబ్లీ చర్చ పెట్టిన కాంగ్రెస్ సర్కార్ చిన్న ఉదాహరణగా ఎఫ్ సిఐ కింద కేవలం మూడు నెలలకు 3,561 కోట్ల నిధులు ఇస్తే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి కేవలం 3,836 కోట్లు మాత్రమే ప్రవేశ పెట్టిందని గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మర్చిందంటు మల్లి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అప్పులపైనే ఆధారపడాల్సి వస్తుందని కేవలం ఒక సంవత్సరానికె దాదాపు 70 వేల కోట్ల అప్పుకు ప్రతిపదించడం జరిగిందన్నారు. తెలంగాణాలో ఇండ్లు లేని నిరు పేద, మధ్యతరగతి కుటుంబాలు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న వారికీ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళల్లో కారం కొట్టిందని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో 10 ఏళ్ళు మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ఇందిరమ్మా ఇండ్ల పేరుతో మల్లి మోసం చేస్తుందని, స్థలం ఉన్నవారికి 5లక్షలు ఎస్సీ, ఎస్టీలకు 6లక్షలు నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తామని దానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని దీనిపై ప్రభుత్వం పునరాలోచ చేయాలి అని డిమాండ్ చేసారు. తెలంగాణ నిరుద్యోగ యువతను నట్టేట ముంచింది , కాంగ్రెస్ ప్రభుత్వం భాగ్యలక్ష్మి అమ్మవారి సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ కోసం అసువులు బాసిన అమరుల కుటుంబాలకు అన్యాయం చేసిందన్నారు. కుటుంబంలో ఇంటికో ఉద్యోగం , గౌరవ వేతనం 25000 వేలు అన్ని ఉత్త మాటలుగా మిగిలాయాన్నారు. నిరుగ్యోగులకు 4000 భృతి ఊసే లేదని,మహిళలకు ఇస్తానన్న 2500 పై ఎటువంటి స్పష్టత లేదని, చేయూత కింద మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ 4000 పెంచుతామన్నా రేవంత్ సర్కార్ గప్పాలు కొట్టి ఇప్పుడు దానికి నిధులు కేటాయించకపోవడం పై మండిపడ్డారు.నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు కానీ దానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని, యాభైరెండు శాతం ఉన్న బిసిలకు 9 వేల కోట్లు ప్రకటించి అన్యాయం చేసిందన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**వరంగల్ జిల్లా ప్రతినిధి జులై 25 (నినాదం న్యూస్):**
సంక్షేమ హాస్టల్లో సమస్యల రాష్ట్రవ్యాప్త సర్వేలో భాగంగా గురువారం కెవిపిఎస్ హనుమకొండ జిల్లా బృందం బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి సమస్యలను అధ్యయనం చేయడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 300 మంది విద్యార్థులు ఉన్న ఆశ్రమ పాఠశాలలో పడుకోవడానికి హాలు లేదు, డైనింగ్ హాల్ లేదు పాఠశాల, డార్మెటరీ, డైనింగ్ హాల్ అన్ని ఒకే భవనంలో నిర్వహిస్తున్నారు.ఆ బిల్డింగుకు కిటికీలు లేకపోవడం వలన దోమలు విపరీతంగా పిల్లలను కుట్టుతూ ఇబ్బంది పెడుతున్నాయి.బాత్ రూ%శీ% లకు తలుపులు లేవు, అపరిశుభ్రంగా ఉన్నయని, బ్లీచింగ్, ఫినాయిల్ వంటి శానిటేషన్ వాడటం లేదని, పడుకోవడానికి పిల్లలకు స్థలం సరిపోవడం లేదని,వాటర్ ట్యాంకు సరిగా శుభ్రం చేయకపోవడం వలన నీరు పచ్చగా వస్తుందని, నీళ్ల చారు, నీళ్ల మజ్జిగ, సాంబారు, కూర నీళ్ల లాగా ఉంటుందని, కూర సరిపోకపోవడం వలన దానిలో సాంబారు, చారు కలుపుతున్నారు.వారానికి ఒకసారి మాత్రమే గుడ్డు పెడుతున్నారు. ఒకసారి మాత్రమే పల్లి పట్టి ఇస్తున్నారు.నీళ్ల చారు, అశుభ్రత వలన పిల్లలకు ఎలర్జీ వస్తుంది,పండ్లు ఇవ్వడం లేదు.కొత్త బియ్యం వండడం వలన అన్నం ముద్దలాగా, సరిగా ఉడికి ఉడకనట్లు ఉంటుంది.నీళ్ల ఫిల్టర్ ఉన్న అది ఫిల్టర్ కావడం లేదు. వర్షం పడినప్పుడు నీళ్లు నిలిచి దోమలకు ఆవాసంగా మారుతుంది. ప్రభుత్వం విద్యార్థుల మిను చార్జీలు 1500 నుండి 2500 పెంచాలని, పాకెట్ మనీ వెయ్యి రూపాయలు ఇవ్వాలని, ట్యూషన్స్ చెప్పించాలని. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా విద్యార్థులకు అన్ని రకాల మెటీరియల్స్, టూటర్స్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ హాస్టల్ లో అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిచో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సతీష్, అనిల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి



**మిర్యాలగూడ, జులై 25(నినాదం న్యూస్):**
మిర్యాలగూడ దివ్యాంగ జేఏసీ నాయకులు, తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఫెడరేషన్ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ ఎన్ఎస్పి క్యాంపు లో బుధవారం జరిగిన సమావేశంలో స్మితా సబర్వాల్ ఐఏఎస్ అధికారి వ్యాఖ్యలు ట్విట్లు, సవాళ్ల గురించి తీవ్రస్థాయిలో ఖండించారు. బాలాలత ఐఏఎస్ సంపాదించడమే కాకుండా త్యాగం చేసి ఎంతోమందిని ఐఏఎస్లుగా తయారు చేయడానికి కోచింగ్ సెంటర్ పెట్టిన వారి కంటే గొప్పవారా మీరు హైరా సింగ్ 2014లో ఐఏఎస్ లో టాపరని పేర్కొన్నారు. దివ్యాంగురాలు ఆమె కంటే గొప్ప దానివా నువ్వు, స్టీఫెన్ హాకింగ్, హెలెన్ కెల్లర్ లూయిస్ బ్రెయిలీ, తదితర ఎంతోమంది దివ్యాంగులు అపర మేధావులని వారందరి కంటే గొప్ప దానివా అని తీవ్ర స్వరంతో ఖండించారు. అదే కాకుండా దివ్యాంగులు ఎంతోమంది సవాల్లు చేస్తూ ఉన్నరన్నారు. సవాళ్లకు దీటుగా, వైకల్యమున్న వారితో పాటు దీటుగా ప్రతిభ చూపించగలమని సవాలు విసురుతున్నామన్నారు. అదే కాకుండా రేవంత్ రెడ్డికి స్మిత సబర్వాల్ ఐఏఎస్ అధికారిని వెంటనే టర్మినేట్ చేయవలసిందిగా అదేవిధంగా హైకోర్టు, సుప్రీం కోర్టు సుమోటోగా దివ్యాంగ చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం ఆమెపై కఠిన చర్య తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ జేఏసీ నుంచి నాయకులు దివ్యాంగ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డైదా శ్రీకాంత్, రాష్ట్ర అధికార ప్రతినిధి అహ్మద్ ఖాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు తాల్లపాలి సురేష్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ కంపైన్ చైర్మన్ పొలగని వెంకటేష్ గౌడ, రాచూరి సైదులు జిల్లా ఉపాధ్యక్షులు, గుగులోతు మదన్, ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆఫాన్ అలి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.సలీం, వికలాంగుల సంఘం నాయకుడు, లక్ష్మీనారాయణ మాజి అధ్యక్షులు, పద్మ, సింగు రాంబాబు, అధ్యక్షులు, మునిసిపాలిటీ వికలాంగుల సంఘం సభ్యులు భారతమ్మ, ఎస్కే ఆయేషా, నసీరుద్దీన్ బాబా, సత్యనారాయణ, హరిబాబు, మున్సిపాలిటీ వాలంటరీ జాని పాల్గొన్నారు.

## బడ్జెట్లో తెలంగాణకు గుండు సున్నా

**కోదాడ,జులై 25 (నినాదం న్యూస్):**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్నా పెట్టిందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన నినాదం పత్రికతో మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష చూపడం తగదని. రాష్ట్ర విభజనలో తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెరీదా ఇవ్వకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై చిన్న చూపు చూడడం సరైనది కాదని ఆయన అన్నారు. తెలుగు కోడలు నిర్మల సీతారామన్ తెలంగాణకు కూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశిస్తే దక్కింది శూన్యమని ఆయన అన్నారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన ఎక్కడ కూడా లేకపోవడం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపీలకు పదవుల మీద ఉన్నంత మక్కువ తెలంగాణ రాష్ట్రం పైన లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. కోదాడ నియోజకవర్గానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రోడ్డు ఆధ్వర్యంలో ప్రతి పేదోడికి సంక్షేమ ఫలాలు అందజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆగస్టు 15 తారీకు లోపురెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల లోపు రుణమాఫీని చేసి మాట నిలబెట్టుకున్నామని వారు అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గత టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రం ఎంతో వెనుక బడిపోయిందని గుర్తు చేశారు. రాబోయే రోజు లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరిందని ఆయన అన్నారు.

## ఆర్టీసీ డిపోను ప్రమాద రహిత డిపోగా తీర్చిదిద్దాలి

### - ఎంవిఐ లాల్ కోట వీరస్వామి



**మిర్యాలగూడ, జులై 25(నినాదం న్యూస్) :**
మిర్యాలగూడ ఆర్టీసీ డిపోను ప్రమాదరహిత డిపోగా తీర్చి దిద్దాలని మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లాల్ కోట వీరాస్వామి కోరారు. గురువారం కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా మిర్యాలగూడ డిపోలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ నిత్యం ప్రశాంత మనసుతో ,అప్రమత్తతగా ఉంటూ, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. మత్తు కలిగించే ఎలాంటి ఘన, ద్రవ పదార్థాలను వాడకుండా, గుట్కా, పాన్ తినకుండా, ఎదుటివారిని గమనిస్తూ డ్రైవింగ్ చేయడమే కాకుండా, ఓవర్టేక్ చేయవలసిన అవకాశం వస్తే కేవలం రైట్ సైడ్ నుండి మాత్రమే చేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు నియమాలను పాటిస్తూ డ్రైవర్లు వాహనాలను నడిపి నట్లయితే ఎలాంటి ప్రమాదాలు జరగవని సూచించారు. డిఎం మాట్లాడుతూ సంస్థ కు మూల స్తంభాలు డ్రైవర్, మెకానిక్స్ కాలాలకనుగుణంగా బస్సుల నిర్వహణ బాగా ఉంచడం, డ్రైవర్లు నిరంతరం ఏకాగ్రతతో ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా మీ కుటుంబమే కాకుండా ఎంతోమంది కుటుంబాలు ఆధారపడి ఉంటాయన్నారు. క్షేమంగా ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చినప్పుడే వారికి మనపై సంస్థపై నమ్మకం కలుగుతుందని, అలాంటి నమ్మకం మిర్యాలగూడ డిపో ఉద్యోగులపై ఉన్నందునే, డిపో గడిచిన సంవత్సరంలో కేవలం ఒకే ఒక్క ప్రమాద సంఘటనతో పాటు, నేటికీ డిపో ఆర్థికంగా లాభాల బాటలో ఉంచుతున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలిఫారు. ఇదే ఒరవడిని ఇక ముందు కూడా కొనసాగించి, ప్రయాణికుల మన్ననలతో పాటు డిపో అభివృద్ధికి పాటుపడాలని డిఎం కోరారు. సమావేశంలో డ్రైవర్లు, మెకానికులు, కండక్టర్లు, ఏడి సిలు పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

### -ఇంట్లో నిల్వ ఉంచిన 26 బస్తాల రేషన్ బియ్యం



**కోదాడ,జులై 25(నినాదం న్యూస్):**
అక్రమంగా ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గురువారం తెల్లవారుజామున కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గణేష్ నగర్ చెందిన వాకా కుటుంబరెడ్డి ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని ఎనిమిది రూపాయలకు కొని పదిహేను రూపాయలకు ఆంధ్రాలో అమ్మేందుకు అక్రమంగా ఇంట్లో నిల్వ ఉంచడంతో పక్కా సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీసులు 26 బస్తాలు(13 క్వింటాల రేషన్) పట్టుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం న్యూస్) :**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కేవలం విద్యారంగానికి 21292 కోట్లు (7.31%)మాత్రమే కేటాయించారని విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పీడీఎస్ యూ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని , కానీ బడ్జెట్లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని , ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయకపోతే పేద బడుగు బలహీన వర్గాలకు చదువు దూరమవుతుందని , ఇప్పటికైనా బడ్జెట్ సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలో వీసీ నియమకాలు చేపట్టాలని, నగరంలో మహిళా డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలను నిర్మించాలని,సంక్షేమ హాస్టల్లో సౌకర్యాలు పెంచాలని సొంత భవనాల నిర్మించాలని,ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని , మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్,వరప్రసాద్, దేవదాస్ ,నాందేవ్ ,నితీష్, శ్రీకాంత్, ఆకాష్ ,వంశీ ,రాహల్, సాయి తేజ నాగేష్ పాల్గొన్నారు

## సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలి

### -రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అసిస్టెంట్ గవర్నర్ జ్ఞాన ప్రకాష్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 25 (నినాదం న్యూస్) :**
రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో క్లబ్ అసెంబ్లీ గురువారం నగరంలోని హెూటల్ వంశీ ఇంటర్నేషనల్ లో నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశం ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలు, సంవత్సరం వరకు జరిగే కార్యక్రమాలు అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞాన ప్రకాష్, డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్ కి వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నర్ గట్టు జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ ఎండ్ పోలియో అనే నినాదంతో ప్రతి రోటేరియన్ 10 డాలర్లు రోటరీ ఫౌండేషన్ కు ఇచ్చి పోలియోని శాశ్వతంగా నిర్మూలించాలని వివరించారు. దానికిగాను మేమందరము రూ.50,000 రోటరీ ఫౌండేషన్ కు చెల్లించడం జరిగిందన్నారు. క్లబ్ యొక్క మెంబర్ షిప్ సంఖ్యను పెంచి మహిళా రొటేరియన్లను ఇందులో చేర్పించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే శాశ్వత ప్రాజెక్టును చేయాలని సూచించారు. క్లబ్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గిరీష్ కుమార్ ,మెంబర్షిప్ డైరెక్టర్ ఎల్లంకి రాజశేఖర్ , పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ కోటగిరి చంద్రశేఖర్ , రోటరీ ఫౌండేషన్ ప్రేమ్ కుమార్ , సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేములవాడ దేవిదాస్ వీరు క్లబ్ లోని ముఖ్య పాత్రలుగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పద్మ శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ గౌరీ శంకర్, కోశాధికారి పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

### -పాల్గొన్న ఎస్సై మురళీధర్ రాజ్



**కేసముద్రం, జూలై 25, (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలము లోని కల్వల శివారు గాంధీపురం, వెంకట్రాం తండాల్లో, గురువారం గుడుంబా స్థావరాల పై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లా గా మార్చాలని ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ పిలుపుమేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు, ఈ దాడులలో ఎస్సై, తో పాటు సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన చేతిపంపును రిపేరు చేయించండి

### -కాచికల్ క్రాస్ రోడ్డు స్థానికుల ఆవేదన



**తొర్రూరు జులై 25 (నినాదం న్యూస్):**
తొర్రూరు మహబూబాబాద్ ప్రధాన రహదారి కాచికల్లు క్రాస్ రోడ్డులో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చేతిపంపు (బోరింగు) రిపేర్ వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతున్నప్పటికీ కాచికల్ గ్రామ కార్యదర్శికి మరియు నెల్లికుదురు మండల ఎంపీడీవో తో పాటు కలెక్టర్ కార్యాలయంలో కూడా మరియు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కు కూడా విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవని.. ఇప్పటికైనా ప్రస్తుత ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్యే స్పందించి కాచికల్లు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న చేతిపంపులు రిపేరు చేయించాలని కాచికల్ క్రాస్ రోడ్డు స్థానికులు కోరుకుంటున్నారు. గురువారం కాచికల్ క్రాస్ రోడ్డు వద్ద కాచికల్ క్రాస్ రోడ్డు స్థానిక ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికుడు పాక సురేష్ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా చేతిపంపు రిపేరు చేయించాలని గ్రామ అధికారి మండల అధికారులు అనాటి స్థానిక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్కు కూడా సమస్య విన్నవించిన కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత నూతన ప్రభుత్వంలో నూతన అధికారులైన స్పందించి కాచికల్ క్రాస్ రోడ్డు వద్ద జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలు తొర్రూరు పట్టణానికి వెళ్లే ప్రజలు దాదాపు ఆరు గ్రామాల ప్రజలు బస్ సర్వీసుల కోసం వెయిట్ చేస్తూ త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉపశమనం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వంలో రిపేరు చేయించని చేతి పంపును ఈ ప్రభుత్వంలోని అధికారులైనా స్పందించి రిపేరు చేయించాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో స్థానికులు ఎస్.కె ఫకీర్ పాష, మెహబూబీ, బిపాషా, పాక హరి భూషణ్, గాండ్ల పాపయ్య పటేల్, వెంకన్న పటేల్, జగదీష్, సిరిసిల్ల నరసింహ, యాకుబ్ పాషా తదితర స్థానికులు ఉన్నారు.

## నూతన ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

### -ఎస్ఐని శాలువాతో సత్కరించిన జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి



**కేసముద్రం, జులై 25 (నినాదం న్యూస్):**
కేసముద్రం పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ మురళీధర్ రాజ్ ని కేసముద్రం జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు సరిత రమేష్, కొండ్రెడ్డి వాణి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ , దీపుల, మాజీ ఎంపీటీసీ చందు, మండల నాయకులు రామ్ సింగ్ , బుర్ర కుమార్, తదితరులు సబ్ ఇన్స్పెక్టర్ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా తో సత్కరించడం జరిగింది.

## సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 25 నినాదం న్యూస్ :** భారత సుప్రీం కోర్టు లో పెండింగ్ లో వున్న కేసులను సామరస్య పరిష్కారానికై మరియు సత్వర న్యాయం అందించుటకు 29 , జులై 2024 నుండి 3 ఆగష్టు 2024 వరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు తెలిపారు. జిల్లా వాస్తవ్యులు ఎవరైనా సుప్రీం కోర్టు లో కేసులు ఎదుర్కొంటున్నట్లయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిని గాని, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, హైదరాబాద్ వారిని సంప్రదించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సుప్రీం కోర్టులో కేసులు ఎదుర్కొంటున్న కక్షిదారులు మరిన్ని వివరాలకోసం 040 - 23446723 మరియు 08713 - 221418 నెంబర్ లలో సంప్రదించాలని జడ్జి సూచించారు.

## గుడుంబా రవాణాపై పోలీసుల మెరుపు దాడి, ఒకరి అరెస్టు

**కేసముద్రం, జూలై 25, (నినాదం న్యూస్):**
కేసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం నాడు గుడుంబా తరలిస్తున్న ఒక వ్యక్తి పై కేసముద్రం పోలీసు లు మెరుపు దాడి చేసి 50 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. గుడుంబా తరలిస్తున్న వ్యక్తి బాధవత్ బాబు, రేకుల తండా, పెద్ద కోర్పోల్, నెక్కొండ మండలము వ్యక్తి పై కేసు నమోదు చేశారు. మరియు కేసముద్రం మండలము లోని కల్వల శివారు గాంధీపురం, వెంకట్రాం తండాల్లో, గురువారం గుడుంబా స్థావరాల పై మెరుపు పోలీసులు దాడులు నిర్వహించి. 70 లీటర్ల గుడుంబా, 200 లీటర్ల బెల్లం పానకం ను ధ్వంసం చేశారు. ఈ దాడులలో బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లా గా మార్చాలని ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్ పిలుపుమేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు,

# తరగతి గదుల్లో విద్యార్థుల భవితవ్యం రూపుదిద్దుకుంటుంది

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాజు శర్మ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 25 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల, కస్తూరిబా గాంధీ విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.తరగతి గదుల్లో విద్యార్థుల భవితవ్యం రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం రేగొండ మండలంలో పర్యటించిన కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణం, బాలికల మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు. 6వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేసి సమాదానాలు రాబట్టారు. వంట గదిని పరిశీలించి వెళ్లి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మెరుగైన మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించేందుకు చేపట్టిన మరమ్మతుల పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. పదవ తరగతి గదిని పరిశీలించి విద్యార్థినులతో ఇంగ్లీష్ పాఠాలు చదివించారు. బాగా చదువుకొని మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నత స్థితికి తీసుకురాగలదని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని సూచించారు. గురువులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా విని ఏవేని సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు, ఈగలు వ్యాప్తి జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్యాధికారుల దృష్టికి తేవాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఫార్మసి, ల్యాబ్, లేబర్ రూమ్, క్యాజువలిటిని పరిశీలించి ఆసుపత్రి లో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇంటింటి జ్వర సర్వేనిర్వహించాలని జ్వరాలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డాక్టర్ హిమబిందు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందిన రైతులతో ముఖాముఖి

### వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 25 నినాదం న్యూస్ :**
ఘనపురం మండలం మైలారం గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, జిల్లా ఉద్యాన వన అధికారి సంజీవరావు రుణమాఫీ పొందిన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన అధికారులు మాట్లాడుతూ లక్ష రూపాయలు ఋణ మాఫీ జరగడంతో రైతులు చాలా చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. పంట పెట్టుబడులకు తిరిగి బ్యాంకుల నుండి రుణం తీసుకోవడం జరుగుతుందనిఅన్నారు. ఈ సందర్భంగా రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ గ్రామంలో లక్ష లోపు రుణం పొందిన 62 మందికి రుణమాఫీ వర్తించిందని, అలాగే ఘనపురం మండలంలో 1974 మంది రైతులకు లక్షలోపు రుణం మాఫీ అయ్యిందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేయకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఉద్యానవన శాఖ అధికారిసంజీవరావు మాట్లాడుతూ మిరప పంటలో సమగ్ర యాజమాన్య సంరక్షణ చర్యలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు రాజయ్య , వెంకటేశ్వర స్వామి తదితర రైతులు పాల్గొన్నారు.

## పలిమల మండల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- పలిమెల మండల కేంద్రంలో 108 అంబులెన్స్ సేవలు
- త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశం
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 25 నినాదం న్యూస్ :**
పలిమల మండల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అధికారులతో పలిమెల మండల ప్రజలకు సౌకర్యాలు కల్పనపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఉన్న పలిమెల మండలాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖల వారిగా కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఇటీవల పలిమెల మండలంలో పర్యటించినప్పుడు ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. మండలంలోని దమ్మూరులో వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని, మోదేడు, కమాన్ పల్లి, బోడాయిగూడెం గ్రామాలల్లో గిరి వికాసం పథకం కింద బోరు బావులు వేయించి గోదావరి నుండి వ్యవసాయ క్షేత్రాలకు పైప్‌లైన్ ద్వారా నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మారుమూల గ్రామాలలో వైద్య సేవలు మెరుగుపరచేందుకు పలిమెల మండల కేంద్రంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి తేవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. దమ్మూరు గ్రామం నుండి ఆర్టీసీ బస్సు సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. మండలంలోని గ్రామాలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలని అవసరం అయితే సౌర విద్యుత్ సేవలు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలుషిత నీరు త్రాగి రోగాల బారిన పడకుండా అర్ ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖాధికారి డా. మధుసూదన్, డిఆర్డీఓ నరేష్, ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, ఆర్డిఓ మంగీలాల్ ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొంపముంచిన గూగుల్ మ్యాప్... డ్రైనేజీలోకి దూసుకు వెళ్లిన కారు



**కేసముద్రం జులై 25, (నినాదం న్యూస్):**
గూగుల్ మ్యాప్ ద్వారా గమ్యాన్ని చేరాలనుకునే వారికి తప్పుదారి చూపిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్న వైనం మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో తరచుగా జరుగుతోంది. గతంలోమహబూబా బాద్ నుంచి కేసముద్రం మీదుగా తొర్రూరు, కల్వల వరంగల్ వెళ్లే మార్గంలో కేసముద్రం మండల కేంద్రంలో రైల్వే ట్రాక్ పై గేటు ఉండేది. కొన్ని సంవత్సరాల క్రితం రైల్వే గేటును తొలగించి రెండు కిలోమీటర్ల దూరంలో రైల్వే ఫ్లైఓవర్ నిర్మించి, రోడ్డు మార్గాన్ని మూసేశారు. అయితే ఇదే మార్గాన్ని ఇప్పటికీ గూగుల్ మ్యాప్ లో చూపిస్తుండడం తో చాలామంది వాహన దారులు గూగుల్ మ్యాప్ ద్వారా వస్తు తీరా ఇక్కడ రైల్వే గేట్ ఉండకపోవడం, చిన్న కల్వ ర్టు ఉండడంతో అక్కడి వరకు వచ్చి వెనక్కి వె ళ్తున్నారు. ఈ క్రమంలో సోమవారం స్విఫ్ట్ డిజైర్ డ్రైవర్ గూగుల్ మ్యాప్ ను నమ్ముకొని రైల్వే కల్వర్టులోకి దూసుకు వచ్చాడు. తీరా అందులో నుంచి వాహనం వెళ్లే పరిస్థితి లేక పోవడంతో వెనక్కి మళ్లించి, ఫ్లై ఓవర్ గుండా వరంగల్ కు వెళ్లాడు. గూగుల్ మ్యాప్ లో ఈ మార్గాన్ని కాకుండా ఫ్లై ఓవర్ బ్రిడ్జి మార్గాన్ని జోడించకపోవడం వల్ల తరచుగా వాహనదా రులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా గూగుల్ యాజమాన్యం సరైన రోడ్డు మార్గాన్ని చూపించే విధంగా చర్యలు చేపట్టాలని వాహ నదారులు కోరుతున్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వొద్దు

### -భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 25 నినాదం న్యూస్ :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సై లతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించి, వివిధ పోలీసు స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసుల పురోగతిని అడిగి తెలుసుకుని, సత్వర కేసుల ఛేధనకు మార్గనిర్దేశం చేశారు. శాంతి భద్రతల పరిక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. నేర ఛేధన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని ఎస్పి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వేగంగా సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణా, అమ్మకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## తెలంగాణకు అన్యాయం చేసిన బడ్జెట్ కాపీలను దగ్ధం చేసిన సిపిఎం




**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 24 (నినాదం న్యూస్):**
పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ ప్రాంతానికి విభజన హామీలను ఊసు లేకుండా తీవ్ర అన్యాయం చేసిందని అలాగే హనుమకొండ జిల్లాలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, సైనిక స్కూల్, మామునూరు విమానాశ్రయం ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మండిపడ్డారు. బుధవారం అంబేద్కర్ సెంటర్లో బడ్జెట్ కాపీలను సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడా వ్యాపార వర్గాలకు అనుకూలమైనదిగా అభివృద్ధి, ఉపాధి, ప్రజా సంక్షేమ అంటూ గొప్పగా ఆర్భాటంగా మాటలు చెబుతూ ఆచరణలో ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. రెవెన్యూ దాదాపు 15% పెరిగిన ఖర్చు ఆరు శాతం కూడా లేదని ఆయన అన్నారు. నిరుద్యోగం ఆహార ద్రవ్యోల్బణం రేటు పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే ఈ బడ్జెట్ వల్ల లబ్ధి పొందేది కేవలం బడా వ్యాపార వర్గాలని విమర్శించారు. బడా కార్పొరేట్ శక్తుల ఆస్తిపై వారి వారసత్వ సంపద బదలాయింపు పై పన్నులు వేసి ఆదాయాన్ని రాబట్టాల్సింది పోయి ఉన్నత మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం వేసిందని ఆయన అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయింపులే ఉన్నాయని విద్య వైద్యము గ్రామీణ అభివృద్ధికి గతంతో పోలిస్తే పెద్దగా కేటాయింపులు లేవని ఆయన అన్నారు కార్మిక సంక్షేమ నిధికి కోత విధించారని ఆహార భద్రతకు 700 కోట్లు కోత విధించాలని పంటల భీమా పథకంలో కూడా పదిహేను వందల కోట్లు కోత విధించారు ఆహార ఎరువుల సబ్సిడీలను దారుణంగా తగ్గించారని ఆయన విమర్శించారు. ఏ రంగంలో చూసిన నిధుల కేటాయింపులు అరకొర గానే ఉన్నాయని ఆయన విమర్శించారు. వీటితోపాటు తెలంగాణకు తీవ్ర అన్యాయం బడ్జెట్లో జరిగిందని, పేర్కొన్నారు. బిజెపి నుంచి గెలిచిన ఎనిమిది మంది ఎంపీలు విభజన హామీలైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గిరిజన యూనివర్సిటీ లాంటివి రాబట్టడం కోసం నోరు విప్పాలని లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ ను ప్రజలందరూ ముక్తకంఠంతోటి వ్యతిరేకించాలని, ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి, జిల్లా నాయకులు వాంకుడోత్ వీరన్న, మంద సంపత్, ధరావత్ భాను నాయక్, కారు ఉపేందర్, లింగమూర్తి, రాజు,ఎన్టీఆర్, లాలు, రమ ,మంజుల పాల్గొన్నారు.

## సచివాలయంలో బోనాల పండగ

### -హాజరైన మంత్రులు పొన్నం, కొండా సురేఖ, సి ఎస్ శాంతి కుమారి



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 25 (నినాదం న్యూస్):**
డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో బోనాల పండగ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాల సందర్భంగా సచివాలయంలోని నల్ల పోచమ్మ కు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు పూజలు నిర్వహించారు. నల్ల పోచమ్మ అమ్మవారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీ ఎస్ శాంతి కుమారి బోనం సమర్పించారు. సచివాలయం లోని నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బోనాల పండగలో సచివాలయంలోని అధికారుల స్థాయి నుండి అన్ని స్థాయిల సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనల మధ్య పెద్ద ఎత్తున నిర్వహించిన ఊరేగింపులో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. వీరితోపాటు, నగరంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస రావు, మహిళా ఉపాధ్యక్షులు ఉమా నాగలక్ష్మి, చంద్రకళ, ప్రధాన కార్యదర్శి జయహరి గౌడ్, రామ్ సింగ్, యోగానంద్, జీ ఎల్ ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఈ నీరు పవర్‌ఫుల్..

**భారతీయ వంటశాలలలో ఉండే సుగంధ ద్రవ్యాలలో ఒకటి.. ఇది ఆయుర్వేద ఔషధాలలో ఒకటి. అందుకే.. దాల్చిన చెక్కను ఆరోగ్యానికి దివ్యౌషధంగా పరిగణిస్తారు.ఆహారానికి సువాసనతోపాటు ప్రత్యేకమైన రుచిని అందిస్తుంది.. అయితే.. దాల్చిన చెక్క నీటిని రోజూ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క నీటిని ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకోండి..**

కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నందున దాల్చిన చెక్క నీటిని రోజువారీ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. కడుపు ఉబ్బరాన్ని నియంత్రిస్తుంది. గ్యాస్, అజీర్తిని నివారిస్తుంది. శరీర బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి, బరువు తగ్గాలనుకునే వారికి దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది.. ఈ నీరు ఆకలిని తగ్గించడానికి, కొవ్వును వదిలించుకోవడానికి బాగా ఉపయో గపడుతుంది.

రోజూ ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తాగడం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. అంతే కాదు, మెదడు సంబంధిత అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

దాల్చిన చెక్కలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

దాల్చినచెక్క నీరు శరీరంలో మంటను తగ్గించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని

దాల్చినచెక్క..



మెరుగుపరచడంలో సహాయపడు తుంది.దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

ఎలా తాగాలి..దాల్చిన చెక్క నీరు.. అల్పాహారానికి ముందు ఖాళీ కడుపుతో చాలా ఆరోగ్యానికి మంచిది.. అలాకాకుంటే పడుకునే ముందు తాగిన మంచిదే.. అయితే.. దాల్చిన చెక్క నీటిలో ఒక టీస్పూన్ తేనె లేదా నిమ్మరసం కలిపి తాగడం వల్ల శరీరానికి ప్రయోజనాలు అందుతాయి.

అవని

## 150కి పైగా రోగాలకు
# ఒక్కటే ఔషధం..
### రణపాల ప్రయోజనాలు తెలిస్తే..

రణపాల ఆకు దళసరిగా ఉంటుంది. దీని రుచి వగరు, పులుపుగా ఉంటుంది. ఈ మొక్క ఆకుల నుండే వేర్లు వస్తాయి. ఈ మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబయోల్, యాంటీ ఫంగల్,యాంటీ హిస్టామైన్ తోపాటు అనాఫీలాక్టిక్ గుణాలు అధికంగా ఉంటాయి.

రణపాల ఆకు తిన్నా, కషాయం తయారు చేసి తీసుకోవడం,ఆకు రుబ్బి కట్టు కట్టడం ద్వార చాల ఉపయోగాలు ఉన్నాయి. రణపాల ఆకు తింటే 150కి పైగా రోగాలను నయం చేస్తుందని వైద్యనిపుణులు వెల్లడించారు. జీర్ణాశయంలో అల్సర్లు తగ్గుతాయి. అజీర్ణం, మలబద్దకం సమస్యలను నివారిస్తుంది.

రణపాల ఆకులు కిడ్నీల సమస్యలను నివారిస్తుంది. బ్లాడర్ లో ఉండే స్టోన్లు కరిగిపోతాయి. డయాలసిస్ రోగులకు మేలు చేస్తుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. రణపాల మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, అనాఫిలాక్టిక్ లక్షణాలు



అధికంగా ఉన్నాయి.

కామెర్లు ఉన్నవారు ఉదయం, సాయంత్రం ఈ ఆకుల రసాన్ని 30 ఎంఎల్ తీసుకుంటే వ్యాధి నయం అవుతుంది. రణపాల ఆకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది. మూత్రంలో రక్తం, చీము వంటి సమస్యలను నివారిస్తుంది. రణపాలలో జలుబు, దగ్గు, విరేచనాలను నయం చేసే గుణాలు ఉన్నాయి.

రణపాల ఆకులను పేస్ట్ లా చేసి నుదుటిపై పట్టీలా వేస్తే తలనొప్పి తగ్గుతుంది. జుట్టు రాలడం తగ్గుతుంది. తెల్ల వెంట్రుకలు రావడం ఆగుతుంది. దీని ఆకులని వేడిచేసి గాయాల పైన పెట్టడడం వల్ల గాయాలు త్వరగా మానుతాయి. ఈ ఆకులని నూరి పొట్టుగా తల పైన పెట్టుకోవడం వల్ల తల నొప్పి తగ్గుతుంది. ఈ ఆకుల పసరుని రెండు చుక్కలు చెవిలో వేసుకుంటే చెవినొప్పి తగ్గుతుంది.

# 15 రోజుల పాటు చక్కెర మానేస్తే.!

చక్కెర వాడకం మంచిది కాదని ఎంత చెప్పినా.. మనం చీమల్లాగా.. చక్కెర పైన ఎక్కువ మక్కువ చూపుతూ ఉంటాము. అయితే, మనం తీసుకునే ఆహారంలో చక్కెర మోతాదు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని ఆరోగ్య నిపుణులు తరచూ హెచ్చరిస్తూనే ఉంటారు.ఈ చక్కెర వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు రావడం ఖాయమంటున్నారు.. అందుకే ఒక రెండు వారాలపాటు చక్కెర మానేసి చూడండి.. మీ ఆరోగ్యంలో మార్పులు మీకే అర్థమవుతాయి.

చక్కెరతో చేసే ఆహార పదార్థాలు నోటికి రుచిగా ఉన్నా దాని వెనుక ఎన్నో ఆరోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కేవలం ఒక 15రోజుల పాటు చక్కెర వాడకాన్ని మానేస్తే మన శరీరంలో జరిగే మార్పులు మనం గమనిస్తామని చెబుతున్నారు. కొద్ది రోజుల పాటు షుగర్ లేని ఆహారం తీసుకోవడం వల్ల ఎన్నోఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు అంటు న్నారు. చక్కెర వాడకం మానేయటం వల్ల రక్తనాళాల్లో ఉండే కొవ్వు తరుగుతూ వస్తుంది. మెదడు మరమ్మతులు చేసుకుంటుంది. చక్కెర వాడకం కంటి చూపును కూడా ప్రభావితం చేస్తుంది. మానేయటంతో దృష్టి మెరుగు పడుతుంది. మన శరీరంలో శక్తి స్థాయి పెరుగుతుంది. రక్తనాళాల వాపులు తగ్గుతాయి. తీపి తినాలనే కోరికలు తగ్గిపోతాయి. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి.. బాగా పెరుగుతాయి. ముఖంలో ఉండే కొవ్వు కరిగి.. మనం మరింత అందంగా కనిపిస్తాము.చక్కెరను తీసు కోకపోవడం వల్ల రక్తంలో చక్కెర నిల్వలు అదుపులో ఉంటాయి. మధుమేహం ముప్పు తగ్గుతుంది. చక్కెర లేని ఆహారం తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడుతుంది. చక్కెరతో ఉన్న ఆహారాలు తీసుకుంటే దంతాలకు హానికరం. చక్కెర లేని ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల దంతాలు, చిగుళ్ల సమస్యల నుంచి బయటపడొచ్చు.కొద్ది రోజుల పాటు చక్కెర తినడం మానేస్తేనే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి రావటం మీరు గమనిస్తారు. ఇది గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. చక్కెర తినడం తగ్గించడం వల్ల మీరు ఎక్కువ సమయం పాటు శక్తిని కొల్పోకుండా ఉంటారు.

చక్కెర క్యాన్సర్‌కు దారితీసే ఒత్తిడి, శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను పెంచుతుంది. మీ ఆహారంలో చక్కెర తగ్గించడం వల్ల ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చక్కెర తినడం తగ్గించడం వల్ల చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తీపి కోసం మీరు చక్కెరకు బదులుగా తేనె, బార్లీ సైరప్, లేదా స్టీవియా వంటి చక్కెర-రహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం అలవాటు చేసుకోండి.



# ఆ కారుపై ఏకంగా రూ. 3.3లక్షల తగ్గింపు..

**కారు కొనుగోలు చేయాలనుకునేవారికి ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మారుతీ సుజుకి శుభవార్త చెప్పింది. తమ కంపెనీకి చెందిన పలు కార్లపై జూలైలో భారీ డిస్కౌంట్లు ప్రకటించింది.దాదాపు రూ.3.3 లక్షల భారీ తగ్గింపును అందజేస్తుంది. తద్వారా ఈ కార్లను కొనుగోలు చేయడానికి మంచి అవకాశం కల్పించింది. మారుతీ సుజుకీ కార్లను ఇష్టపడే వారు వివిధ మోడళ్లపై అత్యంత తగ్గింపు ధరలు పొందవచ్చు. ఫ్రాంక్స్ కారుపై రూ.85 వేలు, మారుతీ జిమ్నీపై రూ. 3.3 లక్షల డిస్కౌంట్ అందుబాటులో ఉంది.**




**జిమ్నీపై భారీ తగ్గింపు..**

మారుతీ సుజుకి కంపెనీ తన జిమ్నీ కారుపై అతి పెద్ద డిస్కౌంట్ ను ప్రకటించింది. కారును మరింత మందికి అందుబాటులోకి తీసుకురావడానికి ఈ చర్యలు తీసుకుంది. దీనిపై దాదాపు 3.3 లక్షల తగ్గింపును అందజేస్తోంది. ఈ కారు విడుదలైన తర్వాత ఇదే అత్యంత తగ్గింపు ధర అని చెప్పవచ్చు.

**రూ.3.30 లక్షల డిస్కౌంట్..**

మారుతీ సుజుకి జిమ్నీ కారు అడ్వంచర్ చేసే వారికి, అలాగే నగర వాసులకు చాలా ఉపయోగంగా ఉంటుంది. ఆకట్టుకునే డిజైన్, మంచి పిక్ అప్ సామర్థ్యం దీనికి ప్రత్యేకతలు. గతంలో జిమ్నీ కారుపై రూ.2.50 లక్షల వరకూ తగ్గింపు ఉండేది. దానికి జూలైలో మరో రూ.80 వేలు పెంచారు. దీంతో మొత్తం 3.30 లక్షల డిస్కౌంట్ అందజేస్తున్నారు. ఈ తగ్గింపు రేంజ్- టాపింగ్ జిమ్నీ ఆల్ఫా వేరియంట్ కు ఇస్తున్నారు. ఈ కారు కొనుగోలు చేసిన వారికి రూ.1.80 లక్షల వరకూ నగదు తగ్గింపు ఉంటుంది. అలాగే సుజుకీ ద్వారా ఫైనాన్స్ తీసుకునే వారికి మరో రూ.1.50 లక్షలను అదనంగా తగ్గిస్తారు. దీంతో మొత్తం 3.30 లక్షల తగ్గింపు ధరకు జిమ్నీని సొంతం చేసుకోవచ్చు. అయితే మీ ప్రాంతం, డీలర్ షిప్ నిబంధనలకు అనుగుణంగా ఈ తగ్గింపులు మారుతూ ఉంటాయి. అలాగే జీటా వేరియంట్ కూడా నమ్మలేని తగ్గింపు ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. దీనిపై దాదాపు రూ. 2.75 లక్షల వరకూ తగ్గింపు ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది.

**జిమ్నీ ప్రత్యేకతలు..**

మారుతీ జిమ్నీ ప్రత్యేకతల్లోకి వెళితే ఈ కారు 105 హెచ్ పీ, 134 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ను అందించే 1.5 లీటర్ నాలుగు సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ తో శక్తిని పొందుతుంది. అలాగే 5 స్పీడ్ మాన్యువల్ లేదా 4 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఎంపికతో అందుబాటులో ఉంది. దీనిలోని ఆల్ఫా ఏటీ వేరియంట్ రూ. 14.79 లక్షలు, ఆల్ఫా ఎంటీ రూ.13.69 లక్షలకు (ఎక్స్-షోరూమ్) అందుబాటులో ఉన్నాయి.

**ఫ్రాంక్స్ కారుపై రూ.85 వేలు..**

మారుతీ సుజుకీ ఫ్రాంక్స్ కారుపై కూడా కంపెనీ తగ్గింపు ధరను ప్రకటించింది. టర్బో ఇంజిన్ తో వస్తున్న ఈ కారుపై దాదాపు రూ.85 వేలు డిస్కౌంట్ పొందవచ్చు. గతంలో ఈ తగ్గింపు రూ.75 వేలుగా ఉండేది. దానికి పదో వేలకు కంపెనీ అదనంగా కలిపింది. ఈ కారును కొనుగోలు చేసినప్పుడు రూ.32,500లను తగ్గిస్తారు. అలాగే ఖాతాదారులు తమ పాత వాహనాన్ని వెనక్కి ఇచ్చినప్పుడు మరో రూ.పదివేలు తగ్గింపు పొందవచ్చు. అలాగే రూ.43 వేలు విలువ చేసే వెలాసిటీ ఎడిషన్ కిట్ అందజేస్తారు.

# స్పోర్టీ లుక్‌లో సుజుకీ అవెనిస్..

### అత్యాధునిక ఫీచర్లు.. అందుబాటు ధరలోనే..

నినాదం మార్కెట్




మన దేశంలో సుజుకీ ద్విచక్ర వాహనాలకు మంచి డిమాండే ఉంటుంది. వాటి డిజైన్, పనితీరు, ధర కూడా అందుబాటులో ఉండటంతో అందరూ ఈ కంపెనీ టూ వీలర్లను కొనుగోలు చేస్తుంటారు.ఈ క్రమంలో సుజుకీ ఓ కొత్త స్కూటర్ ను మన దేశ మార్కెట్లోకి లాంచ్ చేసింది. 2024 సుజుకీ అవెనిస్ పేరుతో దీనిని ఆవిష్కరించింది. ఈ స్కూటర్ ధర రూ. 92,000(ఎక్స్ షోరూం)గా పేర్కొంది. ఇది దేశంలోని అన్ని సుజుకీ డీలర్ షిప్ నెటవర్క్ లలో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త స్కూటర్లో జెన్ జెడ్ ను టార్గెట్ చేస్తూ.. యువతను ఆకర్షించే విధంగా దీనిలో సరికొత్త ఫీచర్లు జోడించినట్లు సుజుకీ ప్రకటించింది. ఈ 2024 సుజుకీ అవెనిస్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**2024 సుజుకీ అవెనిస్ ఇది..**

ఈ కొత్త మోడల్ స్కూటర్ నాలుగు కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంది. గ్లోసీ స్పార్కెల్ బ్లాక్/ పెరల్ విరా రెడ్, చాంపియన్ ఎల్లో నంబర్ 2/ గ్లోసీ స్పార్కెల్ బ్లాక్, గ్లోసీ స్పార్కెల్ బ్లాక్/ పెరల్ గ్లేసియర్ వైట్ కాంబినేషన్లలో అందుబాటులో ఉంటుంది. స్పోర్టీ లుక్ రావడానికి డిజైన్లో అదనంగా గ్రాఫిక్స్ జోడించడంత పాటు సైడ్లలో సుజుకీ అని పెద్ద అక్షరాలతో రాసి ఉంటుంది.

**2024 సుజుకీ అవెనిస్ ఇంజిన్ సామర్థ్యం..**

ఈ కొత్త స్కూటర్లో 124.3 సీసీ ఇంజిన్ ఉంటుంది. ఇది 8.7హెచ్పీ, 10ఎన్ఎం పీక్ టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. దీనిలో స్పోర్టీ స్ప్లిట్ గ్రాబ్ రెయిల్స్, కొత్త ఫ్లోర్ బోర్డ్. ముందు వైపు యూఎస్బీతో కూడిన బాక్స్, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సేఫ్టీ షట్టర్, ఎక్స్ టర్నల్ ఫ్యూయల్ క్యాప్. 21.8 లీటర్ల అండర్ సీటు స్టోరేజ్ ఉంటుంది. ముందు వైపు డిస్క్, వెనుక వైపు డ్రమ్ బ్రేకులు ఉంటాయి. ఎల్ఈడీ హెడ్ ల్యాంపు, ఎల్ఈడీ టైల్ ల్యాంపు ఉంటుంది.

2024 సుజుకీ అవెనిస్ కనెక్టివిటీ ఫీచర్లు..

బ్లూటూత్ అనుసంధానమైన డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ కన్సోల్ ఈ కొత్త స్కూటర్లో ఉంటుంది. సుజుకీ రైడ్ కనెక్ట్ యాప్ ఉంటుంది. ఇది ఐఓఎస్, ఆండ్రాయిడ్ డివైజ్ లకు ఉపయోగపడుతుంది. టర్న్ బై టర్న్ నావిగేషన్ దీని ద్వారా సాధ్యమవుతుంది. ఈటీఏ అప్ డేట్లు, పీఓఐ ఇన్ఫర్మేషన్, కాల్ అలర్ట్స్, ఎస్ఎంఎస్, వాట్సాప్ మెసేజెలు దీనిలో చూసుకునే వీలుంటుంది. సుజుకీ ఈజీ స్టార్ట్ సిస్టమ్, సైడ్ స్టాండ్ ఇంటర్ లాక్ వ్యవస్థ కూడా ఉంటుంది.

# బడ్జెట్ దెబ్బతో భారీగా తగ్గిన బంగారం ధర..

### గోల్డ్ కొనేందుకు ఇదే సరైన సమయం

**బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి బహుశా ఇదే సరైన సమయంగా చెప్పొచ్చు. మొన్నటి వరకు ఆకాశన్నంటిన గోల్డ్ ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. ఇదంతా తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఫలితమే.**

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి 10 గ్రాముల గ్రాముల బంగారం ధర ఏకంగా రూ. 4 వేలు తగ్గడం విశేషం. దీంతో తులం బంగారం ధర రూ. 70 వేలకు చేరింది. గురువారం కూడా బంగారం ధరలో తగ్గుదల కనిపించింది. మరి నేడు దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..

- చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 64,890గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 70,790 వద్ద కొనసాగుతోంది.
- బెంగళూరులో గురువాం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 64,940గా ఉండగా, 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,850 వద్ద కొనసాగుతోంది.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..**

- హైదరాబాద్‌లో ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 64,940గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 70,850 వద్ద కొనసాగుతోంది.
- విజయవాడలో 10గ్రా. తులం బంగారం ధర రూ. 64,940కాగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 70,850గా ఉంది.
- ఇక సాగర నగరం విశాఖపట్నంలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 64,940 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 70,850గా ఉంది.

**వెండి ధర ఎలా ఉందంటే..**

వెండి కూడా బంగారం బాటలోనే పయణిస్తోంది. గురువారం దేశంలోని దాదాపు అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరలో తగ్గుదుల కనిపించింది. కిలో వెండిపై రూ. 100 వరకు తగ్గింది. దీంతో ఢిల్లీతో పాటు, ముంబయి, పుణెలో కిలో వెండి ధర రూ. 87,400కి చేరింది. అలాగే హైదరాబాద్, చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 91,900 వద్ద కొనసాగుతోంది.



# జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారం: కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జూలై 25(నినాదం న్యూస్):** జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలం ఖైరిగూడలో ఓపెన్ కాస్ట్ సింగరేణి, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్, జిల్లా ఎస్.పి., ఏరియా జనరల్ మేనేజర్ లతో కలిసి హాజరై మొక్కలు నాటారు. జీవరాశి మనుగడకు చెట్లే ప్రాణాధారమని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. తమ వంతు మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు మంచి వాతావరణం అందించడం బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 53 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, అన్ని శాఖల సమన్వయంతో సకాలంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో తేమ ఉన్నందున మొక్కలు నాటేందుకు ఇది సరైన సమయమని, ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్**



**మంథని టౌన్ జూలై 25 (నినాదం న్యూస్):** కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం ఇస్తున్న లేబర్ కార్డులను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ దుబాసి రవీందర్ తెలిపారు. ఇక్కడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పని చేసిన హేమలత పెద్దపెల్లికి బదిలీ పై వెళ్లడంతో ఆమె స్థానంలో దుబాసి రవీందర్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు సేవల గురించి మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి సేవలు పొందుకోవాలని ఆయన కోరారు కార్మిక శాఖ అందజేసే లేబర్ కార్డు ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని కార్మికులు తప్పనిసరిగా లేబర్ కార్డు పొంది ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## రైస్ మిల్లు లారీ డ్రైవర్ల సమావేశం జయప్రదం చేయండి

**వేల్పుల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు**



**సుల్తానాబాద్, జూలై 25 (నినాదం న్యూస్):** ఈనెల 28న జరిగే రైస్ మిల్లు లారీ డ్రైవర్స్ యూనియన్ సమావేశం విజయవంతం చేయ గలరని సి ఐ టి యు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమార స్వామి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని శాస్త్రినగర్ లో రైస్ మిల్లు లారీ డ్రైవర్ల కమిటీ సమావేశం యూనియన్ అ ధ్యక్షులు పోగులతిరుపతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా సీఐటీ యూ జిల్లా అధ్యక్షులువేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ ఎన్నో యేండ్లు గా పనిచే స్తున్న రైస్ మిల్లు లారీ డ్రైవర్లకు జీ.ఓ ప్రకారం జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. దీంతో డ్రైవ రు కుటుంబాలు దీనస్థితిలో ఉన్నాయని తెలి పారు. అదేవిధంగా విధి నిర్వహణలో డ్రైవర్లకు ఏమీ జరిగిన పట్టించుకునేనాదుడే లేరన్నారు. యజమానులు ఆలోచనలు డ్రైవర్లు బతికున్నంత సేపు పనిచేసి పెట్టాలి అనే విధంగా ఉందని అన్నారు. డ్రైవర్ల సమస్యలపై అనేక మార్లు యా జమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదని పేర్కొన్నారు. చివరి కార్యాచరణ కోసం తేదీ 28 ఆదివారం సుల్తానాబాద్ లో సమావేశం ఏర్పా టు చేయడం జరిగిందనీ, అతిథులుగా తెలంగా ణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ హాజరవుతున్నారని అని చెప్పారు. రైస్ మిల్లు లారీ డ్రైవర్లు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,మునీర్ బిగ్,మజహార్, మంజూర్, నాషర్,వజిద్, సంతు,సంపత్, కిరణ్,రఫీక్, రహీమ్, అబ్బు,రబ్బా నీ, అలీ, కౌసర్, శంకర్, నజీర్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి

# 27న స్పాట్ కౌన్సిలింగ్

**కళాశాల ప్రిన్సిపాల్ జి .దేవేందర్ రెడ్డి**



**సుల్తానాబాద్, జూలై 25 (నినాదం న్యూస్):** ఇంటర్ ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి 27న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జి దేవేందర్‌రెడ్డి తెలిపారు. 2024-25కుగాను, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయం బాలురు సుల్తానా బాద్‌లో ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లభర్తి కోసం ఈనెల 27న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వ హించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.దేవేందర్‌రెడ్డి తెలిపారు. అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండ వలెను. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 2లక్షలు(అర్బన్ ప్రాంతం)1లక్ష యాభై వేలు(రూరల్ ప్రాంతం) కలిగి ఉండవలెను. ఎస్ఎస్‌సి మెమో,టిసి స్టడీ సర్టిఫి కెట్, కులం,ఆదాయం ధ్రువీకరణ పత్రంతోపాటు 5 ఫోటోలు తీసుకొని 27 లోగా సుల్తానాబాద్లోని బాలుర గురుకుల కళా శాలయందు ఉ:9నుండి మ. 1గం. వరకు కౌన్సిలింగ్ హాజరు కాగలరని కోరారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ జి దేవేందర్ రెడ్డి అన్నారు.

## వినియోగదారుల ప్రాణాలతో చెలగాటం!

**కాలం చెల్లిన స్వీట్ల అమ్మకం!**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 25(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని స్వీట్ హౌస్‌లలో కాలం చెల్లిన చిప్స్ ప్యాకెట్‌లు, బుజు పట్టిన స్వీట్‌లు అమ్ముతూ వినియోగదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గతనెలలో ఎక్సపైరి డేట్ అయిపోయిన మజా కూల్ డ్రింక్ తాగి జన్కపూర్‌కు చెందిన 4సమత్సరాల పాపా అనారోగ్యం పాలయి చికిత్స పొందుతూ మృతి చెందినది. జిల్లా కేంద్రంలోని స్వీట్‌హౌస్‌లలో పాచిపోయిన, బుజుపట్టిన తినుబండరాలు అమ్ముతున్న, స్థానికంగా హోటల్‌లను, స్వీట్ హౌస్‌లను గత కొన్నినెలలుగా తనిఖీలు చేపట్టక పోవడంతో, స్వీట్ హౌస్‌ల యాజమాన్యం నిర్లక్షనంగా వ్యవహారిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గురువారం జన్కపూర్‌లోని ఓస్వీట్ హౌస్‌లో ఓవినియోగదారుడు చిప్స్‌ప్యాకెట్ ఖరీదు చేశాడు. ఆ చిప్స్‌ప్యాకెట్ ఎక్సపైరి డేట్ అయిపోయినది కావడంతో వెంటనే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వక పిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన అధికారులు ఆ స్వీట్ హౌస్‌లో తనిఖీలు చేయగా,బుజుపట్టిన స్వీట్‌లు, కాలంచెల్లినచిప్స్ ప్యాకెట్‌లు లభ్యమయినాయి. ఆ స్వీట్ హౌస్‌ను సీజ్ చేసి విచారణ చేసి, ఆ స్వీట్ హౌస్‌పై ఫైన్ విధించారు. మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**మంథని జూలై 25 నినాదం న్యూస్** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులక మెరుగైన మౌలిక వసతుల కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం ముత్తారం,లక్కారం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు,భోజనశాల, కిచెన్ ఏరియాను ఆయన పరిశీలించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, పిల్లలకు తప్పనిసరిగా చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ నేర్పించాలన్నారు. లక్కారంలోని పాఠశాల ప్రహరీ పాక్షికంగా దెబ్బతినడం గమనించిన కలెక్టర్ వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పోతారం జడ్పిహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, కాంపౌండ్ వాల్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ముత్తారం ఎంపిపిఎస్ పాఠశాల వద్ద కూలిపోయే దశలో నిరుపయోగంగా ఉన్న 3 తరగతి గదులను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.

### రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికీ రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ పెండింగ్ ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఆస్తులను సంబంధిత శాఖల కేటాయించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులు విధులు తదితర అంశాలపై సూచనలు చేశారు.

### పిహెచ్‌సి సెంటర్లో ప్రసవాలు జరిగేలా చర్యలు..

మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. నేపథ్యంలో పి హెచ్ సి ద్వారా అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి కె సతీష్, తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో జీ లలిత, మండల పంచాయతీ అధికారి వేణుమాధవ్ పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వరలక్ష్మి ,వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ప్యాక్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి

**మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్**



**బెల్లంపల్లి జూలై 25 (నినాదం న్యూస్):** వివిధ సమస్యల పరిష్కారానికి పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో పోలీస్ స్టేషన్ సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నెన్నెల పోలీస్ స్టేషన్ ను బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిసిపి పోలీస్ స్టేషన్ లోని అన్ని రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా రిసెప్షన్ అధికారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. నెన్నెల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యల గురించి పోలీస్ స్టేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే సిబ్బంది తనకు నేరుగా తెలియజేయవచ్చని తెలిపారు.

## బడ్జెట్ కేటాయింపులో బిసిలకు మొండిచేయి

**బిసి సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, జులై 25(నినాదం న్యూస్ ):** ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ బిసి లకు మొండి చేయి చూపింది అన్యాయం చేసిందని బిసి సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మండి పడ్డారు. శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రతిసారి చిన్నచూపు చూస్తు బీసీలను అణిచివేసే ధోరణిలో ప్రభుత్వాల తీరు జనాభాలో 56% ఉన్న బీసీలకు ఈసారి కూడా బడ్జెట్లో 2,91,159 కోట్లలో బీసీ సంక్షేమానికి 9200 కోట్లు బీసీ ల సంక్షేమానికి ఏ మేరకు సరిపోతాయి .బీసీలకు మొండి చేయి అరకొరగా నిధులు కేటాయించి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వాలు. బిసి ల పట్ల కపట ప్రేమ చూపుతున్నాయని అన్నారు. సవరణ బడ్జెట్ లోనైనా బిసి లకు న్యాయం చేయాలని కోరారు.

# ఆర్డీవో కార్యాలయ ఆవరణలో రహదారి అస్తవ్యస్తం

**మంచిర్యాల టౌన్ జూలై 25 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణ ప్రాంతంలో గల ఐ.బి చౌరస్తాలో నెలకొని ఉన్న ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఉన్న రహదారి వర్షపు నీటితో బురదతో అస్తవ్యస్తంగా ఉండడంతో కార్యాలయానికి వచ్చే అధికారులు మరియు సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. 8రోజులుగా పడుతున్న వర్షాల వలన ప్రతిరోజు కార్యాలయానికి వచ్చే సిబ్బంది అవస్థ అంతాఇంతా కాదు. వారు కార్యాలయడానికి రావడానికి వచ్చే వాహనాలను నడిపే క్రమంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని బెంబేలెత్తిపోతున్నారు. అంతేగాకుండా కార్యాలయానికి ఫిర్యాదు నిమిత్తం వచ్చే ప్రజలు సైతం బురదలో వాన నీటిలో నడవలేక వెను తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. వాన నీటితో నిలిచిన నీరులో ఏవైనా విష సర్పాలు ఆవాసం ఏర్పరచుకుని అవకాశం ఉంది. వెంటనే కార్యాలయం యొక్క ఉన్నతాధికారులు ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకొని కార్యాలయంలో సిబ్బందికి ఫిర్యాదుదారులకు ఎలాంటి అనుకొని ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది.








## పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

- తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిత తనిఖీ....
- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్...



**సుల్తానాబాద్,జూలై 25 (నినాదం న్యూస్):** మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్‌ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లా డుతూమండలంలో పెండింగ్ ఉన్న ధరణి దర ఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కో సం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదన పు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు,సుల్తానా బాద్ తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో గోరింటాకు కార్యక్రమం



**బెల్లంపల్లి జులై 25 (నినాదం న్యూస్):** శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసం పురస్కరించుకొని గోరింటాకు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌజన్య గోరింటాకు విశిష్టతను వివరించారు. హిందూ సనాతన ధర్మంలో ఆరోగ్యం,ఆనందం,సౌఖ్యం కోసం కొన్ని పద్ధతులను జీవన విధానంలో ఏర్పాటు చేయడం జరిగిందని అలాంటి వాటిల్లో కుంకుమ తిలకం ధరించడం,విభూది ధారణ,గంధ ధారణ,కాటుక పెట్టుకోవడం,గోరింటాకు పెట్టుకోవడం లాంటి సంప్రదాయాలున్నా యని తెలిపారు. ఆయుర్వేదం ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వలన మనిషి శరీరంలో ఉన్న ఉష్ణాన్ని తగ్గించి ఆరోగ్యం,శారీరక కల సౌందర్యం, ప్రశాంతత ఏర్పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాతృభారతి సభ్యులు లలిత మారు, సుష్మా లాహోటి, పల్లెర్ల సింధుజ, బాల కావ్య, కాసనగొట్టు పరిమళ,మంతెన లత,కొత్తపల్లి మంజుల, గిడుగు శోభారాణి, ప్రధానాచార్యులు ఇంగు భాగ్యలక్ష్మి,ఆచార్య బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలను పరిశీలించిన కలెక్టర్



**బెల్లంపల్లి జూలై 25 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవ ర్గంలోని నేల మండలం కుష్ణపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికా రులతో కలిసి గురువారం పరిశీలించారు. బెల్లం పల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ నెన్నెల మండలం కుష్ణపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పాఠ శాలను పరిశీలించి సత్వర మరమ్మతుల విషయమై సంబంధిత అధికారులతో చర్చించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు పాఠశాలను పరిశీలించిన ఆయన యుద్ధ ప్రాతిపాదికన పాఠశాల భవన నిర్మాణ మరమ్మత్తు పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట నెన్నెల ఎంపిడిఓ,మండల విద్యాశాఖాధికారి, తహసిల్దార్, ఎంపిఓ,ఎస్ఐ స్థానిక నాయకులు,కార్యకర్తలు,పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## యువతి ఆత్మహత్య

**సిర్పూర్, జూలై 25(నినాదం న్యూస్)** సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామానికి చెందిన పోరేత్ అశ్విని(23) కడుపు నొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మధుకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. అశ్విని గత కొంతకాలంగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతుంది. ఈ క్రమంలో ఈ నెల 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్ప డగా గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి మారుతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

## రాష్ట్ర బడ్జెట్ గాడిద గుడ్డులా ఉంది.!

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్**



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ప్రతినిధి జులై 25(నినాదం న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ గాడిద గుడ్డులా ఉందని కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన 2024-25 రాష్ట్ర బడ్జెట్ ఆశ జనకంగా లేదని తెలిపారు. ఈబడ్జెట్లో కేవలం రంగారెడ్డి జిల్లా కు మాత్రమే ప్రాధాన్యత కల్పించారని ఆరోపించారు. అన్ని విధాలుగా వెనుకబడిన కొమరం భీం అసిఫాబాద్ జిల్లా కు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం విడ్డూరమ న్నారు. జిల్లాలోని జలాశయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించకపోవడాన్ని ఖండించారు. ముఖ్యంగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు అభివృద్ధి మాటలకే పరిమితమయ్యాయ న్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను రాష్ట్ర బడ్జెట్లో చూపించకపోవడం శోచనీయమన్నారు. వ్యవసాయానికి కేటాయించిన నిధులపై ఎటువంటి స్పష్టత లేదని విమర్శిం చారు. బడ్జెట్ ను పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కొమరం భీం జిల్లాను అభివృద్ధి పరంగా పూర్తిగా వెనక్కు నెట్టేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము ఈ బడ్జెట్ను సవరించి కొమరం భీమ్ జిల్లాకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు కొట్నాక విజయ్, చర్ల మురళి, అరిగేలా మల్లికార్జున్, ఖాంద్రే విశాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

**దివ్యాంగుల నెట్‌వర్క్ జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్**




**మంథని టౌన్ జూలై 25 (నినాదం న్యూస్)** దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటు దివ్యాంగులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దివ్యాంగుల నెట్ వర్క్? జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ డిమాండ్ చేశారు. మంథని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. లక్షలాది మంది దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసాన్నిపెంపొందించాల్సిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వారి మనోధైర్యాన్ని కోల్పోయే విధంగా సోషల్ మీడియా వేదిక అయిన ట్విట్టర్ ద్వారా మాట్లాడటం బాధకరమన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసులలో దివ్యాంగులకు రిజర్వేషన్‌కల్పించాలని సూచించాల్సింది పోయి వారికి రిజర్వేషన్ ఎందుకని మాట్లాడటంబాధాకరమన్నారు. గత ప్రభుత్వంలో కీలక పదవీలోకొనసాగిన మీరు అధికార గర్వంతో ఇలా మాట్లాడటం సరికాదన్నారు. మా దివ్యాంగులకు ఉన్న హక్కులను కాల రాసే విధంగా మాట్లాడిన మాటలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని, మాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు దోర్లగొర్ల శ్రీనివాస్, కొమురోజు సురేష్, వద్లూరి ఈశ్వరచారిలు పాల్గొన్నారు.

## బాధ్యత లేని పురపాలక సంఘం
# అధికార యంత్రాంగం



**మంచిర్యాల టౌన్ జులై 25 (నినాదం న్యూస్ )**
మంచిర్యాల పట్టణాన్ని పాత మంచిర్యాల గ్రామాన్ని కలిపి బ్రిడ్జిపై వర్షం నీరు ఆగి ఉండడంతో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉండటం వలన ఆ నీటిని తొలగించడానికి ఉన్న రంధ్రాలు మూసుకుపోయి మట్టితో ఉండడం వలన ఆ మట్టిని పురపాలక సంఘం సిబ్బంది తొలగించి బ్రిడ్జిపై గల ఫుట్ పాత్ పై నెల రోజులుగా కితం క్రితం కుప్పలు పోయడం జరిగింది. బ్రిడ్జిపై పై చిన్నచిన్న పిచ్చి మొక్కలు మొల్చిన వాటిని అసంపూర్ణంగా తొలగించారు. దీనివలన వర్షపు నీరు బ్రిడ్జి రహదారిపై ఆగి ఉండడం వలన వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.అలాగే ఫుట్ పాత్ పై తొలగించిన చెత్త కుప్పలు కుప్పలుగా ఉంచడం వలన ఫుట్ పాత్ పై నడిచే ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. పురపాలక సంఘం కార్మికులు విధుల్లో అలసత్వం వహించడం వారికి సర్వసాధారణం అయిపోయింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ పురపాలక సంఘం అధికారి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఒట్టు..! ఇది హైవే రోడ్డే..

## నరకాన్ని తలపిస్తున్న ఫోర్ లైన్స్ రోడ్డు



- తల్లడిల్లుతున్న ట్రక్కు డ్రైవర్లు.
- అల్లాడుతున్న రోజు వారి ప్రయాణికులు.
- మంచిర్యాల జిల్లా కేంద్రంలో పరిస్థితి ఇది



హైదరాబాద్ – నాగపూర్ రాష్ట్రీయ రహదారి పై తిమ్మాపూర్, గద్దెరాగడి ప్రాంతాలలో ఫోర్ లైన్స్ రోడ్డు నిర్మాణ సందర్భంగా రెండు కల్వర్టుల పనులు జరుగుతున్నాయి. ఏడాదిన్నర క్రితం ప్రారంభమైన ఈ పనులు సాగుతూనే ఉండగా కల్వర్టు వద్ద చాలా భయంకరమైనపరిస్థితి నెలకొంది. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో భారీ ట్రక్కులు, బస్సులు దిగబడిపోతుం డగా, రోజువారి ప్రయాణించే ఆటోలు, ద్విచక్ర వాహనాలు కుదుపులతో మరమ్మత్తులకు పోతున్నాయి. ఇక ఈ పనుల సందర్భంగా పోసిన మట్టి బంకలా మారి ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయి పడిపోతున్నాయి. పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ ఏ ఒక్క అధికారి సైతం ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఆ పరిసరాల్లోకి కూడా రాలేదని వాహనదా రులు ఆరోపిస్తున్నారు. గద్దె 'రాగడి వద్ద మట్టి, ఇసుక కొట్టుకుపోయి వాహనాలు దిగబడి పోతున్నాయి. తిమ్మాపూర్ వద్ద అడుగు లోతు గుంతలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం నరకాన్ని తలపిస్తున్నది. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే ఈ రెండు కల్వర్టుల వద్ద మునిసిపాలిటీ పాలకవర్గం గానీ, అధికారులు గాని ఇలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

**ఈ రోడ్డును చూసి ఎక్కడో మారుమూల ప్రాంతం అనుకోకండి. బస్సులను, భారీ లారీలను గమనించండి. అవును ... ఒట్టు... ఇది హైవేనే. కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి, అధికారుల అలసత్వానికి ఈ దృశ్యాలే నిదర్శనం. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని దృశ్యాలు ఇవి.**

**- మంచిర్యాల ప్రతినిధి, జులై25 నినాదం న్యూస్**



# ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల జూలై 25 ( నినాదం న్యూస్):** ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనీ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి రికార్డులను, పరిసరాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.గురువారం రోజున సారంగాపూర్ మండల కేంద్రంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఒపి సేవలు, ఐపీ సేవలు ,రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, ఐపీ, రికార్డ్స్ మెడికల్ ఫార్మసి , కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఆసుపత్రిలో పేషెంట్లకు శు భ్రమైన త్రాగునీరు అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. చిన్నపిల్లలకు ఇంజక్షన్లు వస్తున్నాయా లేదా అని తెలుసుకున్నారు ప్రస్తుత గర్భిణీలకు నార్మల్ డెలివరీలు అయ్యేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# దేవరకు కాసంత బ్రేక్..!

## వార్ 2 సెట్స్ లో తారక్

నినాదం సినిమా



**ఇండస్ట్రీలో ఇప్పుడు మరింత యాక్టివ్ అవుతున్నారు తారక్ ఫ్యాన్స్. దేవర రిలీజ్‌కి కౌంట్‌డౌన్ స్టార్ట్ కావడంతో ప్రతి చిన్న విషయాన్నీ జాగ్రత్తగా ఫాలో అవుతున్నారు. ఇంతకీ ఏం తెలుసుకోవాలను కున్నారు? ఇంకేం తెలిసింది.... చూసేద్దాం వచ్చేయండి... మా పనులన్నీ వేగవంతంగా జరుగుతున్నాయి. ఇండస్ట్రీలో ఇప్పుడు మరింత యాక్టివ్ అవుతున్నారు తారక్ ఫ్యాన్స్. దేవర రిలీజ్‌కి కౌంట్‌డౌన్ స్టార్ట్ కావడంతో ప్రతి చిన్న విషయాన్నీ జాగ్రత్తగా ఫాలో అవుతున్నారు. దేవర కోసం నిశితంగా గమనిస్తున్న వారికి ఇంకో గుడ్‌న్యూస్ తెలిసింది... ఇంతకీ ఏం తెలుసుకోవాలనుకున్నారు? ఇంకేం తెలిసింది....**

మా పనులన్నీ వేగవంతంగా జరుగుతున్నాయి. అందుకే మేం ఓ అడుగు ముందే మిమ్మల్ని పలకరించడానికి రెడీ అయిపో తున్నాం అంటూ ఆ మధ్య హ్యాపీగా అనౌన్స్ చేసింది దేవర టీమ్. ఇప్పుడు కూడా టాకీ పార్ట్ మొత్తం పూర్తి చేసేశారు కొరటాల శివ. ఇంకో రెండు పాటలు చిత్రీకరిస్తే షూటింగ్ పూర్తయినట్టే. షూటింగ్‌కి తగ్గట్టు ట్రాక్స్ కూడా పంపేశారట అనిరుద్. అయితే జాన్వీ హెల్త్ డిస్టర్బ్ కావడంతో సాంగ్స్ షూటింగ్ పెండింగ్ పడింది. దేవర చిత్రీకరణకు బ్రేక్ వచ్చింది.ఇప్పటికిప్పుడు జాన్వీ సెట్స్ కి వచ్చేద్దాం... ఆ రెండు పాటలను షూట్ చేసేద్దాం అన్నా... కుదరని పరిస్థితి. తారక్ ఇప్పుడు కొరటాల శివకు అందుబాటులో లేరు. అందుకే కొరటాల పోస్ట్ ప్రొడక్షన్ మీద ఫుల్ కాన్‌సెన్‌ట్రేట్ చేస్తున్నారు. ప్రస్తుతం తారక్ కాల్షీట్ వార్2 మేకర్స్ దగ్గర ఉన్నా యి. భారీ స్టార్ కాస్ట్ తో ముడిపడిన షెడ్యూల్ కావడంతో తారక్ ఇప్పటికిప్పుడు వార్2 నుంచి వచ్చేపరిస్థితి లేదు.అయితే ఏమాత్రం గ్యాప్ దొరికినా... రెండు పాటలను కంప్లీట్ చేసేయాలనుకుంటు న్నారు. ఈలోగా జాన్వీ కూడా కోలుకుంటే అన్నీ ట్రాక్‌లోకి వచ్చేసినట్టే అనుకోవచ్చు.

## భయంగా ఉందంటున్న
# మీనాక్షి చౌదరి..



### ఎందుకంటే ?

ఒకే సీజన్‌లో రెండు లతో పలకరించడం అంటే మామూలు విషయం కాదు. లాస్ట్ ఇయర్ ఆ క్రెడిట్ శ్రుతిక దక్కింది. ఈ ఏడాది చాలా మంది హీరోయిన్లు తమ ఫ్యాన్స్ ని ఒక్కసారి పలకరించడానికే సతమతమైపోతుంటే ఓ హీరోయిన్ మాత్రం బ్యాక్ టు బ్యాక్ వచ్చేస్తున్నానంటూ హ్యాపీగా కన్నుగీటుతున్నారు.ఎంతకీ ఎవరా లక్కీ లేడీ అనుకుంటున్నారా? వాచ్ దిస్ స్టోరీ.... విజయ్ హీరోగా నటిస్తున్న గోట్.ఒకే సీజన్‌లో రెండు లతో పలకరించడం అంటే మామూలు విషయం కాదు. లాస్ట్ ఇయర్ ఆ క్రెడిట్ శ్రుతిక దక్కింది. ఈ ఏడాది చాలా మంది హీరోయిన్లు తమ ఫ్యాన్స్ ని ఒక్కసారి పలకరించడానికే సతమతమైపోతుంటే ఓ హీరోయిన్ మాత్రం బ్యాక్ టు బ్యాక్ వచ్చేస్తున్నానంటూ హ్యాపీగా కన్నుగీటుతున్నారు. ఎంతకీ ఎవరా లక్కీ లేడీ అనుకుంటున్నారా? వాచ్ దిస్ స్టోరీ.... విజయ్ హీరోగా నటిస్తున్న గోట్. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్నారు మీనాక్షి చౌదరి. సెప్టెంబర్ 5న విడుదలవుతున్న గోట్ మీద భారీ హోప్స్ పెట్టుకున్నారు మీనాక్షి.గోట్ విడుదలవుతున్న అదే వారంలో మరో తోనూ ప్రేక్షకులను పలకరించనున్నారు ఈ బ్యూటీ. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న లక్కీ భాస్కర్. సెప్టెంబర్ 7న విడుదల కానుంది.ఈ తన కెరీర్ బెస్ట్ అవుతుందని కాన్ఫిడెంట్‌గా ఉన్నారు మీనాక్షి చౌదరి. వరుసగా ప్యాన్ ఇండియా లు చేస్తుంటే ఓ వైపు ఆనందంగా మరో వైపు భయంగా ఉందని అంటున్నారు మీనాక్షి.ఆల్రెడీ ఈ ఏడాది గంటూరు కారంతో సక్సెస్ కొట్టారు ఈ లేడీ. అదే జోరుతో పెద్దోడు వెంకటేష్ సరసన అనిల్ రావిపూడి డైరక్షన్‌లో చేస్తున్నారు. మరోవైపు విశ్వక్‌సేన్‌తో చేస్తున్న అక్టోబర్‌లో రిలీజ్‌కి రెడీ అవుతోంది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741